Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 256 | మంగళవారం | మే 5, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 03 | Issue No : 256 | Tuesday | 5 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## సమాచార శాఖ సరికొత్త రికార్డ్

# సృష్టించబోతుందా..?

### కుర్చీ లాటలో నెగ్గేదెవరు.. తగ్గేదెవరు..!

- అడిషనల్ డైరెక్టర్ గా అర్హులెవరు..అనర్హులెవరు..?
- పీఆర్ విభాగమా...ఇంజనీరింగ్ విభాగమా
- సమాచార శాఖ కొత్త సాంప్రదాయానికి తెరలేపనుందా
- స్వర్ణలత పదవీ విరమణ తో కుర్చీలాట మొదల
- మరో సీనియర్ జాయింట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ ఈ నెల 31న పదవీ విరమణ
- ఆయన సర్వీస్ పొడిగింపు లేనట్లేనా
- ఒక వేల పొడిగింపు ఉన్నా అడిషనల్ డైరెక్టర్ కు అడ్డంకి కాదుగా
- ప్రస్తుత సీనియర్ తేల్ల కస్తూరి కే చాన్స్ దక్కుతుందా
- చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ సీనియారిటీ పరిగణనలోకి వస్తుందా
- ఏపీ సమాచార శాఖ చరిత్రలో ఏడి కుర్చీ పీఆర్ విభాగందేగా
- కోర్టు ఆర్థర్ లో ఉన్నదేమిటీ... దాని అమలేమిటీ
- కూటమి ప్రభుత్వం ఎటు వైపు మొగ్గుచూపుతుంది
- తేల్ల కస్తూరికి మరోసారి అన్యాయం జరుగుతుందా
- సమాచార శాఖ తీరే వేరయా







(రామమోహన్ రెడ్డి)

కుర్చీలాటలు రాజకీయ పార్టీల మద్యే కాదండోయ్... అధికారులు మధ్య కూడా అంతర్యుద్ధం కూడా జరుగుతన్నాయి. రాజకీయ నాయకులు హామీలను ప్రజలకు ఎరగా వేసి ఆపై అనేక రకాల అస్త్ర సస్త్రాలు ఉపయోగించి కుర్చీకోసం ప్రాకులాడుతూ ఉంటారు.కానీ ప్రభుత్వ ఉద్యోగులలో సీనియారిటీ, ఉద్యోగం లో రిమార్కు లేకుండా సర్వీస్ రూల్స్ ప్రకారం ఉన్నతస్థాయి పదవుల్లోకి వెళ్తుంటారు.కానీ ఇక్కడ కూడా ఆర్థిక,రాజకీయ పరమైన విషయాలు ముడి పడి అర్హులైన వారికి కూడా కొన్ని ప్రతిబంధకాలు తప్పవన్నది నిత్య సత్యం గా నిలుస్తోంది.


ఎక్కువ శాతం ఏ ప్రభుత్వం అయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ పోస్టులను తమకు అనుకూలంగా ఉన్నవారిని ఆ కుర్చీలో కూర్చోబెట్టడం మనము చూస్తూ ఉన్నాము.ఇంకా వారి మీద ప్రేమ వ్యక్తిగత ప్రయోజనం ఉంటే నామినేటెడ్ పోస్టుల్లో తీసుకుని ఆయా కార్యక్రమాలను వారి ద్వారా చక్కబెట్టుకోవడం పరిపాటి.కానీ అన్ని శాఖల పనితీరు, వారి ప్రణాళికలు లను ప్రజల్లోకి తీసుకెళ్లే సమాచార శాఖ లో జరుగుతున్న అంతర్యుద్ధం అనేక రకాల విమర్శలకు దారి తీస్తుంది.

2 లో..

మీ ఘన విజయానికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
యానం నియోజకవర్గంలో ప్రజల
అపార విశ్వాసాన్ని సంపాదిస్తూ,
అత్యధిక మెజార్టీతో వరుసగా
6వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన



గౌరవనీయులు
శ్రీ మల్లాడి కృష్ణారావు గారికి
మా హృదయపూర్వక
అభినందనలు
మీ సేవాభావం, నాయకత్వం, ప్రజల పట్ల
నిబద్ధత ఇలాగే కొనసాగుతూల మరింత
అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాము.
Founder : MOLLETI VENKATARAO
MVR GROUP OF SMALL SCALE UNITS
HOME INDUSTRIES / WORK FROM HOME / BUSINESS / MARKETING
సూక్ష్మచిన్న తరహా గృహపరిశ్రమ / వ్యాపారాల అభివృద్ధి సంస్థ, మహిళా ఉపాధి కల్పన
www.mvrgroups.com / www.mvrworks.com



## హోర్ముజ్ జలసంధిలో యుద్ధనౌకపై అమెరికా క్షిపణుల దాడి

టెహ్రాన్ : హోర్ముజ్ జలసంధిలో యుద్ధనౌకపై అమెరికా రెండు క్షిపణులతో దాడి చేసింది. ఇరాన్ సైన్యం హోర్ముజ్ జలసంధి వైపు సమీపించడానికి ప్రయత్నించినా దాడి చేస్తామని అమెరికాను హెచ్చరించింది. అయినప్పటికీ అమెరికా ఇరాన్ సైన్యపు హెచ్చరికను లెక్కచేయకుండా దాడికి పాల్పడిందని ఇరాన్ మీడియా వెల్లడించింది. అయితే దీనిపై అమెరికా సైన్యం ఖండించింది. తాము ఏ నౌకపై దాడికి పాల్పడలేదని స్పష్టం చేసింది.కాగా, సోమవారం నాడు హోర్ముజ్ జలసంధిలో చిక్కుకుపోయిన నౌకలకు మార్గనిర్దేశం

- మిగతా 2లో..



## ముందే చెప్పిన ప్రజాభూమి

- మల్లాడిదే మళ్లీ సీటు అని యానాం ప్రజల్లో చెరగని ముద్ర
- ఓటమి ఎరుగని నేతగా మల్లాడి
- తొడగొట్టాడు... మీసం మెలేశాడు
- గెలుపు పై ధీమాతో గుండు గీయించు కుంటా రన్నారు
- చెప్పిందే జరిగింది.. జరిగేది చెప్పాడు
- యానాం స్థానం తన ఆస్థానం దే అన్నాడు
- అనుకున్నట్లే అడుగులు ముందుకు పడ్డాయి
- అదే మల్లాడి స్టైల్..ఇక అల్లాడి పోతారు ప్రతిపక్ష పార్టీలు

(రామమోహన్ రెడ్డి)

అతనొక ఓటమి ఎరుగని నేత.పేదల పెన్నిది.అన్నార్తులకు అండగా నిలిచి ఆకలి అన్న వాడు లేకుండా చూడాలన్నదే అతను ఆశయం.అందుకే ఆప్రాంత ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు.ఆయనే అరవ సారి అసెంబ్లీ లో అధ్యక్ష అని ప్రమాణం చేసి ఆ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి స్థానంలో కూర్చోబోతున్నారు.






మల్లాడి కృష్ణారావు . ఈయన కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలోని యానాంకు చెందిన రాజకీయ నాయకుడు. ఈ పేరే అక్కడ ఒక బ్రాండ్ అతనే ఒక సైన్యం. ఆయన పోరాటమే అతనికి అండదండలు. అతని ఆత్మస్థైర్యమే బలమైన ఆయుధం. అందుకే యానాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 25 సం.లు ఎమ్మెల్యేగా పనిచేసాడు.

2 పేజీలో..

## గ్లోబల్ బ్రాండ్లుగా స్థానిక ఉత్పత్తులు

### పారిశ్రామిక క్లస్టర్లకు లాజిస్టిక్స్ కనెక్టివిటీ

- రవాణా వ్యయం తగ్గించటమే కీలకమైన అంశం
- ఇండస్ట్రీ- ఇన్ఫ్రా- టూరిజం అంశాలపై ప్రత్యేక దృష్టి
- ఏపీలో ప్రాడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా ఎదిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

- మిగతా 2లో..

## బెంగాల్‌లో అటవిక పాలనకు చెక్..



### ఎన్నికల ఫలితాలపై మంత్రి సత్యకుమార్ హర్షం!

- విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో సంబరాలు
- కేరళలో బీజేపీ ఓట్ షేర్ పెరిగిందన్న సత్యకుమార్
- అభివృద్ధి సంక్షేమ పథకాలే ఈ విజయానికి కారణమన్న మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దేశవ్యాప్తంగా 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. బెంగాల్, అసోంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ఆధిక్యంపై ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాల్లో పాల్గొన్న ఆయన, ఈ ఫలితాలను ‘చారిత్రక తీర్పు’గా అభివర్ణించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ప్రజలు అటవిక పాలనకు చరమగీతం పాడుతూ స్పష్టమైన తీర్పునిచ్చారని, అసోంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తోందని పేర్కొన్నారు.

2 లో..

## గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పు భారం మోపింది

- మంత్రి నారాయణ
- నెల్లూరు దస్తగిరి నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణ
- ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని వ్యాఖ్య
- రాష్ట్ర ఆర్థిక స్థితిని చక్కదిద్దుతున్నామని వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి, నెల్లూరు : నెల్లూరు జిల్లాలో అభివృద్ధి పనులకు మంత్రి నారాయణ శ్రీకారం చుట్టారు. దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు.

- మిగతా 2లో..

## స్టాలిన్ ఓటమి.. విజయ్ గెలుపు





చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె చీఫ్ ఎంకే స్టాలిన్ ఈ ఎన్నికల్లో కొళత్తూరు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ స్థానంలో టివికె పార్టీ అభ్యర్థి విఎస్ బాబు చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. 1996 తర్వాత ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది.

# సమాచార శాఖ సరికొత్త రికార్డ్ సృష్టించబోతుందా..?

## గ్లోబల్ బ్రాండ్లుగా స్థానిక ఉత్పత్తులు

ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో సోమవారం ప్రొడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా విశాఖ ఎకనామిక్ రీజియన్, అమరావతి ఎకనామిక్ రీజియన్, తిరుపతి ఎకనామిక్ రీజియన్ ప్రాంతాల్లో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన పథకం( భవ్య పథకం) కింద చేపట్టనున్న పారిశ్రామిక పార్కులు, కెమికల్ పార్కుల అభివృద్ధి పై సీఎం చర్చించారు. 2026-27లో ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్ ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ సహా 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై సమీక్షలో చర్చించారు. పారిశ్రామిక పార్కుల్లో ప్రొడెక్టు పర్ఫెక్షన్ తో పాటు లాజిస్టిక్స్ ను కూడా అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ లాంటి మౌలిక సదుపాయాలు ఈ లాజిస్టిక్స్ పార్కులకు అనుసంధానమయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేకించి రవాణా వ్యయం తగ్గితే ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక క్లస్టర్లకు రైల్, రోడ్, పోర్టు కనెక్టివిటీ జరిగేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచనలు చేశారు.

**ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల అభివృద్ధి :** స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులకు నాణ్యత పెరిగితేనే గ్లోబల్ స్థాయికి చేరుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉత్పత్తులకు స్థానికంగా, ప్రాంతీయంగా, దేశ, విదేశీ మార్కెట్లకు చేరేలా చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈల్లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారయ్యేలా ప్రోత్సాహం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ఏర్పాటు చేయటం ద్వారా రైతులకూ ప్రయోజనం కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన భవ్య పథకం ద్వారా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో రసాయనాల తయారీ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమలు- మౌలిక సదుపాయాలు- పర్యాటకం అనే విధానంలో ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రతీ జిల్లాలోనూ ఓ మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కలుగుతాయన్నారు. ప్రతీ పారిశ్రామిక క్లస్టర్ వద్దా ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా ఏపీ ఎంఎస్ఎంఈల స్థాపనలో అగ్రస్థానంలో ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ జరగాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం యూనివర్సిటీల్లోనూ కోర్సులను హైబ్రీడ్ విధానంలో అందించే ఆలోచన చేయాలన్నారు. సమీక్షకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## హోర్ముజ్ జలసంధిలో యుద్ధనౌకపై
## అమెరికా క్షిపణుల దాడి

చేసేందుకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' అనే పేరుతో ఒక నావికాదళ మిషన్‌ను చేపట్టినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత ఈ దాడి జరిగినట్లు వార్తలు వస్తున్నాయి.

## స్టాలిన్ ఓటమి.. విజయ్ గెలుపు



చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది. వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుడుకొట్టై, మలదుత్తరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది.

ప్రస్తుతం రాష్ట్ర సమాచార శాఖ సరికొత్త రికార్డ్ సృష్టించబోతుందా అంటే అందుకు భిన్నమైన సమాదానాలు బహిర్గమవుతున్నాయి.నిన్నటి వరకు అడిషనల్ డైరెక్టర్ గా ఇంచార్జి బాధ్యతలు నిర్వహించిన విజయవాడ జోన్2 ఆర్జేడీ స్వర్ణలత పదవీ విరమణ తో ఆ కుర్చీ కోసం సమాచార శాఖ లో ఎత్తులు పై ఎత్తులు మొదలు అయ్యాయని చెప్పాలి. సీనియారిటీ లో నేనంటే నేనంటూ కుర్చీకోసం పలువురు పోటీ పడుతున్నారు. అయితే ప్రస్తుత పోటీ దారులకంటే మరో సీమియర్ జాయింట్ డైరెక్టర్ పి కిరణ్ కుమార్ ఉన్నా ఆయన పదవి కాలం ఈనెల ఆఖరికి ముగియనున్నది. అయితే ఆయన సర్వీస్ పొడిగింపు అన్నది ఇప్పట్లోఉంటుందా ఉండదా అన్న సందిగ్ధత ఉన్నప్పటికీ అదే శాఖలో ఉన్న ఆర్జేడీ తేల్ల కస్తూరి ,చీఫ్ ఇంజనీరింగ్ విభాగం కు చెందిన మధుసూదన్ మధ్య గట్టి పోటీ నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం లో సమాచార శాఖ లో కింది స్థాయి అధికారులు భిన్నంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో జరిగిన కొన్ని నిర్ణయాలపై ఆరోపణలు ఎదుర్కొని తన ఉద్యోగ ప్రయాణం లో ఇబ్బందులు పడిన కస్తూరి సమాచార శాఖలో కొంతమంది అడ్డదారిలో పైకి రావాలన్న తీరుతో మళ్ళీ అన్యాయం కు గురి కానుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.చేయని తప్పులకు సమాచార శాఖలో ఉన్న కొంతమంది కుట్రల వల్ల కొన్ని నెలలుగా పాటు ఇబ్బందులు పడ్డ కస్తూరి మళ్లీ అదే శాఖ లో ఉన్న కొంతమంది లోపాయకారి ఒప్పందాల వల్ల మళ్లీ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుందా అన్న ధర్మ సందేహం ఆ శాఖ లోని కొన్ని వర్గాల్లో వ్యక్తమవుతోంది అయితే ఇందులో ఎవరు ఏమిటీ ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అన్న విషయాలలోకి వెళ్తే ...

రాష్ట్ర సమాచార ౘ పౌరసంబంధాల శాఖలో అదనపు డైరెక్టర్ పోస్టుకు సంబంధించి సీనియారిటీ వివాదం చర్చనీయాంశంగా మారింది. జాయింట్ డైరెక్టర్లు మరియు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ (జ×జు) మధ్య ఆ పోస్టు కోసం హోరాహోరీ పోరు జరుగుతోంది. నిన్నటి వరకు ఇన్‌ఛార్జి అదనపు డైరెక్టర్‌గా ఉన్న స్వర్ణలత పదవీ విరమణ చేయడంతో, ఇప్పుడు ఆ పోస్టు తమకు దక్కాలంటే తమకు దక్కాలని జాయింట్ డైరెక్టర్లు, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ పోటీ పడుతున్నారు. ముందుగా తాను అందరికంటే సీనియర్‌నని, సీనియార్టీలో ప్రథమ స్థానంలో ఉన్నానని, తనకు ఆ పోస్టు ఇవ్వాలని గతంలో హైకోర్టు కూడా తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, గత కొంత కాలంగా ఆపోస్టు తనకు ఇస్తారనే ఆశాభావంతో ఉన్నానని సి ఐ ఈ భావిస్తున్నారు. అయితే..ఆయనకు ఆ అర్హత లేదని, జాయింట్ డైరెక్టర్లు వాదిస్తున్నారు. పిఆర్ విభాగానికే అడిషనల్ డైరెక్టర్ పోస్టు దక్కుతుందని, అది తమ త్యాగాల వల్ల ఏర్పడిన పోస్టుని జాయింట్ డైరెక్టర్లు అంటున్నారు. తాము రెండు జాయింట్ డైరెక్టర్ పోస్టులను సరెండర్ చేయడం వల్ల ఆ పోస్టు ఏర్పడిందని, అటువంటి పోస్టు ఇంజనీరింగ్ విభాగానికి ఎందుకు ఇవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఛీఫ్ ఫోటోగ్రాఫర్ పోస్టును క్రియేట్ చేసిందని, అయితే ఈ పోస్టును సృష్టించడానికి రెండు డార్క్‌రూమ్ అసిస్టెంట్ల పోస్టులను సరెండర్ చేయాల్సి వచ్చిందని, ఆ రెండు పోస్టులను సరెండర్ చేయడం వల్లే..ఈ చీఫ్ ఫోటోగ్రాఫర్ పోస్టు ఏర్పడిందని, ఇలా చూసుకుంటే..ఇంజనీరింగ్ విభాగంలో ఏ పోస్టులను సరెండర్ చేసి సి ఐ ఈ పోస్టును సృష్టించారో చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అసలు సి ఐ ఈ పోస్టు సృష్టిలోనే కుట్ర ఉందని, దాన్ని అలా వదిలేసినా..ఇప్పుడు కొత్తగా అడిషనల్ డైరెక్టర్ పోస్టు కోసం పోటీకి దిగడం న్యాయం కాదని వారు వివరిస్తున్నారు. ప్రభుత్వం గతంలో ఎప్పుడూ ఇలా చేయలేదని, ఇప్పుడు అలా చేయడం సబబు కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇలా ఎవరి వాదనలు వారి వినిపిస్తూ ఆ పోస్టు కోసం రెండు శిబిరాలుగా మొహరించారు. ఒకరిపై ఒకరు ఒత్తిడి తెచ్చుకుంటూ, ఎత్తుకు పైఎత్తులు వేస్తూ.. తమకే ఆ పోస్టు దక్కుతుందని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతానికి ఈ వివాదం ప్రభుత్వ పరిధిలో ఉంది. అయితే..ఈ పోస్టు కోసం సమాచారశాఖ అధికారులు రెండుగా చీలిపోయారు. ఒకరిపై ఒకరు శత్రుత్వభావనను వ్యక్తం చేసుకుంటున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలుగా ఈ పోస్టు ఖాళీగానే ఉంది. రాష్ట్రం విడిపోయిన తరువాత కొందరు పిఆర్ విభాగానికి చెందిన అధికారులకు ఈ పోస్టును కేటాయించారు. అయితే..తెలంగాణలో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కిశోర్ అనే అధికారి అక్కడ అడిషనల్ డైరెక్టర్, తరువాత డైరెక్టర్ కావడంతో..ఇక్కడ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వారు తమకు కూడా ఆ విధంగా అడిషనల్ డైరెక్టర్ పోస్టును ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. అంతే కాదు కోర్టు నుంచి వారికి అనుకూలంగా ఉత్తర్వులను తెచ్చుకున్నారు. అయితే..నాలుగేళ్ల క్రితం తెచ్చిన ఆ కోర్టు ఆర్డర్‌ను ఇంతవరకూ అమలు చేయలేదు.

వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సమాచారశాఖ కమీషనర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్‌రెడ్డి ఈ వివాదాన్ని సాగతీశారు. అప్పట్లో ఆయన రెండు విభాగాల అధికారుల మధ్య రాజీ చేస్తున్నట్లు ప్రకటించి, రెండో అడిషనల్ డైరెక్టర్ పోస్టులను క్రియేట్ చేస్తామని కొన్నాళ్లు ఫైల్‌ను నడిపించారు. దాంతో..అప్పటి వరకూ తమకు ఆ పోస్టు దక్కుతుందో..లేదో..అనే భావనలో ఉన్న ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులకు ఇక ఆ పోస్టు తమకూ దక్కుతుందనే ఆశ నెలకొంది. అయితే..ప్రభుత్వం మారిన తరువాత దాని గురించి ఎవరూ పట్టించుకోలేదు. గత నాలుగేళ్లుగా ఆ పోస్టును జోన్-2 జెడిగా ఉన్న స్వర్ణలతకు ఇన్‌ఛార్జి అడిషనల్ డైరెక్టర్‌గా ఇచ్చారు. ఇప్పుడు ఆమె రిటైర్ అవడంతో..ఆ పోస్టు కోసం కుస్తీ కొనసాగుతోంది.

ఇక్కడ ఇద్దరు అధికారులు ఆ పోస్టు కోసం హోరా హోరిగా తలపడుతున్నారు. అందులో ఒకరు జాయింట్ డైరెక్టర్ కస్తూరి కాగా, మరొకరు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ (జ×జు) ఒ.మధుసూధన్. వీరిలో మధుసూధన్ తాను ప్రస్తుతం శాఖలో ఉన్న అందరి అధికారుల కన్నా సీనియర్‌ను అని..తననే ఆ పోస్టులో నియమించాలని కోరుతుండగా, ఆయనకు ఆ అర్హత లేదని, ఆయన సంవత్సరాల తరబడి డిప్యూటేషన్‌పై వేరే శాఖల్లో పనిచేశారని, ఇప్పుడు ఇక్కడకు వచ్చి..తనకు అడిషనల్ డైరెక్టర్ పోస్టు ఇవ్వమని అడిగితే..ఎలా ఇస్తారంటూ కస్తూరి నిలదీస్తున్నారు. ఆయన ఇంజనీరింగ్ విభాగంలో 1994లో ఐఎజు×జు గా చేరారని, తరువాత ఆయన ఏపిబీసీ కోపరేటివ్ ఫైనాన్స్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేశారని

అక్కడ నుంచి 2016 వరకూ వివిధ శాఖల్లో డిప్యూటేషన్‌పై పనిచేశారని, తరువాత ఆయన సిఐ ఈ గా అక్రమ ప్రమోషన్‌తో సమాచారశాఖకు వచ్చారని పిఆర్ అధికారులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎల్ ఎల్ ఆర్ కిషోర్ బాబుకి మధుసూదన్ కి సీనియార్టీ విషయంలో కోర్టులో కేసు ఉన్నదని, దానివల్ల ఎల్ ఎల్ ఆర్ కిషోర్ బాబుకి రెగ్యులర్ ప్రమోషన్, మధుసూదన్ కు 2008లో కండిషనల్ ప్రమోషన్ ఇచ్చారని, ఆ తర్వాత మధుసూదన్ 2014లో డిఓపిటి గైడ్లెన్స్ ప్రకారం రాష్ట్ర విభజనకు ముందు ఉపనియమకం లో ఉన్న సిబ్బంది అందరూ వచ్చి రెండు రాష్ట్రాల మధ్య సిబ్బందిని విభజించే విధంగా మాతృ సంస్థలో రిపోర్ట్ చేయాలన్నారని, అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఒకే ఒక్క సిఐ ఈ పోస్టు ఉన్నది కాబట్టి తనకు ఆర్ ఐ ఈ గా రివర్షణ్ వస్తుందన్న భయంతో ఆయన వచ్చి జాయిన్ అవ్వలేదని అక్కడే కుట్ర స్టార్ట్ అయిందని పీఆర్ వింగ్ వారు ఆరోపిస్తున్నారు.ఫండమెంటల్ రూల్ 12(ఝ)ప్రకారం ఒక శాశ్వత పోస్ట్ లోకి ఇద్దరూ, అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులను ఒకే సారి నియమించరాదని, రూల్ 18(ఎ)ప్రకారం 5 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఫారిన్ సర్వీస్ లో ఉన్నపుడు అతను జాబ్ కి రాజీనామా చేసినట్లు లెక్కగా పరిగణించాలన్న నిభందనలను పక్కనపెట్టి మధుసూదన్ కు ఆయాచిత లబ్ధి చేకూర్చారని వారు ఆరోపిస్తున్నారు.

గతవైసీపీ ప్రభుత్వంలో ఇంజనీరింగ్ వారు మూడు ప్రపోజల్స్ నడిపారని, ఒకటి అడిషనల్ డైరెక్టర్ టెక్నికల్ పోస్ట్ క్రియేట్ చేయటం, రెండు రెగ్యులర్ అడిషనల్ డైరెక్టర్ కి ప్రమోషన్ ఛానల్ ఇవ్వడం, మూడోది వాళ్లని శాశ్వతంగా ఐటి డిపార్ట్మెంట్ కి పంపించడం వంటి మూడు ఫైల్స్ నడిచిన విషయం పీఆర్ వింగ్ వారు గుర్తు చేస్తున్నారు. 2022 లో కొత్త జిల్లాలు ఏర్పడటంతో, కొత్త పోస్టులు మంజూరు చేయమన్న నేపథ్యంలో అప్పటికి డ్రాయింగ్ ఆఫీసర్లుగా ఉన్న వాళ్ళని టెంపరరీగా రెండు వింగులను మర్జ్ చేసి జిల్లా ఆఫీసులు క్రియేట్ చేయడం జరిగిందని, దాన్ని అవకాశంగా తీసుకుని, ఎఎఐఎఅ లకు డీడీ లుగా తమకు ప్రమోషన్ ఇవ్వాలని వారు కోరిన సందర్భాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఈ మర్జర్ వల్ల పిఆర్ఓ వాళ్ళు చాలా సఫర్ అవుతున్నారని, ఇంజనీరింగ్ వాళ్లకి ఈరోజుకి పిఆర్ యాక్టివిటీ రాదని, మేము మైకులు పెట్టుకుంటాం, మాకు ఇదంతా ఎందుకు అన్నట్టుగానే వాళ్ళు బిహేవర్ ఉంటుందని ఆరోపిస్తున్నారు. వాళ్ళు 10 టు 5 కల్చర్ కి అలవాటు పడ్డారని, పిఆర్ వింగ్ వాళ్ళు 24 గంటలు డ్యూటీలో ఉంటారని, కాబట్టి వాళ్ళిద్దరికీ ఒక ఆఫీసులో ఇలాంటి వాతావరణం పొసగటం లేదని పరస్పరం గొడవలు పడుతున్నారని ఆత్మ న్యూనత భావానికి గురవుతున్నారని, ఇంజనీరింగ్ వాళ్లు ఆఫీసర్లుగా ఉన్న దగ్గర వీళ్ళకి డ్యూటీలు వేసేసి వాళ్ళు వెళ్ళిపోతారని పిఆర్ వింగ్ వారు మీడియా లాగానే ఆదివారాలు, పండగలు అలాంటివి కూడా లేకుండా పనిచేస్తారని, అందుకే విభజన ను తాము కోరుకుంటున్నామని పీఆర్ వింగ్ వారు తెలిపారు. ఇంజనీరింగ్ వాళ్లకి క్యాడర్ తక్కువైనా జీతాలు ఎక్కువ. దాని వల్ల కూడా పీఆర్ వింగ్ ఆఫీసర్లను వాళ్ళు లెక్కచేయరని, వాళ్లు చేసే పనికి , వీళ్ళ పనికి పోలిక లేనప్పటికీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఇంజనీర్ల స్థాయి జీతాలు ఉన్నాయని, ఇప్పుడు ఈయన కేడర్ కోసం అడిషనల్ డైరెక్టర్ అని అడుగుతున్నారు గాని, ప్రస్తుత సి ఐ ఈ జీతం అడిషనల్ డైరెక్టర్ కి సమానంగానో, అడిషనల్ డైరెక్టర్ కంటే కొంచెం ఎక్కువగానో ఉంటుందని తెలిపారు.

ఇకపోతే, అసలు సి ఐ ఈ పోస్టు క్రియేట్ చేసినప్పుడే నిబంధనలను పాటించలేదని, ఆయనను అక్కడ అక్రమంగా నియమించారని వారు వాదిస్తున్నారు. ఆయన మొత్తం సర్వీసులో దాదాపు 14 సంవత్సరాల 9 మాసాలు ఇతర శాఖల్లో పనిచేశారని, సమాచారశాఖలో కేవలం 11 సంవత్సరాల 10 మాసాలు పనిచేశారని, అటువంటి అధికారి ఇప్పుడు వచ్చి తనకు అడిషనల్ డైరెక్టర్ పోస్టు ఇవ్వాలని కోరే హక్కు లేదని వారు అంటున్నారు.

వాస్తవానికి ఇప్పుడు సీఐఈకి ప్రమోషన్ ఇవ్వాలంటే ఉన్న జీవోలన్నింటినీ సవరణ చేయాల్సి ఉంటుంది. జీవోలు సవరణ చేయకుండా సి ఐ ఈ కి ప్రమోషన్ ఇచ్చే అవకాశం లేదు. ఎందుకంటే ఉన్న జీవోలన్నీ పిఆర్ ప్రమోషన్‌లకి సంబంధించిన జీవోలే. ఈ జీవోలను సవరించకుండా, యధావిధిగా సి ఐ ఈ ప్రమోషన్ ఇస్తే, అది ఒక తప్పుడు సాంప్రదాయానికి, చట్టానికి విరుద్ధంగా పనిచేసినట్లే అవుతుంది. ఒకప్పుడు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ పోస్టు(జ×జు)ను ఫీడర్ కేటగిరీలో చేర్చినప్పటికీ, తర్వాత వచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఆ నిర్ణయం రద్దు చేయబడిందని వారు గుర్తు చేస్తున్నారు. తెలంగాణలో ఎలాంటి జీవోకు ఎలాంటి సవరణలు చేయకుండానే, సి ఐ ఈ కి అడిషనల్ డైరెక్టర్ గా, డైరెక్టర్ గా ప్రమోటివనలు ఇచ్చారని, అదే సంప్రదాయం ఇక్కడా కొనసాగించాలని చూస్తున్నారని పీఆర్ వింగ్ వారు ఆరోపిస్తున్నారు. దీనిపై పిఆర్ అధికారులు కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది.

మరోవైపు, జాయింట్ డైరెక్టర్లు జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్‌లో నైపుణ్యం కలిగి ఉండగా, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ సాంకేతిక నిపుణుడని, ఈ రెండు విభాగాల స్వభావం పూర్తిగా భిన్నమని భావన సమాచారశాఖలో ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఆరు జాయింట్ డైరెక్టర్లు ఉండగా, ఒక్క చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ మాత్రమే ఉన్నారని, ఇటువంటి పరిస్థితుల్లో సమాన సీనియారిటీ విధానం అమలు చేయడం అన్యాయమనే అభిప్రాయాలు జాయింట్ డైరెక్టర్ల నుంచి వస్తున్నాయి.

కాగా ప్రస్తుతం సి ఐ ఈ గా ఉన్న మధుసూధన్ తన సేవా కాలంలో ఎక్కువ కాలం డిప్యూటేషన్‌లో కొనసాగడం, తర్వాత ప్రభుత్వ అనుమతి లేకుండా దీర్ఘకాలం డిప్యూటేషన్‌లో పనిచేయడం, అనంతరం ప్రత్యేకంగా పోస్టు సృష్టించుకోవడం వంటి అంశాలపై విచారణ జరిపించాలని వారు కోరుతున్నారు. అసలు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ పోస్టు (జ×జు) సృష్టి కూడా ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా జరిగిందని, ఇప్పుడు ఆయనను అదనపు డైరెక్టర్ పదవిలో ఎలా కూర్చోబెడతారని వారు ప్రశ్నిస్తున్నారు. కాగా ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరుతున్నారు.

మరోవైపు ఇంజినీరింగ్ విభాగం అధికారుల వాదన మరోలా ఉంది. తాము 30 సంవత్సరాలుగా సేవలో ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క ప్రమోషన్ కూడా పొందలేదని, జాయింట్ డైరెక్టర్లు స్థాయికి వచ్చిన అధికారులు ఎన్ని ప్రమోషన్లు పొందారో పరిశీలించాలని, ఇంతకన్నా అన్యాయం ఇంకెక్కడ ఉంటుందని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ఇంత సేవ చేసినా ఒక్క ప్రమోషన్ కూడా లేకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజినీరింగ్ విభాగం అంటే సమాచారశాఖలో చిన్నచూపు చూస్తున్నారని, పొరుగు రాష్ట్రం తెలంగాణలో సి ఐ ఈ గా ఉన్న అధికారి తర్వాత సమాచారశాఖ డైరెక్టర్‌గా ఎదిగిన ఉదాహరణలు ఉన్నాయని, ఇక్కడ మాత్రం ఉమ్మడి సీనియారిటీని వ్యతిరేకించడం సరైంది కాదని వారు అంటున్నారు. కాగా ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారుల వాదనలో పసలేదని, వారు ఉద్యోగంలో చేరేటప్పుడే వాళ్లు ఎంత వరకు ఎదగగులుగుతారో..వారికి తెలుసునని, ఇంజనీరింగ్ విభాగంలో చివరి స్థాయి సిఐ ఈ అని, తెలంగాణలో ఇచ్చారు..

ఇక్కడ కూడా ఇవ్వాలనే వాదనను లా డిపార్ట్‌మెంట్ కొట్టేసింది. అక్కడి పరిస్థితులు వేరు..ఇక్కడి పరిస్థితులు వేరు అనే విధంగా లా డిపార్ట్‌మెంట్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వారు సుమారు 250 మంది ఉంటారని, అదే పిఆర్ విభాగానికి చెందిన వారు 1200 మంది వరకూ ఉంటారని, ఇటువంటి పరిస్థితుల్లో అత్యల్పంగా ఉన్న వారికి ఇలాంటి కీలక పోస్టు ఇవ్వడం న్యాయం కాదని వారు చెబుతున్నారు. ఈ వివాదంపై ప్రభుత్వం ఇప్పటి వరకూ ఏమీ స్పందించలేదు. ప్రభుత్వం వద్ద ఈ ఫైల్ ఉండడంతో ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. మధ్యేమార్గంగా అడిషనల్ డైరెక్టర్ టెక్నికల్ అన్న పోస్ట్ క్రియేట్ చేసి ఇంజనీరింగ్ వారికి ఇస్తే సమంజసంగా ఉంటుందని, 30 ఏళ్ల నుంచి ప్రమోషన్ లేదు అని వాళ్ళ ఆరోపణ, ఆవేదన నుంచి బయట పడే ఛాన్స్ ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇకపోతే ఇంజనీరింగ్ వాళ్ళు చాలా పవర్ ఫుల్ మనుషులు కాబట్టి, కావాలంటే సిఐఈ పోస్టే క్రియేట్ చేసుకున్నావాళ్ళు ఇది కూడా చేసుకోగలుగుతారని అలా చేస్తే మధ్యేమార్గంగా బాగుంటుందన్న ఆలోచన లేకపోలేదు. అయితే సంక్లిష్టమైన అంశాలు దీనిలో ఇమిడి ఉన్నందున ప్రభుత్వం ఆచితూచి నిర్ణయం తీసుకుంటుందనే భావన వ్యక్తం అవుతోంది.

# ముందే చెప్పిన ప్రజాభూమి



మూడు సార్లు ఉత్తమ ఎమ్మెల్యే పురస్కారం లభించింది. ప్రస్తుతం పుదుచ్చేరిలో సార్వత్రిక ఎన్నికల్లో మల్లాడి మళ్లీ తన రాజకీయ భవితవ్యం పై చక్కని బాటలు వేసుకున్నాడు.అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని అట్లే అన్ని రకాల అస్త్ర శస్త్రాలని సిద్ధం చేసుకుని అప్రాంతం తో పాటు ఆయా ప్రాంతానికి అనుసంధానం గా మిగిలిన ప్రాంత ప్రజలు కూడా చర్చించుకునేల గెలుపు గుర్రం ఎక్కాడు. ముఖ్యంగా రాజకీయ నాయకులు ప్రజల్లో విశ్వాసం పొందడం, ప్రజాభిమానాన్ని సంపాదించు కోవడమనేదే పెద్ద సనస్య.అయితే ఈ విషయంలో మల్లాడి కృష్ణారావు యానాం ప్రజల మనస్సును దోచేసు కున్నారన్నది కూడా అక్కడి ప్రజా తీర్పు ద్వారా వ్యక్తమవుతోంది.ఏ రాజకీయ నాయకుడు ప్రజలకు ఉపయోగ పడే పనులతో పాటు ప్రజల అభిమానం అప్రాంతం పట్ల ప్రత్యేక ఆసక్తి ఆప్యాయత, ప్రేమానురాగాలు ఉన్నపుడే ఆ ప్రజలు కూడా అంతే ఎత్తున అభిమానం చూపుతారన్నది లోకొత్తర ధర్మం. ఈ విషయంలో మల్లాడి రూటే సపరేటు అన్న అభినందనలు అందుకుంటున్నారు.అయితే ప్రస్తుత రాజకీయ విధానాలు, సామాజిక, ఆర్థిక పరిస్థితులు కూడా ప్రతి రాజకీయ నాయకుడిని ప్రభావితం చేస్తున్న మాట వాస్తవం. అయితే అన్ని కోణాల్లో కూడా మల్లా కృష్ణారావు అటు రాయలసీమ టైగర్ ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులలో చెరగని ముద్ర వేసుకుని అందరికి దూరమైన దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులతో ఆత్మీయ అనుబంధం కలిగిఉండటం కూడా పేద ప్రజలకు సేవ చేయాలన్న తపన ఉండటం కూడా మల్లాడికి కలిసివచ్చిన అంశం

మల్లాడి కృష్ణారావును 1996 నుండి యానాం ప్రజలు తమ ప్రతినిధిగా (ఎమ్మెల్యే) ఎన్నుకున్నారు. 2006 లో పర్యాటక, స్థానిక పరిపాలన, పౌర విమానయానం, గ్రామీణాభివృద్ధి, జిల్లా, గ్రామీణాభివృద్ధి శాఖలను, 2008 లో రెండవసారి రెవెన్యూ, ఎక్సైజ్, ఫిషరీస్, పర్యాటకం, పౌర విమానయాన మంత్రిగా చేసాడు. 2016-2021 పుదుచ్చేరిలో వైద్యశాఖ మంత్రిగా పనిచేసారు. ప్రభుత్వ దినం 1వ జాతీయ ప్రకృతివైద్యోత్సవం సందర్భంగా యానాం ప్రజలకు రెండు కొత్త ఆయుర్వేద ౘ హోమియోపతి ఆసుపత్రులను ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేస్తున్న "ఆక్సిజన్ ప్లాంట్" సంబంధించిన పనులను దగ్గరుండి పర్యవేక్షించి పనులను పూర్తి చేయించారు. కరోనా కష్టకాలంలో వారి పూర్తి సేవలను పుదుచ్చేరి ప్రజలకు అందించారు. 2011 నవంబరు 14 న న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో మల్లాడి కృష్ణారావు కి "2011 సంవత్సరంలో శిశు సంక్షేమానికి జాతీయ అవార్డు", నగదు బహుమతిని భారతదేశ రాష్ట్రపతి ప్రణబ్ ముకర్జీ అందజేశారు.

యానాం బ్లడ్ బ్యాంక్ దానం చేసిన రక్తాన్ని నిల్వ చేసి పంపిణీ చేసే ప్రదేశంగా ఉంది, ఈ రోజుల్లో చాలావరకు బ్లడ్ బ్యాంకింగ్‌లో పాల్గొన్నవారందరినీ, సంభావ్య రక్తదాతలను నియమించడం, పరీక్షించడం నుండి, అవసరమైనప్పుడు వారిని పిలవడం, వేరు వేరు వేరుచేయడం వంటి చూసుకుంటాయి. మొత్తం రక్తం యొక్క భాగాలు (ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా లేదా గడ్డకట్టే కారకాలు, అల్బ్యూమిన్, సి 1-ఎస్టేరేస్ ఇన్హిబిటర్స్ మొదలైన ప్లాస్మా యొక్క విభిన్న భాగాలలోకి, వాటిని అవసరమైన వారికి నిల్వ చేసి పంపిణీ చేస్తారు), చాలామంది రక్తమార్పిడి సంబంధిత పరిశోధనలు చేస్తున్నారు. యానాం బ్లడ్ బ్యాంక్చాల మంది ప్రాణాలు రక్షించారు. 2010 మార్చి 3 న న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో మల్లాడి కృష్ణారావుకి సంవత్సరానికి యానాం ప్రాంతానికి "ఉత్తమ పౌర నిర్వహణ అవార్డు"ను భారతదేశ ఉప రాష్ట్రపతి వీ.హమీద్ అన్సరి అందజేశారు.

యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా ప్రతిరోజు కరోనా పాజిటివ్ బాధితులకు (హోమ్ ఐసోలేషన్ లో ఉన్న) వారి కుటుంబం సభ్యులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం సాయంత్రం బ్రేక్ భోజనం, కరోనా మొదటి వేవ్ మాదిరిగానే ప్రతి సంవత్సరం అందించడం ఆయన సేవకు మారుపేరు గా నిలిచి పోయింది. మల్లాడి కృష్ణారావు 26-28 సంవత్సరాల వయస్సులో (1990-92) ఇళ్లు లేని ప్రజలకు లక్షల రూపాయల విలువ ఉండే తన సొంత భూములను విరాళంగా ఇచ్చి కొత్త హౌసింగ్ కాలనీలను స్థాపించాడు. 28-29 సంవత్సరాల వయస్సులో (1992-93), అతను ఓల్డ్ రాజీవ్ నగర్ అగ్నిప్రమాద బాధితులకు సహాయంగా మొత్తం కాలనీని పునర్నిర్మించాడు.

29-30 సంవత్సరాల
వయస్సులో (1993-94), అతను చలో పాండిచేరి ప్రచారం యొక్క ఆందోళనను ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంపై దృష్టి పెట్టాడు, 80 మంది మహిళా వాలంటీర్లతో సహా వందలాది మంది వాలంటీర్లతో 5 రోజులు ప్రయాణించి యానాం నుండి 850 కి.మీ. దూరం లోని పుదుచ్చేరికి వెళ్ళాడు. సారాయి అమ్మకానికి వ్యతిరేకంగా మహిళలతో ఉద్యమాన్ని నిర్మించాడు. మల్లాడి కృష్ణారావు చేసిన కృషి కారణంగా, సారాయి షాపుల వేలం ఇప్పటి వరకు యానాంలో జరగలేదు. అసలు మల్లాడి కృష్ణారావు 12 వ తరగతిలో తన విద్యను ముగించాడు. సామాజిక కార్యక్రమాల్లో, రాజకీయాల్లో రాణించాడు. ఆయనకు మూడుసార్లు ఉత్తమ ఎమ్మెల్యే పురస్కారం లభించింది.

పుదుచ్చేరి లోని శాసనసభ సభ్యులెవ్వరి నుండి దీనికి ఎటువంటి అభ్యంతరమూ రాలేదు. 1996 నుండి అతడి పదవీ కాలంలో యానాంలో భారీ అభివృద్ధి జరిగింది. మల్లాడి కృష్ణారావు పరిపాలనలో యానాం పుదుచ్చేరిలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా నిలిచింది. పుదుచ్చేరి రాజకీయాలతో పాటు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ జిల్లాలకు నాయకత్వం వహించిన ముఖ్య సభ్యులలో మల్లాడి ఒకరు.

ఇలాంటి రాజకీయ, సామాజిక మార్పుకోసం కృషి చేసిన నేత మల్లాడిని తమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే తమ ప్రాంత ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కరించబడతాయని అక్కడి ప్రజలం బావించి అరవ సారి అసెంబ్లీ కి పంపారు ఇక త్వరలో జరగేబోయే ప్రభుత్వ ఏర్పాటు లో ముఖ్యమంత్రితో పాటు మల్లాడి కీలక శాఖ కు సంబంధించి క్యాబినెట్ లోకి వెళ్లడం ఖాయమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## గత ప్రభుత్వం
## రూ. 10 లక్షల కోట్ల అప్పు
## భారం మోపింది

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ తీరుపై మండిపడుతూ.. గత పాలకులు రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపడమే కాకుండా, పరిశ్రమలు తరలిపోయేలా చేశారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని విమర్శించిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

## బెంగాల్‌లో
## అటవిక
## పాలనకు చెక్..

కేరళలో బీజేపీ ఓట్ షేర్ గణనీయంగా పెరగడం దేశవ్యాప్తంగా మారుతున్న రాజకీయ సమీకరణాలకు నిదర్శనమని ఆయన విశ్లేషించారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు బీజేపీని ఎదుర్కోవడానికి చేతులు కలిపినప్పటికీ, ప్రజలు మాత్రం 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' నినాదానికే పట్టం కట్టారని సత్యకుమార్ తెలిపారు. గత 12 ఏళు ్లగా ప్రధాని మోదీ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఈ విజయాలకు వెన్నెముక అని పేర్కొన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ విషయంలో 'డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్' (గుర్తించడం, తొలగించడం, బహిష్కరించడం) దిశగా బీజేపీ అడుగులు వేయడం ఆ రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమని మంత్రి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం : మంత్రి కొల్లు రవీంద్ర

మంగళగిరి (ప్రజాభూమి ప్రతినిధి)
ప్రజల కష్టాలను తీర్చి, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్య క్రమంలో ఆయన పాల్గొని, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన బాధితుల నుండి వినతులను స్వీకరిం చారు.అక్కడికక్కడే పరిష్కారం.. అధికారులకు ఆదేశాలుగ్రీవెన్స్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజలతో మంత్రి స్వయంగా మాట్లాడారు. భూ సమస్య లు, పెన్షన్లు, రేషన్ కార్డులు మరియు స్థానిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఆయన పరిశీలించారు.పలు ఫిర్యాదులపై మంత్రి తక్షణ మే స్పందించి, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, సమస్యలను పెం డింగ్లో పెట్టకుండా నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదే శిం చారు. గత ప్రభు త్వ హయాంలో ప్రజలు పడిన ఇ బ్బం దులను తొలగించి, పారదర్శకమైన పాలన అందించడమే మా బాధ్యత. ప్రతి వినతిని క్షుణ్ణం గా పరిశీలించి బాధితులకు అండగా ఉంటాం మంత్రి కొల్లు రవీంద్రప్రజా దర్బార్‌కు అనూహ్య స్పం దనపార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ గ్రీవెన్స్ కార్యక్రమంపై ప్రజలు హర్షం వ్యక్తం





చేస్తున్నారు. మంత్రి నేరుగా తమ వద్దకు వచ్చి వినతులు తీసుకోవడం, అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం పట్ల బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి దేశ ప్రజలు సంపూర్ణ మద్దతు. !

– లింగం నాగేశ్వరరావు

ప్రజాభూమి పెడన



పశ్చిమ బెంగాల్ మరియు అస్సాం రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలవడం పట్ల జనసేన పార్టీ పెడన నియోజకవర్గ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వర రావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.మోడీ తిరుగులేని నాయకత్వం పై దేశ ప్రజలందరూ సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని, మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నో సందర్భాల్లో ప్రశంసించిన సంగతిని ఈ సందర్భంగా లింగం నాగేశ్వరరావు గుర్తు చేశారు.
మరోవైపు తమిళనాడు రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో యాక్టర్ విజయ్ విజయం సాధించడం మాములు విషయం కాదని, రానున్న రోజుల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ కూడా ఘన విజయం సాధించి ,
పవన్ కళ్యాణ్ సీఎం కావడం ఖాయమని లింగం నాగేశ్వరరావు విశ్వాసం వ్యక్తం చేశారు.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో చరిత్ర సృష్టించి తొలి సారి అధికారంలోకి రానున్న బీజేపీ పట్ల,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యం పట్ల దేశ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ గెలుపు స్పష్టం చేసిందని లింగం నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలకు మీకోసం భరోసా

**అర్జీలను సకాలంలో పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం**
**కలెక్టరేట్‌లో 126 వినతుల స్వీకరణ**
**కిందకు దిగివచ్చి బాధితుల గోడు విన్న కలెక్టర్**
**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారుల సందడి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా
ప్రజల నుండి స్వీకరించిన మీకోసం అర్జీల పట్ల జిల్లా అధికారులు అత్యంత శ్రద్ధ వహించాలని, నిర్దేశిత గడువు లోగా వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు.



సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణలో ఉన్న కలెక్టర్ నమ్రత అగర్వాల్, విజిలెన్స్ డీసీ పోతురాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.కదిలించిన సోదరి ఆవేదన.. అండగా నిలిచిన కలెక్టర్చల్లపల్లి మండలం రామానగరానికి చెందిన బి.వి.ఎన్. రాణి తన తమ్ముడు ఆంజనేయులు (బుద్ధిమాంద్యం మరియు కిడ్నీ వ్యాధిగ్రస్తుడు) తో కలిసి వేదిక వద్దకు రాగా, వారి పరిస్థితిని గమనించిన కలెక్టర్ స్వయంగా వేదిక దిగి కిందకు వచ్చారు. ఆస్తి విషయంలో దొంగ సంతకాలతో తమను ఇబ్బంది పెడుతున్నారని వారు మొరపెట్టుకోగా, కలెక్టర్ ఎంతో ఓపికగా విని.. న్యాయ పోరాటంతో కొడాలి శర్మ కోరారు.విద్యాసంస్థల్లో కనీస వేతనాలు కృష్ణా యూనివర్సిటీ, నేషనల్ కాలేజీ అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బం దికి చట్ట ప్రకారం కనీస వేతనాలు అందేలా చూడాలని విన్నవించారు.కాలువల నిర్మాణం మచిలీపట్నం కరగ్ర హం ప్రాంతంలో 45 ఏళ్లుగా మురికి కాలువలు లేక తాగునీరు కలుషితం అవుతోందని మహిళలు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు .రైతుల వినతులు: సార్వా పంటకు 75% సబ్సిడీతో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని, డ్రైనేజీ పూడికలు తీయాలని రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు.అధికారుల నిర్లక్ష్యం వద్దుప్రభుత్వం మీకోసంbఅర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అధికారులు సానుకూల



పాటు పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు.ప్రజా సమస్యల వెల్లువ ప్రధాన వినతులు ఇవే..ఈ రోజు జరిగిన కార్యక్రమంలో మొత్తం 126 అర్జీలు దాఖలయ్యాయి. వాటిలో ముఖ్యమైనవి:గృహాలకు గ్యాస్ కనెక్షన్లుbకేజీ బేసిన్ సహజ వాయువును మచిలీపట్నంలోని ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా అందించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దృక్పథంతో బాధితులకు అండగా నిలవాలి. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారుఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ డాక్టర్ జే. అరుణ, డ్వామా పీడీ శివప్రసాద్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కిశోర బాలికల సాధికారతే లక్ష్యం

## కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
కృష్ణాజిల్లాలో కిశోర బాలికలు మరియు బాలుర సమగ్ర అభివృద్ధి, శక్తివంతీకరణే ధ్యేయంగా కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ 2026 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డి. కె. బాలాజీ ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.మే 1 నుండి జూన్ 11 వరకు శిక్షణఈ వేసవి శిబిరాలు మే 1, 2026 నుండి జూన్ 11, 2026 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడతాయి. ప్రత్యేకంగా రూపొందించిన సమ్మర్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారు.క్యాంపెయిన్ ముఖ్య ఉద్దేశాలుఈ శిబిరాల ద్వారా కిశోర ప్రాయంలో ఉన్న పిల్లలకు ఈ క్రింది కీలక అంశాలపై సమగ్ర శిక్షణ ఇస్తారు స్వీయ అవగాహన, ఆర్థిక నిర్వహణ మరియు కెరీర్ మార్గదర్శకత్వం.ఆరోగ్య మేళాలు, రక్తహీనత (అనీమియా) నివారణ, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన. పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, విద్యా హక్కు చట్టంపై అవగాహన. సైబర్ భద్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధం మరియు బాలికల రక్షణ.శాఖల సమన్వయంతో విజయంఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ మరియు స్వచ్ఛంద సంస్థలు సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కిశోర బాలికల భవిష్యత్తుకు ఈ శిక్షణ ఎంతో దోహదప డుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. ఎస్. రాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి. కిషోర్, నోడల్ ఆఫీసర్ సుధా రాణి, ఈ.ఓ.విజయలక్ష్మి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యానాదుల కాలనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ల ఉదారత

## రూ. 40 వేల విలువైన వస్త్రాల వితరణ



మచిలీపట్నం/ప్రజా భూమి ప్రతినిధి
సమాజంలోని పేద వర్గా లకు అండగా నిలవడమే నిజమైన మాన వ త్వమ ని చాటుతూ, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.
మచిలీపట్నం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, హైదరాబాద్‌లో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న వర్ధినేడి శ్రీకాంత్, లంకిశెట్టి దీప్తి దంపతులు సోమవారం మచిలీపట్నం రైల్వే స్టేషన్ సమీపంలోని యానాదుల కాలనీ (దేవుడి తోట)లో నిరుపేదలకు సుమారు రూ. 40,000 విలువైన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. తమ కుమార్తె ఆశ్రిత పేరు మీద ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ సేవే మాధవ సేవ ఎల్.ఎస్.ఎస్.వి.డి హనుమంతరావుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్.ఎస్.ఎస్.వి.డి హనుమంతరావు తన చేతుల మీదుగా వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజ హితం కోసం వెచ్చించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్క రూ తమ సంపాదనలో కొంత శాతం పేదవారి కోసం కేటాయించాలి. యువ సాఫ్ట్వేర్ ఇంజనీర్ల ఈ చొరవ మానవ సేవే మాధవ సేవ అనే నినాదానికి నిదర్శనం, అని ఆయన పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలోకన్వీనర్, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీమాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళియువ న్యాయవాది లంకిశెట్టి సాయి ఫణి సంతోష్‌తదితరులు పాల్గొని, సాఫ్ట్వేర్ ఇంజనీర్ల సేవా గుణాన్ని అభినందించారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తిని నింపుతున్నాయని వారు తెలిపారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం

## రూ. 5 లక్షల బీమా చెక్కు పంపిణీ

ప్రజాభూమి రూరల్ కానూరు
కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని కృష్ణాజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం ఉదయం కానూరు పంచాయతీ పరిధిలోని కానూరు గ్రామంలో, ప్రమాదవశాత్తు మృతి చెందిన పార్టీ కార్యకర్త తమ్ము స్వాములు కుమార్తె తిరుమలశెట్టి కన్యకుమారికి రూ. 5,00,000 (అయిదు లక్షల రూపాయల) ప్రమాద బీమా మొత్తాన్ని ఆమె అకౌంట్లో జమ చేసిన పత్రాన్ని అందజేశారు.నారా లోకేష్ చొరవ రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక బీమా పథకం ద్వారా ఈ సాయం అందింది.ఘటనగత జనవరి నెలలో ఆటో ప్రమాదంలో గాయపడి మృతి చెందిన తమ్ము స్వాములు, క్రమం తప్పకుండా పార్టీ సభ్యత్వం తీసుకునే నిబద్ధత గల కార్యకర్త. ప్రమాదవశాత్తు అంగవైకల్యం కలిగితే రూ. 2 లక్షలు, మరణిస్తే రూ. 5 లక్షల బీమాను అందించే ఏకైక పార్టీ టీడీపీ అని సత్యనారాయణ కొనియాడారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి కూటమి ప్రభుత్వం కొండంత అండగా ఉంటుంది. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ భద్రత కల్పించాలన్నదే లోకేష్ సంకల్పం అని గోపు సత్యనారాయణ తెలిపారుఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ సుబ్బయ్య దాస్, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, బొమ్మిడి చిన ఏడుకొండలు, గోపు వెంకటరమణ, బొలిశెట్టి నాని, ఈవన సత్యనారాయణ, వీర చిన్న, వీర శ్రీనివాస రావు, గణపబతుల వీర వెంకట సత్యనారాయణ, బోట్ల సాయి కుమార్, ఈవన వెంకన్న, మోపిదేవి కృష్ణమూర్తి పాల్గొన్నారు. వీరితో పాటు సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది, ఏఎన్ఎంలు, బుక్ కీపర్లు తదితరులు హాజరయ్యారు.



# 'అక్షయ పాత్ర'లో విద్యా'మృతం.. బందరు రూరల్ ఆణిముత్యం

**నిరక్షరాస్య రైతు బిడ్డకు పదవ తరగతిలో 591 మార్కులు**
**చిన్నాపురం విద్యార్థిని అక్షయ లక్ష్మికి లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఘన సన్మానం**

ప్రజాభూమి రూరల్ ,మచిలీపట్నం
నిరుపేదరికం ఆమె చదువుకు అడ్డుకాలేదు.. నిరక్షరాస్యత ఆ తల్లిదండ్రుల కలలకు ఆటంకం కాలేదు. మారుమూల గ్రామీణ ప్రాంతంలో పుట్టి, ప్రభుత్వ పాఠశాలల ప్రాభవాన్ని చాటు తూ పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి బందరు రూరల్ విద్యా కుసుమంగా నిలిచింది నూకల అక్షయ లక్ష్మి.మచిలీపట్నం రూరల్ చిన్నాపురం గ్రామానికి చెందిన రైతు దంపతులు నూకల పున్నారావు, నిర్మలల కుమార్తె అక్షయ సాధించిన ఈ అద్భుత విజ యానికి గాను సోమవారం జగన్నాధపురం లోని లంకిశెట్టి కార్యాల యంలో లం కిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ప్రముఖ న్యాయ వాది లంకి శెట్టి బాలాజీ సమక్షంలో కమిటీ సభ్యులు అక్ష యను దుశ్శాలువాతో సత్కరించి, నూతన వస్త్రాలను బహుకరించారు.ప్రతిభ ఎవరి సొత్తు కాదు. కష్టపడే తత్వం ఉంటే పేదరికం ఏనాడూ అడ్డుకాదని అక్షయ నిరూపించింది. గ్రామీణ ప్రాంత విద్యా ర్థులకు ఆమె ఒక రోల్ మోడల్ అనిలంకిశెట్టి బాలాజీ తెలిపారు తల్లిదండ్రుల కళ్లలో ఆనందంతమకు అక్షరాలు రాకపోయినా, తమ బిడ్డను అక్షర తూటాలా తీర్చిదిద్దిన ఆ తల్లిదండ్రుల కృషిని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కొనియాడారు. చదువు పట్ల అక్షయకు ఉన్న అంకితభావం, పట్టుదలే ఆమెను నేడు విజయ శిఖరాన నిలబెట్టాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో మంత్రి కొల్లు రవీంద్ర

**మోపిదేవి, బందరు కోట ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. ఘన స్వాగతం పలికిన అధికారులు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
కృష్ణాజిల్లాలో సోమవారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్యాత్మిక పర్యటన కొన సా గింది. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన మోపిదేవి మరియు మచిలీపట్నం బందరు కోట ప్రాంతాల్లోని ఆలయా లను ఆయన సందర్శించి, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మోపిదేవిలో భక్తిశ్రద్ధలతో మొక్కులుఅవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రసిద్ధ క్షేత్రమైన మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం పండితులు మంత్రికి వేదాశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం మరియు ప్రసాదాలను అందజేశారు. ఆలయంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు మరియు కొనసాగుతున్న అభివృద్ధి పనుల గురించి మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కోదండ రామస్వామి చెంత మంత్రిఅనంతరం మచిలీపట్నంలోని బందరు కోట రాజారత్నపురంలో వేంచేసి ఉన్న కోదండ రామ స్వామి వారిని మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజే శారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మంత్రి కొద్దిసేపు మాట్లాడి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో మంత్రితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారుపామర్తి గౌతమ్ కుమార్ (ఎస్సై)నడకుదిటి జనార్ధన రావు (టీడీపీ మండల అధ్యక్షులు)రావి రత్నగిరి (జిల్లా అధికార ప్రతినిధి)కొల్లి మురళి (జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు)విస్సంశెట్టి రాజా (మండల తెలుగు యువత అధ్యక్షులు)బళ్లా సీతారామ ప్రసాద్ ( పిఏసిఎస్ చైర్మన్) మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతన్న ఆగ్రహం.. ఆక్వాపై సమరం



**వ్యవసాయ భూములే ముద్దు ఆక్వా చెరువులు వద్దు అంటూ కలెక్టరేట్ ముట్టడి**
**కృష్ణాజిల్లాలో ఉవ్వెత్తున ఎగిసిన నిరసన జ్వాల..**
**అక్రమ తవ్వకాలపై రైతుల యుద్ధం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
కృష్ణాజిల్లాలో సాగు భూముల రక్షణ కోసం రైతాంగం గళమెత్తింది. పచ్చని పొలాలను చెరువులుగా మారుస్తూ, తమ ఉపాధిని దెబ్బతీస్తున్న ఆక్వా సాగుపై రైతులు యుద్ధం ప్రకటించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ రైతుల నినాదాలతో హోరెత్తింది. వందలాదిగా తరలివచ్చిన కర్షకులు తమ ఆవేదనను, ఆగ్రహాన్ని అధికారుల ముందు వెళ్ల గక్కారు.నేల తల్లి కలుషితమైతే మా గతేంటి?ధర్నాలో పాల్గొన్న రైతులు ఆక్వా సాగు వల్ల కలిగే అనర్థాలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా వారు వ్యక్తం చేసిన ప్రధాన ఆందో ళనలు ఇవేభూగర్భ జలాల కలుషితం ఆక్వా చెరువుల వల్ల మంచి నీరు ఉప్పునీరుగా మారుతోందని, దీనివల్ల తాగునీ టికీ ఇబ్బందులు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.క్షీణిస్తున్న భూసారం చుట్టుపక్కల పొలాల్లో ఉప్పుదనం పెరిగిపోవడం వల్ల పంటల దిగుబడి గణనీయంగా తగ్గిపోతోందని వారు ఆరోపించారు.ఆహార భద్రతకు ముప్పు పండించే భూములు అంతరించిపోతే భవిష్యత్ తరాలకు ఆహారం ఎక్కడి నుంచి వస్తుందని సూటిగా ప్రశ్నించారు.అనుమతులు లేవు.. అడ్డూ అదుపూ లేదుజిల్లాలో అనేక చోట్ల ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే అక్రమంగా చెరువుల తవ్వకాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపించారు. అధికారుల కళ్ల ముందే యంత్రాలతో పొలాలను తవ్వుతున్నా పట్టించుకోవడం లేదని, తక్షణమే ఈ తవ్వకాలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.మా జీవనాధారమైన వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధం. అక్రమ చెరువులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.రైతు సంఘం ప్రతినిధులుహెచ్చరిక ఉద్యమం ఉధృతం చేస్తాంప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అక్రమ ఆక్వా సాగును అరికట్టకపోతే, జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని రైతు సంఘాల నాయకులు హెచ్చరించారు. రైతుల ధర్నా నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.ము ఖ్య డిమాండ్లుఅనుమతులు లేని ఆక్వా చెరువులను వెంటనే పూడ్చివేయాలి.సాగు భూములను కాపాడేందుకు కఠినమైన చట్టాలు అమలు చేయాలి.వ్యవసాయ రంగంపై ఆధారపడిన కూలీల ఉపాధిని రక్షించాలి.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం 5, మే 2026


## పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ర్యాంకులు విడుదల



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

డా. ఆర్‌వీఆర్ ఎన్‌ఆర్‌ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ర్యాంకులను అధికారికంగా విడుదల చేసింది. ఈ పరీక్షకు సుమారు 450 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ర్యాంక్ కార్డులు, జాబితా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డా. ఆర్. వెంకట్ రావు, విశ్వవిద్యాలయంలో అత్యాధునిక సదుపాయాలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా నాణ్యమైన పరిశోధనను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. డా. సి. నాగభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు మార్గదర్శకత్వం, మెంటార్‌షిప్ నిరంతరం అందిస్తామని చెప్పారు.పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష కన్వీనర్ డా. కె.వి. సాంబశివరావు పరీక్షను పారదర్శకంగా నిర్వహించామని వెల్లడించారు. డా. బి. రాఘవ రావు మొత్తం ప్రక్రియను విద్యా ప్రమాణాలకు అనుగుణంగా అమలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా పదవి విరమణ చేసిన గ్రంధి నాని దంపతులకు ఘన సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పోడూరు గ్రామ పంచాయతీ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన గ్రంధి నాగేశ్వర వీర వెంకట సత్యనారాయణ (నాని)సరస్వతి దంపతులను స్వస్థలం అయిన చిట్టవరం ప్రముఖులచే పాలకొల్లు లో ఇంటి వద్ద సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన నాయకులు నాని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలిశెట్టి సత్తిబాబు, జనసేన నాయకులు గ్రంధి శ్రీనివాస్, చెన్నంశెట్టి నాగు, రేవు శ్రీనివాస్, పైడికొండల వెంకట గోపాలకృష్ణ, విస్సా బుజ్జి, పోలిశెట్టి బాబి, మద్దుల శ్రీనివాస్, అదే గ్రామానికి చెందిన విస్సా సత్తిరాజు తదితరులునాని దంపతులకు సన్మాన పత్రాలు అందజేసి, దుస్సాలు వా తో ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత నాని ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు ఘన సన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కథలు, ఆటలతో విద్యార్థుల్లో నైపుణ్యాల వికాసం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి




కథలు చెప్పడం, ఆటలు ఆడించడం ద్వారా విద్యార్థుల్లో ఊహాశక్తి, భాషా నైపుణ్యం, శారీరక–మానసిక ఉల్లాసం, నైతిక విలువలు పెంపొందుతాయని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు. ఆగిరిపల్లి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో సోమవారం ఏడవ రోజు భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం, కథల వినిపింపు, వినోదాత్మక ఆటలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు వార్తాపత్రికలు, పుస్తకాలు చదివి వాటి సారాంశాన్ని స్వయంగా చెప్పడం అలవాటు చేసుకుంటున్నారని ఆయన వివరించారు.

## టంగుటూరి జీవితం విద్యార్థులకు ఆదర్శం కావాలి




ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థిని విద్యార్థులకు యోగ టీచర్ దత్తి రేణుక ఎల్లమ్మ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం జీవిత చరిత్ర తెలియపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రకాశం 1872 లో వారి మేనమామ ఇంట జన్మించినారని, ప్రకాశం జిల్లాలోని టంగుటూరు ఆయన ఊరు,అదే ఆయన ఇంటి పేరు,బారిష్టర్ చదువుకున్నారన్నారు.అనేక స్వతంత్ర ఉద్యమాలలో పాల్గొన్నారు.ఎక్కడ అపజయం అన్నది ఎరుగరు ప్రకాశం అన్న పేరును సార్ధకం చేసుకున్నట్లు విద్యార్థులకు వివరించారు. టంగుటూరు ప్రకాశం ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పని చేశారని కొనియాడారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ కె. పూర్ణ కుమారి,వి.విజయలక్ష్మి పెండెం జగదీశ్వర్ రచించిన "ఉపాయం" అనే పుస్తకంలోని "నిజమైన స్నేహం–మేలు చేసిన మతిమరుపు" అనే కథలను విద్యార్థులచే చదివించడం,పుస్తక పఠనం చేయించడం జరిగినది. యోగా టీచర్ చేత యోగా గురించి విపులంగా వివరించి యోగ నేర్పించారు. ఈ కార్యక్రమములో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో పాల్గొనిన విద్యార్థిని, విద్యార్థులకు స్నాక్స్ అందించారు.

## జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

ప్రజా భూమి ప్రతినిధి–తిరుపతి



తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, అధికారులతో కలసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే ఆయా విభాగాల అధికారులు విధులు కేటాయించామని అందరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని జాతర విజయవంతం చేయాలని తెలిపారు. ఇంచార్జ్ కమిషనర్ వెంట డి.ఎస్.పి భక్తవత్సలం, ఈవో జయకుమార్ , మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ , డి.ఈ లు రాజు, శిల్పా, ఏసిపి పార్వతిప్రియ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# పాలకొల్లు లో ఘనంగా దర్శకరత్న దాసరి జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

తన సినిమాలతో సమాజంలోని రుగ్మతలను ఎండగట్టి గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా పాలకొల్లు ఘన కీర్తిని విశ్వావ్యాప్తం చేసిన ఘనత దర్శకరత్న దాసరి నారాయణరావు గారిదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. దాసరి 79 వ జన్మదినోత్సవం సందర్బంగా స్టానిక కెనాల్ రోడ్డులోని డాక్టర్ దాసరి కాంస్య విగ్రహానికి సోమవారం ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కథ,మాటలు,పాటలు రచయితగా, నటుడిగా, 150 చిత్రాలకు పైగా దర్శకత్వం వహించిన తొలి దర్శకునిగా రాజకీయ నాయకుడిగా, పత్రికా అధినేత గా, బహుముఖ ప్రజ్ఞ కనపరచిన డాక్టర్ దాసరి మనందరికీఆదర్శనీయుడన్నారు. ముఖ్యంగా పాలకొల్లులో కెనాల్ పై వంతెన, శ్మశాన వాటికలో స్నానఘాట్, అన్నింటికీ మించి దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా కళాశాల ఏర్పాటు ద్వారా జన్మభూమి రుణం తీర్చుకున్న మహనీయుడు దాసరి అని మంత్రి




వర్యులు నిమ్మల కొనియాడారు.నిర్వాహకులు వంగా నరసింహా రావు, యర్రంశెట్టి వెంకట రత్నం, మేడికొండ శ్రీనివాస్ చౌదరి లు డాక్టర్ దాసరి జయంతి వేడుకలు విచ్చేసిన,ప్రజా ప్రతినిదులకు, పత్రికా ప్రతినిధులకు దాసరి అభిమానులకు,పురప్రముఖులకుకృతజ్ఞతలు తెలియజేశారు.ఈ జయంతి వేడుకలులలో యూకేసి గవర్నర్ పెనుమాక రామ్మోహన్ జక్కంపూడి కుమార్, కటారి నాగేంద్ర,అడబాల వెంకట రమణ, , మండేల ఫణి, గుండుమోగుల వీరాస్వామి, చవాకుల నరేష్ బాబు,చుండూరీరంగయ్యనాయుడు , జి. వి.పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కపర్థి, కత్తుల రామ్మోహన్, తాళాబత్తుల వెంకటేశ్వర రావు,,కొల్లి కొండా ప్రసాద్,ఎస్ బి ఐ సుధీర్, పాల్గొన్నారు.

### గోపన్నపాలెంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి

# రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

భూ రికార్డుల స్వచ్ఛీకరణ అనంతరం రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. దెందులూరు మండలం గోపన్నపాలెంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి కలెక్టర్ రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రీ సర్వే అనంతరం రైతు పేరు, భూ విస్తీర్ణం , ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, తదితర వివరాలతో రాజముద్ర ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను సంబంధిత రైతుల వివరాలను ఈ–కేవైసి చేసిన అనంతరం రైతులకు అందజేస్తున్నామన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు తీసుకునే సమయంలో రైతులు



వారి వివరాలు సక్రమంగా పట్టాదార్ పాస్ పుస్తకంలో నమోదు అయ్యాయో.. లేదో క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలలో జాయింటు ఎల్పీఎంలు, భూవిస్తీర్ణంలో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే అవి పూర్తిగా సరిచేసి మాత్రమే రైతులకు అందించడం జరుగుతుందన్నారు. వివరాలలో ఏదైనా తేడాలు ఉంటె వెంటనే అధికారులకు పాస్ పుస్తకాన్ని తిరిగి ఇచ్చివేయాలన్నారు. అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేసి, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాన్ని రాజముద్రతో ముద్రించి అందించడం జరుగుతుందన్నారు. పాస్ పుస్తకాల పంపిణీ షెడ్యూల్‌పై గ్రామస్థాయిలో ముందస్తుగా వీఆర్ఏలు, గ్రామ సర్వే అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు సమాచారాన్ని అందించాలన్నారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాలు విషయంలో ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమన్నా రు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. మ్యుటే షన్ లను అనుసరించి వివరాలను, వివరాల లో మార్పుల నమోదుకు అందిన దరఖాస్తు లను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న వివరాలను మార్పులతో, రాజముద్రతో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు ముద్రణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, తహసీల్దార్ సుమతి, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, ప్రభృతులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన గిరి పుత్రులు

### పచ్చ పండు వలన కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి మండల అధ్యక్షుడు నాగు ఉపాధ్యక్షులు వెంకటరమణ

ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు

కుక్కునూరు మండలంలోని గణపవరం గ్రామంలోని వైసీపీ పార్టీకి చెందిన గిరిజన నాయకులు కార్యకర్తలు 40 కుటుంబాల వారు ఆదివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ 2014లో నూతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు నిర్వాసితులకు పరిహారం ఇచ్చారని తిరిగి 2019లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఎనిమిది గ్రామాల నిర్వాసితులకు పరిహారశీ ఇవ్వటం జరిగిందని కూటమి ప్రభుత్వంలోనే మా జీవితాలు బాగుపడతాయని నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మొలిశెట్టి నాగు ఉపాధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువచ్చిన సంస్కరణ వల్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈరోజు నుంచి పార్టీలో చేరిన 41 కుటుంబాల వారిని టిడిపి కుటుంబంగా భావించి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.



పార్టీలో చేరిన వారు మడకం చుక్కయ్య రమేష్ నంద నంద కన్నారావు జనని సోలా రాజు సోమ జోగ చిన్న జోగ రాకేష్ పద్మ నడిమా పెట్టి రాకేష్ ముఖేష్ బుజ్జి లక్ష్మీ గంగా అనిత బద్రు చుక్క తదితరులు ఉన్నారు

## మూడు రాష్ట్రాలలో బిజెపి ఘన విజయంతో సంబరాలు

### పాల్గొన్న జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి–రేణిగుంట

పశ్చిమబెంగాల్, అస్సాం, పాండిచ్చేరి మూడు రాష్ట్రాల లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో తిరుపతి జిల్లా రేణిగుంటలో నాయకులు కార్యకర్తలు సంబరాలు చేశారు. సంబరాలలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి కాయం హరినాధరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమీషా ఆధ్వర్యంలో బిజెపి మూడు రాష్ట్రాలలో ఘనవిజయం సాధించడం బిజెపి పార్టీకి దేశవ్యాప్తంగా ఉన్న బలం ఇంకోసారి రుజువైందని తెలియజేశారు. భారతదేశంలో బిజెపి పార్టీతోనే అభివృద్ధి, డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి జరుగుతుందని హిందువులు పూర్తిస్థాయిలో బిజెపి పార్టీకి మద్దతుగా ఉన్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే రాష్ట్రాలు అభివృద్ధి దశలో వృద్ధి చెందుతాయని. ప్రపంచంలోనే భారతదేశానికి అత్యంత విలువలు గుర్తింపు తెచ్చిన నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు.

# మహిళల భద్రత పోలీస్ ముఖ్య ఉద్దేశం

### డిఎస్పి. డి.శ్రావణ్ కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పి కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాలపై యువతే దేశ భద్రతకు వారధులు అని సి.ఆర్.రెడ్డి కళాశాలలో పోలీసు ల భారీ అవగాహన సదస్సు ను ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ నేతృ త్వంలో స్థానిక సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో ఎన్.సి.సి క్యాడెట్ లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ రూపొం దించిన శక్తి యాప్ యొక్క ప్రాధాన్యతను మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శక్తి టీమ్స్ వివరించారు.ఆపదలో ఉన్న పుడు ఒక్క బటన్ నొక్కితే పోలీసు సహా యం ఎలా అందు తుందో ప్రాక్టికల్ గా వివరించి, నేటి






డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను చర్చించారు. తెలియని లింక్ లను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత ఫోటోలు, వివరాలను సోషల్ మీడియాలో షేర్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండా లని సూచిం చారు. మోసపోతే వెంటనే 1930 కి ఫోన్ చేయా లని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, 2 టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వ రరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పె క్టర్ ఎం. సుబ్బారావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రావు, డి.టి.ఆర్.బి మరియు శక్తి టీమ్స్ ఎన్.సి.సి విభాగం నుండి క్యాంప్ కమాండెంట్ కల్నల్ అమిస్ పాండా, క్యాంప్ సూపరింటెండెంట్ ఎన్. కుండల, అడ్జటెంట్ శేఖర్ మల్లపెల్లి ప్రకాష్, 650 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో బీజేపీ విజయోత్సవ సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

స్తానిక గాంధీ బొమ్మల సెంటర్ బీజేపీ కార్యాలయం వద్ద పశ్చిమబెంగల్,అస్సాం,పుదుచేరి లలో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరిగాయి.పట్టణ అధ్యక్షులు కొల్లి కొండప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మందుగుండు సామాను కాల్చి



మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మోడీ పరిపా లన దక్షతకు ఈ ఫలితాలు నిదర్శనం అన్నారు.

అస్సాంలో హాట్రిక్ విజయం నమోదు చేశామని,పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ పాలనకు చరమ గీతం పాడి బీజేపీ పాలన ప్రారం భం అయిందన్నారు.ఈ కార్యక్రమం లో ఉన్నమట్ల కబర్ధి,రావూరి సుధ,జక్కంపూడి కుమార్,చెరుకూరి శ్రీనివాస్,మల్లవోలు సురేష్, బోడా కనకరాజు,యర్రంశెట్టి పద్మారావుగవర పవన్ నాయుడు,,నాలం బాబీ,వేరుకొండ దుర్గాప్రసాద్,కోరాడా సూరిబాబు,కొణిజేటి గుప్త,చందని లక్ష్మీనారాయణ,,దూడే హరనాధ్, కాండురి రవి,కడశారపు అప్పన్న,సలాది రామచంద్రరావు,బొక్క నరసింహమూర్తి, బెల్లంకొండ నరసింహారావు,దంతులూరి నాగేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

# సాధికారతే మహిళల ఆర్ధిక సాధికారత లక్ష్యం

- మంత్రి నిమ్మల.
- వివోఏలకు 5G ఫోన్లు పంపిణీ.
- డ్వాక్రా మహిళలకు ఎగ్ కార్ట్ లను అందజేత.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

మహిళల ఆర్థిక సాధికారత దిశగా పనిచేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో డ్వాక్రా సంఘాల వివోఏలకు 5G స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న వివోఏల పనితీరును మరింత మెరుగుపరచి ప్రజలకు విస్తృత సేవలు అందేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 28,500 స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుని డ్వాక్రా మహిళలకు రూ.50 వేల విలువ గల ఎగ్ కార్టులను ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. అధిక పోషక విలువలు గల కోడిగుడ్ల ఆహారమును ఎక్కువగా తినాలనే ఉద్దేశంతోనే నేషనల్ ఎగ్ కోఆర్డినేటర్ కమిటీ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. డ్వాక్రాలోని ఎస్సీ వర్గాలకు రూ.50 వేల



సబ్సిడీతో రూ.1 లక్ష రుణాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇక 2016లోనూ, ప్రస్తుతం చంద్రబాబు హయాంలోనూ వివోఏలకు స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరుగుతోందని మంత్రి తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలనలో వివోఏల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి. ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏపీఎం లు ఎస్వి ఆచార్యులు, పి సతీష్, సుభాషిని, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ధి, యర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, బోనం నాని, పాముల రజనీ కుమార్ ,మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పీతల శ్రీనివాస్, కలిదండి రామచంద్ర రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, అంగర చిన్న, ధనాని సూర్యప్రకాష్, పొట్నూరి శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ, బిట్ట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం



- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు రూరల్ మండలం సమిశ్రగూడెంలో 54 మంది లబ్ధిదారులకు రూ.26.40 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీలు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- 22 నెలల్లో 835 మందికి రూ.5.93 కోట్ల లబ్ధి చేకూర్చామని వెల్లడి..సేవా పథంలో ఇదొక మైలురాయిగా అభివర్ణించిన మంత్రి దుర్గేష్

**ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు**

నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండలం సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 26,40,993 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ వోసీ పత్రాలను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎవరైతే అనారోగ్యం బారిన పడి ఇబ్బందులు పడుతున్నారో వారికి బాసటగా నిలుస్తున్నామని ఈ క్రమంలో గత 22 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో మొత్తం 835 మందికి రూ. 5,93,06,431 ఆర్థిక లబ్ధి చేకూర్చామని, ఇదొక గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు. నేడు పంపిణీ చేసిన వాటిలో 52 మందికి రూ.23,17,390 విలువైన చెక్కులు, ఇద్దరికి రూ.3,23,603 విలువైన ఎల్ వోసీ పత్రాలు ఉన్నాయని వివరించారు. ప్రతి 15 రోజులకోసారి లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో అమలు చేస్తోందని మంత్రి దుర్గేష్ తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. మంత్రి దుర్గేష్ అందించిన చెక్కులతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని వెల్లడించారు.

# పీజిఆర్ఎస్‌కు 435 అర్జీలు : కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**ప్రజాభూమి – కాకినాడ**



పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను వేగంగా, లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా..నిర్ణీత గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగాయి. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ.త్రినాథ్, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి నిర్వహించి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 435 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలను వేగంగా అందించాలన్నారు. లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచే లక్ష్యంతో ప్రతి అర్జీని తప్పనిసరిగా గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అర్జీలు పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు.

**రెవెన్యూ క్లినిక్‌కు 19 అర్జీలు..**

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, ఎన్.శ్రీధర్ కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 19 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు పాల్గొన్నారు.

### భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌కు జన్మదిన శుభాకాంక్షలు : మంత్రి కందుల దుర్గేష్




**ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు**

సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి అత్యున్నత పదవి ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించి ఆ పదవికే వన్నె తెచ్చిన ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ కు మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తిదాయకమని, సుదీర్ఘ రాజకీయ అనుభవంతో, ప్రజల పట్ల అంకితభావంతో ఆయన చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు. భగవంతుడు ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌కి పరిపూర్ణ ఆయురారోగ్యాలను, సుఖ శాంతులను ప్రసాదించాలని, ఆయన నాయకత్వంలో దేశం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి కాంక్షించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి - కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

**ఘనంగా ది కొత్తపేట నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రమాణ స్వీకారం**

**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**



జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి, సహకారం అందిస్తానని, ఐక్యంగా ముందుకు సాగాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో సోమవారం ది కొత్తపేట నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. రావులపాలెం తహాశీల్దార్ బి.ఎం. ముక్తేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా దారపురెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా రాయుడు జయదేవ్, కార్యదర్శిగా వరసాల శీను, కోశాధికారిగా దాసరి సత్తిబాబు, సంయుక్త కార్యదర్శిగా నామాడి శివాజీ, గౌరవ అధ్యక్షుడిగా దారపురెడ్డి సాయి మెహర్, గౌరవ సలహాదారునిగా దత్తు బండి, కార్యవర్గ సభ్యులుగా సి.హెచ్. రవి సత్య ప్రదీప్, ఐ. విక్రమరావు, బొరుసు సాయి, జి.వి.రాజు, కె.ఆనంద్ తదితరులతో ఎమ్మెల్యే సత్యానందరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అసోసియేషన్ లోగో ఆవిష్కరించారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఒక సంఘంగా ఏర్పడడం అభినందనీయమన్నారు. ఐక్యంగా ముందుకు సాగాలని సంఘ భవన నిర్మాణానికి, అలాగే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ నిర్మాణం చేసి ఒక జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ మాట్లాడుతూ జర్నలిజం విలువలను కాపాడుతూ అసోసియేషన్ ముందుకు సాగాలని కోరారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి మాట్లాడుతూ తాను పాత్రికేయ వృత్తిలో పనిచేసానని, జర్నలిస్టుల కష్టాలు, సమస్యలు తనకు తెలుసని అన్నారు. ప్రతి జర్నలిస్ట్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. అసోసియేషన్ గా ఏర్పడిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సంఘ భవనం నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, రావులపాలెం టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్.కుమార్, గ్రామ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్, నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, టీడీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కాసా విజయసాగర్, పల్లి కుమార్ రాజా( ఏసు), పెచ్చెట్టి చిన్నారావు, కోట వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, అత్తిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ నేత సిద్ధంశెట్టి కృష్ణ మృతి



**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**

తాళ్లపూడి మండలంలో సీనియర్ నేతగా అజాతశత్రువుగా పేరుపొందిన వైసీపీ నేత మాజీ ఎంపీటీసీ సిద్ధంశెట్టి కృష్ణ సోమవారం మృతి చెందారు. రెండు రోజులక్రితం గుండె పోటు రావడంతో వైద్య చికిత్సకోసం ఆయనను రాజమండ్రి తీసుకువెళ్లారు.పరిస్థితి విషమించడంతో ఆయన మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం యువజన కాంగ్రెస్ నేతగా మాజీ ఎమ్మెల్యే జి యస్. రావు అనుచరుడిగా రాజకీయాలలోకి ప్రవేశించిన సిద్ధంశెట్టి కృష్ణ వివాద రహితునిగా , సౌమ్య సౌమ్యునిగా పేరుపొందారు. పదవులను ఆశించకుండా ఎంతోమందికి ప్రభుత్వ పథకాల మంజూరు చేయించడంలో కృషిచేసి ప్రజాభిమానాన్ని పొందారు.అనేకమంది నాయకుల విజయాల్లో సలహాదారునిగా పనిచేసారు. సిద్ధంశెట్టి కృష్ణ మృతి వార్త తెలియగానే అనేకమంది నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేసారు.

## తాళ్లపూడి మండలంలో జలధార.. జలహారతి పనులకు వేగం

**ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**



**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**

భూగర్భ జలాలను పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న జలధార, జలహారతి పథకం కింద తాళ్లపూడి మండలంలో పనులకు ఊపందింది. మండలంలోని 9 గ్రామాలలో మొత్తం 49 పనులను గుర్తించగా, అన్నీ ఉపాధి హామీ పథకం కింద చేపట్టినట్లు ఎంపీడీఓ ఎస్. వేణుగోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల్లో 14 పనులకు పరిపాలనా ఆమోదం లభించగా, ఫీడర్ చానళ్లు, ఫీల్డ్ చానళ్లు, చెరువుల పూడికతీత పనులు ఉన్నాయి. వాటిలో 1 చెరువు, 13 ఫీడర్ మరియు ఫీల్డ్ చానల్ పనులు ఉన్నాయి. ప్రస్తుతం 7 కాలువల పనులు కొనసాగుతుండగా, మరో చెరువు పనిని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. జలధార--జలహారతి కార్యక్రమంలో భాగంగా గజ్జరం గ్రామంలో 1 ఫీడర్ కాలువ, పోచవరం గ్రామంలో 2 ఫీడర్ కాలువలు, అన్నదేవరపేటలో 2 ఫీడర్ చానళ్లు, పెద్దేవంలో 2 ఫీడర్ చానల్ పనులు కొనసాగుతున్నాయి. మండలంలోని 9 గ్రామ పంచాయతీలలో సుమారు 202 మంది ఉపాధి శ్రామికులు ఈ పనుల్లో పాల్గొంటూ భూగర్భ జలాల పెంపుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ చైతన్య, ఏపీఓ సీహెచ్ రమాదేవి, ఉపాధి హామీ ఫీల్డ్ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాటర్ యూజర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

మంగళవారం 5, మే 2026


### విభిన్న ప్రతిభావంతులకు రూ.6.15 లక్షలు విలువైన ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్లు ఉచితంగా అందజేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**ప్రజాభూమి – కాకినాడ**



సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు రూ.6.15 లక్షల విలువైన ల్యాప్ టాప్‌లు, మొబైల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్.. విభిన్న ప్రతిభావంతులు వయావృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఏవై.శ్రీనివాసుతో కలిసి ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ, ఆపైన చదువుతున్న దివ్యాంగులకు, రూ.45 వేల విలువైన ల్యాప్ టాప్, పదో తరగతి ఆ పైన చదువుతున్న బధిరులకు రూ.15 వేల విలువైన మొబైల్ ఫోన్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని 11 మందికి ల్యాప్ టాపులు, 08కి మొబైల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.6.15 లక్షల విలువైన ల్యాప్ టాపులు, మొబైల్ ఫోన్లు ఉచితంగా విద్యార్థులకు అందించిందన్నారు. దివ్యాంగ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి. తిప్పేనాయక్, విభిన్న ప్రతిభావంతులు వయావృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ ఉండ్రాజుపు రాజు, వివిధ శాఖల అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా బీజేపీ విజయోత్సవ సంబరాలు



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా కొత్తపేటలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోటిపల్లి దామోదర్ ఆధ్వర్యంలో బోడిపాలెం వంతెన సెంటర్ నుంచి మారుతి సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో బీజేపీ విజయాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో చారిత్రాత్మక ఫలితం సాధించిందని తెలిపారు. దేశ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంపై విశ్వాసం ఉంచి బీజేపీ, ఎన్డీయే కూటమికి మద్దతుగా నిలిచారని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన రాష్ట్ర ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావులపాలెం మండలంలో బీసీ కమిషన్ చైర్మన్ రివ్యూ సమావేశం

**యుఎఫ్ఎస్ సర్వేపై సంతృప్తి**




**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలంలో సోమవారం బీసీ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (ఐఏఎస్ రిటైర్డ్) ఆధ్వర్యంలో ముఖ్యమైన రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యుఎఫ్ఎస్ సర్వే పురోగతి, అలాగే బీసీ రిజర్వేషన్ల అమలు విధానం పై సమగ్రంగా సమీక్షించారు. సమావేశం అనంతరం చైర్మన్ స్వయంగా ఫీల్డ్ స్థాయిలో యుఎఫ్ఎస్ సర్వే తనిఖీలు నిర్వహించి, పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నైదియా దేవి, కొత్తపేట ఆర్డీవో మమ్మి, డీఎస్‌డబ్ల్యూఎస్ విజయలక్ష్మి, డీఎల్డీఓ రాజేశ్వరరావు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంఆర్ఓ ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని చైర్మన్ సూచించారు.

## పుష్పవనంలో పరవశించిన రత్నగిరి వాసుడు.. వైభవంగా ముగిసిన అన్నవరం కల్యాణోత్సవాలు

- భక్తి పారవశ్యంలో మునిగితేలిన భక్తజనం
- సుగంధభరిత పుష్పాల మధ్య మెరిసిన సత్యదేవుడు



**ప్రజాభూమి – ప్రత్తిపాడు**

నమో సత్యనారాయణ.. నమో రత్నగిరి నివాస.. అన్న నామస్మరణతో రత్నగిరి కొండ మారుమోగిపోయింది. కాకినాడ జిల్లాలోని పుణ్యక్షేత్రం అన్నవరంలో గత వారం రోజులుగా కన్నుల పండువగా సాగుతున్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కల్యాణ మహోత్సవాలు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి. లోక కల్యాణార్థం జరిగిన ఈ వేడుకలకు 'పుష్పయాగం' తో ముగింపు పలకడంతో, రత్నగిరి క్షేత్రం ఒక ఆధ్యాత్మిక పుష్పవనాన్ని తలపించింది.

**పుష్పవృష్టిలో దివ్య సుందర మూర్తులు**

ఆదివారం సాయంత్రం 6 గంటలకు నిత్య కల్యాణ మండపంలో ప్రారంభమైన పుష్పయాగం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. స్వామివారు మరియు అమ్మవార్ల ఉత్సవ మూర్తులను దేశ విదేశాలకు చెందిన అరుదైన, సుగంధభరిత పుష్పాలతో అర్చకులు అభిషేకించారు. రంగురంగుల పూల మాలల మధ్య సత్యదేవుని దివ్య మంగళ స్వరూపం భక్తులకు సాక్షాత్కరించింది. వేద పండితుల ఘనమైన మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల హోరు, ధూప దీప నైవేద్యాల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ క్రతువును నిర్వహించారు.

**ఆధ్యాత్మిక సాగరంలో భక్తకోటి**

రత్నగిరి రాజధానిగా కొలువుదీరిన ఆ ప్రత్యక్ష దైవం, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ సత్యదేవుని కల్యాణ వేడుకలను వీక్షించేం దుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా భక్తి గీతాలతో, అగరుబత్తుల పరిమళంతో నిండిపోయి, ప్రతి భక్తుని హృదయం ఆధ్యాత్మికతతో పరవశించిపోయింది. వారం రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతుల య్యారు.

**విజయవంతం చేసిన యంత్రాంగం**

ఈ ముగింపు వేడుకలను దేవస్థానం కార్య నిర్వహణాధికారి (జూ) ఎస్.ఎస్. సూర్య చక్రధర రావు, దేవస్థానం ఛైర్మన్ ఐ.వి. రోహిత్ స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు మరియు అర్చక బృందం విశేష కృషి చేశారు. "సత్యదేవుని కృపతో, సంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవాలను అత్యంత విజయవంతంగా పూర్తి చేయడం మా భాగ్యం" అని అధికారులు ఈ సందర్భంగా తమ భక్తిని చాటుకున్నారు. ఈ వేడుకల విజయవంతానికి తోడ్పడిన సిబ్బందికి, భక్తులకు, పోలీసు యంత్రాంగానికి దేవస్థానం కృతజ్ఞతలు తెలిపింది.

# కమర్షియల్ గ్యాస్ పై పెంచిన ధరను వెంటనే తగ్గించండి

### సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

ప్రజాభూమి, పుట్లూరు.




పుట్లూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వ ర్యంలో మోడీ ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ పై పెంచిన ధరను వెంటనే తగ్గించాలని సిలిండర్ మోస్తూ బస్టాండ్ సర్కిల్లో ర్యాలీ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా మండలకార్యదర్శిఐ,పెద్దయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారి బినామీను సంతోషపరుస్తూ, వారికి అనుకూలంగా నిర్ణయాలు, దేశ సంపద, ప్రకృతి వనరులు, ఓడరేవులు, అడవులు, విమానాశ్రయాలు ఇలా అందిన కాటికి అంబానీ, ఆదానికి దోచిపెడుతూ, సామాన్య ప్రజలనుంచి జీఎస్టీ, పేరుతో అలాగే ప్రతి నిత్యవసర వస్తువులపై రేట్లు పెంచుతున్నాడు. కమర్షియల్,19,కేజీ, గ్యాస్ ఈ సంవత్సరంలోనే మార్చి ఒకటో తారీఖున 114.50,రూ " ఏప్రిల్ ఒకటో తారీఖున 195.50,రూ " మే ఒకటో తారీఖున ఏకంగా 993,రూ ఇలామూడుసార్లు పెంచడంతో ఒక కమర్షియల్ గ్యాస్ సిలిండర్ 19 కేజీలు 3200 పెంచితే, చిన్న చిన్న హోటల్స్ నడిపేకి సాధ్యం కాదు. సామాన్యుడు బయటికి వెళ్లినప్పుడు ఒక టీ తాగాలని కూడా సాధ్యమయ్యే పరిస్థితి లేదు. అలాగే ఉపాధి కూలీలకు వేతనాలు తగ్గిస్తూ, ఎంతోమంది వ్యవసాయ కూలీలకు కూడు పెట్టే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తూ కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ సామాన్యులు నిత్యం వాడే వంట గ్యాస్ పై రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసం. కావున మోడీ ప్రభుత్వం పెంచిన కమర్షియల్ గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని మోడీ ప్రభుత్వం సిపిఐ పార్టీ ద్వారా మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ గ్యాస్ సిలిండర్ మోస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి, బాలు, చేతి వృత్తిదారుల సమైక్య మండల అధ్యక్షులు, ఓబుళపతి, డిఎస్పిహెచ్ మం" అధ్యక్షులు డి, పెద్దన్న,ఏఐవైఎఫ్ మం" అధ్యక్షులు ఎ,వెంకట శివ,నడిపి నారాయణ, రాజు, నారాయణ, దేవరాజు, సంతప్ప గారి నారాయణ, రాఘవేంద్ర, ఓబుళపతి, రామంజి, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని సత్కరించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, పుట్లూరు.



యల్లనూరు మండలం లింగారెడ్డి పల్లె గ్రామ నివాసి అయిన శివ రంగ నాయకులు, హేమలత కుమారుడు రామ్ తేజ పుట్లూరు మండలం లోని స్థానిక బిసి సంక్షేమ హాస్టల్ లో ఉంటూ మోడల్ స్కూల్ నందు విద్యనభ్యసించి ఈ మధ్య విడుదల అయిన ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 562 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో సంక్షేమ హాస్టల్ తరపున 2 వ స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు , జిల్లా కలెక్టర్ విద్యార్థిని శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం మరియు మెమెంటో అందజేశారని, ఆ హాస్టల్ వార్డెన్ శివారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు

ప్రజాభూమి, పుట్లూరు




భారతీయ జనతా పార్టీ,శింగనమల నియోజకవర్గం పరిధిలోని నాయకులు బీజేపీ పార్టీ అస్సాం, పాండిచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో విజయాలు సాధించిన సందర్భంగా శింగనమల నియోజకవర్గ మాజీ కో–కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ కార్యకర్తలు, నాయకులు, సీనియర్లు పాల్గొన్నారు. ఈ విజయాలు దేశంలో బీజేపీ పట్ల ప్రజల నమ్మకాన్ని, మోదీ ప్రభుత్వ విధానాలను సూచిస్తాయని, పార్టీ మరింత బలంగా అభివృద్ధి చెందుతుందని కుందూ శ్రీనివాసుల రెడ్డి అభిప్రాయపడ్డారు. "ఈ ఫలితాలు ప్రజాస్వామ్యంలో అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చే బీజేపీనే ప్రజలు కోరుకుంటున్నారని నిరూపించాయి. మేమంతా ఆనందంగా ఈ విజయాలను జరుపుకుంటున్నాం" అని ఆయన అన్నారు.

**రాష్ట్రాల వారీగా బీజేపీ సీట్లు :** రాష్ట్రం మొత్తం స్థానాలు పశ్చిమ బెంగాల్ 294 గానూ 171 నుంచి 190 పైన బీజేపీ గెలవబోతుండడము అస్సాం 126 సీట్లలో 95 పైన సీట్లలో గెలవ బోతుండడము, బీజేపీ నేతృత్వంలోని ఎన్.డి.ఏ. కూటమి మూడింట రెండు వంతుల మార్కును దాటేసింది, వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోనుంది. పాండిచ్చేరి 33 సీట్లలో బీజేపీ నేతృత్వంలోని ఎన్.డి.ఏ. కూటమి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోనుంది, ఈ విజయాలు జాతీయ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్,శ్రీనాథ్ యాదవ్ , తిరునగరి అంజనేయ స్వామి,విష్ణు వర్ధన్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,ఉత్తం రెడ్డి,వేమయ్య మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# టిప్పు సుల్తాన్ స్ఫూర్తితో యువకుల రక్తదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



టిప్పు సుల్తాన్ షహీద్ వర్ధంతిని సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. హిందూ, ముస్లింలు సంయుక్తంగా అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ అధ్యక్షతన రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఉమర్ ఫరూఖ్ ఖాన్ మాట్లాడుతూ, భారత మాతృభూమి కోసం అసువులు బాసిన బ్రిటిష్ బానిస దాస్యశృంఖలాలను తెంచడానికి టిప్పు సుల్తాన్ వీర మరణం పొందారని తెలిపారు. కుల మతాలకు అతీతంగా దళితులు, అణగారిన వర్గాలకు సైన్యంలో స్థానం కల్పించి దళితమహిళలపై జరిగిన అత్యాచారాలు, దురాచారాలను నిర్మూలన చేశారని కొనియాడారు. టిప్పు సుల్తాన్ శృంగేరి శారదా మాత పీఠాన్ని రక్షించాడని, బ్రిటిష్ వారితో పోరాడుతూ వందేళ్లు నక్కలా బతికడం కన్నా ఒక్క రోజు సింహంలా బతకాలని వీరమరణం పొందారన్నారు. ఉమర్ ఫారూఖ్ ఖాన్, మిత్ర బృందం ఇప్పటి వరకు 25వేల మంది బాధితుల శస్త్ర చికిత్సలు, ప్రసవాలు, తలసీమియా చిన్నారులు, రక్తహీనత, అత్యవసర సమయాల్లో దాతల ద్వారా రక్తదానం చేయించి రక్తం అందించారని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు విడనాడి యువతీయువకులు 18 సంవత్సరాల వయసునుండి 65 సంవత్సరాల ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాజీ అబ్దుల్ మాలిక్, మౌలానా షాబుద్దీన్, నాయకులు హనుమంతు, బాలాజీ మనోహర్, షేక్ షబ్బీర్, డైమెండ్ బాబా, జనసేన శివ, పల్వీశీదర్ సింగ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

### భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా రథోత్సవం నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీ నుంచి మే 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వహిం చాలన్నారు. ఈనెల 5వ తేదీన నిర్వహించే సూర్యప్రభ వాహనోత్సవం, 6వ తేదీన నిర్వహించే మడుగుతేరు (రథోత్సవం) మరియు ఆ మరుసటి రోజు తదితర కార్యక్రమాల సందర్భంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన రథోత్సవం సందర్భంగా భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని, రథోత్సవం మరుసటి రోజు కూడా ఎటువంటి సమస్యలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చోట బ్యారీకేడ్ల ఏర్పాటు, క్యూలైన్లలో నిలుచున్న వారికి త్రాగునీటి సరఫరా చేయడం, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం, శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ వారి సూచనలతో ఎంట్రీలకు పలు ఎగ్జిట్ లను ఏర్పాటు చేయాలని, అవసరమైన రోప్ పార్టీలను, బందోబస్తును పకడ్బందీగా పోలీస్ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ ఎం ఆర్టీసీ వారు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. గుంతకల్లు ఆర్డీఓ ముందుగా వెళ్లి సూర్య ప్రభ వాహనోత్సవం, రథోత్సవం ఏర్పాట్లను రెండు రోజులపాటు పరిశీలించి అన్ని ఏర్పాట్లను సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. దేవాదాయ శాఖ, ఏపీఎస్పీడీసీఎల్, ఆర్డబ్ల్యూఎస్, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్ ఎం ఆర్టీసీ సమన్వయంతో పనిచేసి లోటుపాట్లు లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి, పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి రమేష్ బాబు, ఉరవకొండ తహసీల్దార్, ఎంపిడిఓ రవి, సిఐ మహానంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి పథకాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

### రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పయ్యావుల కేశవ్..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



వేసవి నేపథ్యంలో జిల్లాలో త్రాగునీటి పథకాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కేశవ్ ఆదేశించారు. సోమవారం ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులతో మంత్రి పయ్యావుల కేశవ్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ బోర్డు మరియు శ్రీరామరెడ్డి త్రాగునీటి పథకంకు సంబంధించిన బిల్లులు, వర్కర్ల సమస్యలు, జీత భత్యాలు, ఆర్డబ్ల్యూఎస్ కింద సిపిడబ్ల్యు పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో జిల్లాలో ఎలాంటి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శ్రీ సత్యసాయి వాటర్ బోర్డు మరియు శ్రీరామరెడ్డి త్రాగునీటి పథకం, సిపిడబ్ల్యు పథకాలకి సంబంధించిన బిల్లులు, జీత భత్యాల చెల్లింపు చేపట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపు చేసి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్య వచ్చినా యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### -మీడియా రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి
### -ధర్నాలో డిమాండ్ చేసిన పాత్రికేయులు


ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, జర్నలి స్టులపై దాడులకు పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేయాలని, మీడియా రక్షణకు ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని హిందూపురం పాత్రికేయులు డిమాండ్ చేశారు. అనంతపురంలో రిపోర్టర్ లక్ష్మీనా రాయణపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పత్రికా స్వేచ్ఛను కాపాడాలి, మీడియాపై దాడులు ఆపాలి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అంటూ నినాదాలు చేశారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మహేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో జరిగిన హత్యా ఘటనను మరవకముందే మరోసారి దళిత జర్నలిస్టుపై శ్రీ గీతం కళాశాల యాజమాన్యం దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ఉన్న చట్టాలు అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. వెంటనే ప్రభుత్వం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేసి జర్నలిస్టుల రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం అక్షర కార్మికులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని సన్మానించిన మున్సిపల్ కమిషనర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సద్గురు యోగి నారాయణ సేవా సమితి ప్రతినిధి రవిశంకర్ కుమార్తె రుచిత పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించడం పట్ల మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సోమవారం సన్మానించారు. నిత్య అన్న సంతర్పణ కార్యక్రమానికి హాజరైన ము న్సిపల్ కమిషనర్ మల్లికార్జున 600 మార్కులకు గాను 596 మార్కులు సాధిం చి హిందూపురం పట్టణ టాపర్‌గా నిలిచి న రుచితను అభినందించారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి మోహన్, వెంకటరామప్ప, రామకృష్ణ, వెంకట్రాముడు, గొల్లన్న, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు మెంబర్ల నియామకం

ప్రజాభూమి,పులివెందుల




రాష్ట్ర ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ (ఏపీ ఎస్ యు ఏ) కు నూతనంగా నియమించిన ఇద్దరు సభ్యుల బాధ్యతల స్వీకార మహోత్సవం సోమ వారం ఘనంగా నిర్వహించారు. అకాడ మీ చైర్మన్ ఫరూఖ్ షిబ్లీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఖాదర్ ఖాన్ (మదనపల్లి) – వైస్ చైర్మన్‌గా.మహబూబ్ బాషా (పులివెందుల) – బోర్డు మెంబర్‌గా ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించి సంతకాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మా పై నమ్మకంతో ఈ పదవినిచ్చినందుకు ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి లోకేష్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞత లు తెలియజేస్తున్నామన్నారు. మాకు ఇచ్చిన పదవిని వమ్ము చేయకుండా ముస్లిం సోదరులకు అండదండలుగా నిలుస్తామన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధికి బాటలు

### -విద్యార్థుల పుస్తకాల పంపిణీలో సీఐ జనార్దన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యతోనే సన్మార్గం వైపు మార్పు వస్తుందని తద్వారా సమాజాభివృద్ధికి బాటలు వేయవచ్చని హిందూపురం రూరల్ సీఐ కె.జనార్దన్ పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలోని త్యాగరాజ నగర్ మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొన సాగుతున్న ఉచిత వేసవిబడి విద్యార్థులకు సోమవారం అచ్చుపుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ కె.జనార్ధన్ విజయవాడ రవిపబ్లికేషన్ అధినేత మక్కెర ఆంజనేయరావు అందించిన దాదాపుగా రూ.50 వేలు విలువగల అచ్చు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ, రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నిర్వాహకులు నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవిబడి విద్యార్థులు అచ్చుపుస్తకాలను వేసవి సెలవుల్లో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 28 ఏళ్లుగా మార్గదర్శివిద్యానికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కె. సాయికళ, ప్రధాన కార్యదర్శి మాళప్ప పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.మాళప్ప, కె.సాయికళ, యోగ టీచర్లు బైరాపురం శ్రీనివాసరెడ్డి, సుబ్రమణ్యం,కుమారి, మమత, సిరి, సమీరా విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం, కే వి బి పురం నందు బుధవారం జాబ్ మేళా నిర్వహించబడును.

ప్రజా భూమి ప్రతినిధి కే వి బి పురం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లి06-05-2026 తేదీన అనగా ఈ బుధవారం నాడు ఉదయం 8 గంటల నుంచి ఎంపీడీవో ఆఫీస్ , కే వి బి పురం , తిరుపతి జిల్లా నందు జాబ్ మేళా నిర్వహించబడును. ఇందులో భాగంగా కే వి బి పురం మండలం మరియు సత్యవేడు నియోజకవర్గంలో చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం ఈఎంసి క్లస్టర్,శ్రీ సిటీ , తిరుపతి, మరియు చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. ఇందులో భాగంగా జిల్లా లోని ఐదవ తరగతి పైన లేదా పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా కు అర్హులు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను.మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు అని మాలతి, ఎంపీడీవో , కే వి బి పురం మండలం మరియు ఆర్ లోకనాథం గారు, జిల్లా నైపుణ్యా అభివృద్ధి సంస్థ అధికారి, తిరుపతి జిల్లా సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 05-05-2026. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు. ఇతర వివరములు కొరకు సంప్రదించండి:9440374535, 9988853335.(కాల్ సెంటర్). జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో బిల్డ్ యువర్ రెస్యూమ్ పైన క్లిక్ చేసి ఆధార్ ఓటిపి తో రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు సిటిజెన్ లాగిన్ ద్వారా మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి ప్రస్తుతం జరిగే జాబ్ మేళా పైన క్లిక్ చేసి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెను.

# పార్ట్ టైం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### -ఎమ్మెల్సీకి పార్ట్ టైం ఉద్యోగులు వినతి

ప్రజాభూమి,పులివెందుల



సాంఘిక సంక్షేమ శాఖ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లోని పార్ట్ టైం ఉపాధ్యాయు లు అమర్నాథ్ రెడ్డి, నాగేంద్ర, ఆదినారాయణ రెడ్డి, ప్రవీణ్ కుమార్, లు సోమవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆయన నివాసంలో కలసి వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకుఉద్యోగ భద్రత కల్పిం చాలని, ప్రభుత్వము నుండిసకాలంలో జీతాలు ఇప్పించాలని, జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు వివరించారు. అకాడ మిక్ ఇయర్ మొదలవ్వగానే రెన్యువల్ చేయించా లని ఆయనను కోరినట్లు వారు తెలిపారు. ఇందుకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి స్పందిస్తూ మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు తిరుపాల్, ఉత్తయ్య, లక్ష్మి, గిరిజా కుమారి,కుర్షద్, సుబ్బారెడ్డి, బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి ఇద్దరు పిల్లలు మృతి

ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం.



తిరుపతి జిల్లా నాగలాపురం మండలంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. వేసవి సెలవుల కోసం బంధువుల ఇంటికి వచ్చిన ఇద్దరు పిల్లలు ఇంటికి వచ్చిన బావిలో పడి ఇద్దరు పిల్లలు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.... పుత్తూరు కు చెందిన మునేంద్ర కుమారుడు హర్షవర్ధన్ (12) వత్సరాలు), తమిళనాడు రాష్ట్రం అరక్కోణం తాలూకా తక్కోలం కు చెందిన పురుషోత్తం, కుమారుడు పి. చరణ్ (10 సంవత్సరాలు) వేసవి సెలవుల సందర్భంగా రెండు రోజుల క్రితం నాగలాపురం రాజీవ్ నగర్ కాలనీలో నివసిస్తున్న తమ పెద్దమ్మ సుభాషిణి ఇంటికి వచ్చారు.ఈ రోజు మధ్యాహ్నం సుభాషిణి కుమారుడు ఆదికేశవులు పొలం పనులు చేసుకుంటున్న తన తండ్రి బాలాజీ కి భోజనం అందించడానికి పొలాల్లోకి వెళుతుండగా పిల్లలు ఇద్దరూ అతనితో పాటు వెళ్లారు. ఈ క్రమంలో పొలం వద్ద ఇద్దరు పిల్లలు ఆడుకుంటూ సమీపంలోని భావి వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు పిల్లలు ఇద్దరు కాలుజారి బావిలో పడ్డారు. గుర్తించిన సుభాషిని కుమారుడు ఆది కేశవులు వారిని కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. దీంతో ఇద్దరూ బావిలో మునిగి మృతి చెందారు.. దీంతో పోలీసులకు సమాచారాన్ని అందించడంతో ఎస్ఐ సునీల్ సిబ్బందితో సంఘటన స్థలం చేరుకుని పిల్లల మృతదేహాలను వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తిరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారుల మృతితో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించండి

## వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి అన్నారు.ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించే దిశగా పులివెందుల వ్యవసాయ డివిజన్ లోని ఐదు మండలాలలో సోమవారం మంగళవారం రెండు రోజులపాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిరోజు పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో సాగుచేసిన వివిధ రకాల పంటలను పిఎండిఎస్ విధానం ద్వారా సాగుచేసిన పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్,మండ ల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డిలు పరిశీలించా రు. ఖరీఫ్ సీజన్ మొదలయ్యే ముందస్తుగా ప్రకృతి వ్యవసాయం ద్వారా అరటి ,బత్తాయి మరియు వివిధ పంటలలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులను చైతన్య పరిచే దిశగా సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల ద్వారా విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల లో ముఖ్యముగా ద్రవ జీవామృతం,ఘన జీవామృ తము, పిఎండిఎస్ అదేవిధంగా 5 అంతస్తుల నమూనా ,అదేవిధంగా ఫ్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ పద్ధతిలో నవధాన్యాలను విత్తన గుళికలుగా చేసి ఖాళీ భూమిలో విత్తనం చల్లడం ద్వారా నిస్సారం గా తయారైన భూములను సారవంతంగా తయా రు చేసే విధానానికి రైతులలో అవగాహన కల్పిస్తూ రానున్న కాలంలో ప్రకృతి వ్యవసాయమే శరణ్యమ ని ఈ విధానం ద్వారా రైతులకు అధిక దిగుబడి సాధించే ఆచరణ పద్ధతులను రైతులకు తెలియ జేసి ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు ప్రోత్సహించాలని సిబ్బందిని ఉద్దేశించి సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి సూచించా రు ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, రైతు సేవ కేంద్రాల సిబ్బంది ,ప్రకృతి వ్యవసా య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో కాంగ్రెస్నేతృత్వంలోని యూడీఎఫ్ విజయంపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం

## వర్షాలు ఈదురుగాలులతో నష్టపోయిన పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల లింగాల మండలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి





ప్రజా భూమి, కడప సిటీ :

సోమవారం కడప డీసీసీ కార లయంలో ఎన్.డి. విజయ జ్యోతి మీడియాప్రతినిధులతో మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తుది లెక్కిం పులో కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనేతృత్వంలోనియూడీఎఫ్ యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు,కా శ్రేగ్రెస్శ్రేణుల్లోఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.ఈసందర్భంగానాయకులు,కార్యకర్తలు స్వీట్లు పం చుకున్నారు.ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, భవిష్యత్ ఎన్నికల్లో ప్రజలకు మరింత చేరువ కావడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆమె స్పష్టంచేశారు.అసోం,పశ్చిమ బెంగాల్,తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లోవిజయం సాధించిన అభ్యర్థులకు ఆమె అభినందనలు తెలిపారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలు,ఈదురుగాలుల కార ణంగా పులివెందుల నియోజ కవర్గంలోని పులివెందుల లిం గాల మండలాల రైతులు తీవ్ర గా నష్టపోయారని విజయ జ్యోతి ఆవేదన వ్యక్తంచేశారు.సంవత్సరమంతా కష్టపడి,ల క్షల రూపాయలు పెట్టుబడి పె ట్టి సాగు చేసిన అరటి పంట పూర్తిగా నేలమట్టమైందని, ఈ నష్టం నుండి రైతులు కోడుకో వడం చాలా కష్టమని తెలిపా రు.పులివెందుల,లింగాల మ డలాల్లో సుమారు 478 యాక్టర్లలో సాగు చేసిన అరటి తోటలు ధ్వంసమయ్యాయని, సూ మారు రూ.11కోట్ల మేర పం ట నష్టం జరిగినట్లు పేర్కొన్నా రు.పులివెందులమండలంలోని నల్లపురెడ్డి పల్లె, ఎర్రబల్లె, నల్లగుండువారిపల్లి, కొత్తపల్లి, మోట్నుతులపల్లి,వెంకటాపురం, వెలంవారిపల్లి తదితర గ్రామాల్లో అరటిపంటతీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకుతక్షణఆర్థికసహాయం అందించాలని డిమాండ్ చేశారు.నగరడివిజన్ ఇన్చార్జీలసమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కడప అసెంబ్లీ కో ఆర్డినేటర్ బండి జకరయ్యఅధ్యక్షతవహించగా, ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయజ్యోతి మాట్లాడుతూ, నగర డివిజన్ ఇన్చార్జీలుగా పని చేయడానికి 64 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి,పి.సి.సి.అధ్యక్షులు ఆమోదంతో త్వరలోనే నియామకాలు చేపడతామని వెల్లడించారు. ప్రస్తుతం అందరూఐక్యంగాపనిచేసిప్రజాభిమానాన్నిసంపాదించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బండి జకరయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అందరూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలోడిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, ఏఐసిసి కోఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూరతోటి విజయకుమార్, సుశీల్ కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా మైనుద్దీన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, యువజన కాంగ్రెస్ సమాచార హక్కు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి లక్ష్మయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, దాసరి శ్రీనివాసులు, అప్ప పోగుల ఎల్లయ్య , షేక్ చాన్ బాషా, సయ్యద్ షబానా, అఖిల్, పి.డి. సంజయ్ కాంత, సయ్యద్ మహమ్మద్ జహూర్ అహ్మద్, షేక్ అక్బర్ బాషా, మయాన రఫిఖ్ ఖాన్ ఎన్ఆర్ఐ, హమీద్, పఠాన్ రహమతుల్లా ఖాన్, శీలం గంగయ్య, పెండ్లిమర్రి శ్రీకాంత్, నాగ కిషోర్, చంద్ర, కటిక జిలాన్ భాష, పఠాన్ సమ్యుల్లా ఖాన్, పఠాన్ రహమతుల్లా, శివ ప్రసాద్, బాలాజీ వెంకటస్వామి, ఎమ్మెస్ కే ప్రసాద్ పాల్గొన్నారు

# మాధవరం-1 వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వినతి



సంతకాల సేకరిస్తున్న గ్రామస్థులు

ప్రజాభూమి, సిద్దవటం: కడప-చెన్నై జాతీయ రహదారిపై సిద్దవటం మండల పరిధిలోని మాధవరం-1 గ్రామ బస్టాండు వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం అధికారులకు వినతిపత్రం అందజేసేందుకు గ్రామస్తులు భారీగా సంతకాల సేకరణ చేపట్టారు. దాదాపు 10 వేల జనాభా కలిగిన ఈ గ్రామంలో ఇటీవల నూతనంగా రోడ్డు వేయడంతో పాత స్పీడ్ బ్రేకర్లను తొలగించారు. ఫలితంగా వాహనాలు అతివేగంగా వెళ్తుండటంతో రోడ్డు దాటే సమయంలో వృద్ధులు, మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ వినతిపత్రాన్ని రోడ్లు భవనాల శాఖ డీఈకి మరియు పంచాయతీ అధికారులకు అందజేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# వసంతోత్సవం తో ముగిసిన మాచుపల్లి రేణుక ఎల్లమ్మ తిరుణాల

## వసంతోత్సవంలో భక్తుల కోలాహలం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుణాల మహోత్సవం సోమవారం వసంతోత్సవంతో అత్యంత వైభవంగా ముగిసింది. ఏప్రిల్ 30న ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా చివరి రోజు అమ్మవారి మూలవిరాట్ విగ్రహాన్ని గ్రామోత్సవంగా ఊరేగించారు. ఆలయ అర్చకులు రాజు మాట్లాడుతూ.. గ్రామ పెద్దల సహకారంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, తిరుణాల విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. ఎస్.ఐ హారిక ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించడంతో వేడుకలు ప్రశాంతంగా సాగాయి.

# మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం

## - బాణాసంచా, స్వీట్ల పంపిణీతో సంబరాలు
## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె


మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయం సాధించడంతో వేంపల్లెలో ఆ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో బాణాసంచా పేల్చి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత భారత్ లక్ష్యంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలితంగానే ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారని అన్నారు. దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు మోదీ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న పథకాలే ఈ విజయానికి కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త హరీష్, దాసరి రవిశంకర్, నాగ, దశరథ, విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై హారిక హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఎస్సై హారిక సోమవారం సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వేసవి సెలవుల కోసం మూసివేయడంతో పిల్లలు పెన్నా నది పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు నిఘా ఉంచాలని ఆమె తెలిపారు. అదేవిధంగా అవగాహన లేకుండా విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఈ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి



ప్రజాభూమి, సిద్ధవటం: తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియమితులవడం పార్టీకి ఎంతో మేలు చేస్తుందని సిద్ధవటం మండల సీనియర్ టిడిపి నాయకులు, ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన శనివారపు మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలుపుతూ.. యువగళం పాదయాత్ర ద్వారా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపి పార్టీని బలోపేతం చేసిన లోకేష్ నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తనకు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపిన మోహన్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు విజన్ 2047, లోకేష్ యువ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కష్టపడే కార్యకర్తను గుర్తించి ప్రోత్సహించడం టిడిపి ప్రత్యేకత అని, మై టిడిపి యాప్ లాంటి వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు పార్టీని మరింత చేరువ చేస్తామని వెల్లడించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బూత్ స్థాయిలో అఖండ మెజారిటీ సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

# హెల్పింగ్ మైండ్స్ 13వ వార్షికోత్సవ వేడుకల్లో సందడి చేసిన సినీ నటుడు సప్తగిరి

## యువత సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని, హెల్పింగ్ మైండ్స్ సేవలు ఆదర్శనీయం - సినీ నటులు సప్తగిరి



మదనపల్లి, ప్రజా భూమి ప్రతినిధి :-13 సంవత్సరాలుగా నిర్విరామంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు వెళుతున్న హెల్పింగ్ మైండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ 13వ వార్షికోత్సవ వేడుకలు మదనపల్లి శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీనటులు సప్తగిరి వచ్చేసారు. సినీ నటులు సప్తగిరి, రాటకొండ శ్రావ్య, ప్రియదర్శిని, చైత్ర బిల్డర్స్ రవికుమార్ నాయుడు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం మొదలుపెట్టారు. కార్యక్రమంలో కరాటే విద్యార్థుల విన్యాసాలు, సిపిఆర్ అవగాహన, బెటర్ లైఫ్ ఆయుర్వేదిక్ మెడికల్ క్యాంప్, 13 సంవత్సరాల హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాల వీడియో ప్రదర్శన తదనంతరం సినీ నటులు సప్తగిరి మాట్లాడుతూ యువతకు ఆదర్శప్రాయంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ కొనసాగుతున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని జిల్లా కేంద్రమైన మదనపల్లికి రావడం తనకి ఎంతో ఆనందం కలిగించిందని దగ్గరలో మదనపల్లిలో కూడా సేవా కార్యక్రమం చేయడానికి తమ వంతు కృషి చేస్తానని చెప్పి పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ నటులు సప్తగిరి కు హెల్పింగ్ మైండ్స్ బృందం పులహారాలు, శాలువా, మూమెంట్లతో సత్కరించారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ మదనపల్లి,గుర్రంకొండ, తంబల్లపల్లి, తెట్టు ,బి కొత్తకోట,గట్టు,బ్రాంచ్ల ఇంచార్జులు ,సభ్యులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు



ప్రజాభూమి,పులివెందుల

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ.ఖజా మోద్దీన్, డిప్యూ టీ డెమో ప్రసన్న లతలు అన్నారు. సోమవారం పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్, వరసిద్ధ వినాయక స్కాన్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్స్ వద్ద బయట తప్పనిసరిగా ఐ ఈ సి డిస్ప్లే చేయాలన్నారు. బయట అందరికీ కనిపించేలాగా ప్రైస్ లిస్ట్ పెట్టాలన్నారు. ఎవరికైనా గర్భస్థ లింగ నిర్ధారణ చేసినట్లు తెలిస్తే సదరు స్కాన్ సెంటర్ ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సీజ్ చేస్తామని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్స్ ప్రాంగణం లో సీసీటీవీ తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి పై కథనాలు రాస్తే దాడులా..?

**-ఒక దళిత పాత్రికేయుడిపై హింసకు పాల్పడడం అత్యంత దారుణం**
**-హింసకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి**
**-దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**



ప్రజాభూమి,పులివెందుల

అవినీతి,అక్రమాలపై వార్తా కథనాలు రాసినందుకు పాత్రికేయుడిపై దాడి చేయడం దారుణమని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షు డు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం దినపత్రికకు చెందిన పాత్రికేయుడు లక్ష్మీనారాయణపై అనంతపురంలో ని శ్రీ గీతం జూనియర్ కళాశాల యాజమాన్యం తరఫున జరిగిన దాడి ఘటనపై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గత రెండు రోజులుగా కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై కథనాలు ప్రచురించినందుకు, ఆ యాజమాన్యం అసహనం వ్యక్తం చేస్తూ గుండాలతో కలిసి శనివారం లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి విచక్షణ రహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు.ఈ ఘటనలో పాత్రికేయుడిని భయభ్రాంతులకు గురిచేసి, కాళ్లు మొక్కించుకున్న ఘటనలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి అన్నారు. వార్త తప్పు అనిపిస్తే చట్టపరంగా స్పందించవచ్చని, ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులపై దాడి చేయడం పూర్తిగా నేరమని స్పష్టం చేశారు. ఒక దళిత పాత్రికేయుడిపై ఈ విధంగా హింసకు పాల్పడడం అత్యంత దారుణమన్నారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికి తీసే జర్నలిస్టులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు.ఈ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే స్పందించాలని, రాష్ట్ర ప్రెస్ అకాడ మీ చైర్మన్ ఈ ఘటనపై స్పందించాలని ఆయన కోరారు.ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయనడిమాండ్ చేశారు.

# సిద్ధవటం డిప్యూటీ రేంజర్ ఓబులేసుకు పదోన్నతి - ముద్దనూరు రేంజర్ గా నియామకం



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం అటవీశాఖలో డిప్యూటీ రేంజర్ గా సేవలందిస్తున్న కె. ఓబులేసు పదోన్నతి పొందారు. సీనియారిటీ ప్రాతిపదికన ఆయనను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పిస్తూ, ముద్దనూరు రేంజర్ గా పోస్టింగ్ ఇస్తూ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చలపతి రావు ఆదేశాలు జారీ చేశారు.ఓబులేసు జూలై 9, 2022 నుండి సిద్ధవటంలో డిప్యూటీ రేంజర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2025-26 పదోన్నతి ప్యానల్ జాబితా ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ 30న ఆయనకు ఈ ప్రమోషన్ లభించింది. త్వరలోనే ఆయన ముద్దనూరు రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# పేదల పక్షపాతి, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
## పేదల ఆరోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం
## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 54 మందికి పంపిణీ వేశా రు.అనారోగ్య బాధిత కుటుంబాలకు ఏ చెక్కులు ఎంతో ఊరట ఇస్తాయన్నారు.ముఖ్యమంత్రి సహా య నిధి నిరుపేదల ప్రాణదాతగా మారుతోందని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ క్రమం లో 54 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.20,67,595 విలువ గల చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే కూటమిప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, చికిత్స కోసం ఎవరూ ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత లు తెలియజేశారు. తమ కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ధైర్యాన్నిచ్చిం దని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్, మల్లెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో ఉచిత వైద్య శిబిరం

**దురలవాట్లకు దూరంగా ఉండాలని డాక్టర్ల సూచన**



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలోని దిగుపేటలో పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా, 60 ఏళ్లు పైబడిన వారికి బీపీ, షుగర్, మరియు మొబైల్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0లో భాగంగా వైద్యులు అవగాహన కల్పిస్తూ, మధుమేహం, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉంటూ, ఎండల తీవ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కనుమరుగవుతున్న పేదవాడి ఫ్రిడ్జ్... శాలివాహనుల మట్టి బ్రతుకులకు ఆపన్నహస్తం కావాలి: పొన్నా రవికుమార్

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి




తిరుపతి నగరంలో వేసవి భానుడి ప్రతాపంతో భగభగ మండే ఎండలు, ఉక్కపోతల మధ్య ప్రజలు దాహార్తితో ఇబ్బందులు పడుతున్న ఈ కాలంలో పేదవాడి ఫ్రిడ్జ్‌గా పేరుగాంచిన మట్టి కుండలు క్రమేణా కనుమరుగవుతున్నాయని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొన్నా రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి కుండల వెనుక ఉన్న శాలివాహనుల జీవితాలు నేడు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆయన తెలిపారు. "మానవ శరీరం మట్టితో తయారైందని పెద్దలు చెప్పిన మాటల్లో గొప్ప అర్థం ఉంది. మనిషి పుట్టుక నుండి చివరి ప్రయాణం వరకు మట్టి పాత్రలకే ప్రాధాన్యం ఉంటుంది. అలాంటి మట్టితో మమేకమైన శాలివాహన వృత్తి నేడు ఆధునికత దెబ్బకు కనుమరుగవుతోంది" అని రవికుమార్ పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుండి శాలివాహనులు వంట పాత్రలు, నీటి కుండలు, పూల కుండీలు వంటి మట్టి వస్తువులను తయారు చేస్తూ జీవనోపాధి సాగించేవారని, కానీ నేటి సమాజంలో ప్లాస్టిక్, స్టీల్ వంటి వస్తువులు మార్కెట్లో విస్తృతంగా ప్రవేశించడంతో మట్టి పాత్రల వినియోగం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. ఒకప్పుడు వేసవి కాలంలో మట్టి కుండలకు కొంత డిమాండ్ ఉండేదని, అదే ఆధారంగా కుటుంబాలు జీవించేవని, కానీ ఇప్పుడు ఫ్రిడ్జ్‌లు, కూలింగ్ వాటర్ క్యాన్లు అందుబాటులోకి రావడంతో ఆ కొద్దిపాటి గిరాకీ కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో శాలివాహన యువత ఇతర వృత్తుల వైపు మొగ్గుచూపుతుండగా, అనాదిగా ఈ వృత్తినే నమ్ముకున్న పెద్దలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుగా పరిస్థితి మారింది. వేసవికే పరిమితమైన ఈ వృత్తి ఇప్పుడు పూర్తిగా క్షీణించడంతో శాలివాహనుల జీవితం సంక్షోభంలో పడింది" అని అన్నారు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని శాలివాహన వృత్తిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల మాదిరిగా 50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని, వృత్తి అభివృద్ధికి రుణాలు మంజూరు చేయాలని, విద్యుత్ సారెలు (చక్రాలు) అందించాలని కోరారు. అలాగే కుండల తయారీకి అవసరమైన మట్టి తీసుకునే హక్కులను చెరువుల వద్ద కల్పించాలని, కుండలను కాల్చేందుకు బట్టీలు, షెడ్ల కోసం స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వం చేయూతనిస్తేనే కనుమరుగవుతున్న ఈ శాలివాహన వృత్తి మళ్లీ బ్రతుకు పోరాటంలో నిలబడుతుంది. పేదవాడి ఫ్రిడ్జ్‌గా పేరుగాంచిన మట్టి కుండలు మళ్లీ ప్రతి ఇంటిలో స్థానం సంపాదిస్తాయి" అని పొన్నా రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాలివాహనుల మట్టి బ్రతుకులకు వెలుగులు నింపే దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీకాళహస్తి మండలం ఊరందూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం - నలుగురు మృతి

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి రూరల్..



శ్రీకాళహస్తి మండలం ఊరంతూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు శ్రీకాళహస్తి ఇన్రూ నరసింహమూర్తి తెలియజేయడం జరిగింది. సోమవారం ఉదయం 4 గంటల ప్రాంతంలో హైవే రోడ్ లో నిలిచి ఉన్న లారీని వెస్ట్ బెంగాల్ నుంచి బెంగళూరు వెళుతున్న అంబులెన్స్ అతి వేగంతో లారీనీ డి కొనడం వలన అంబులెన్స్ లో ఉన్న నలుగురు మృతి చెందడం జరిగిందని తెలియజేశారు. అంబులెన్స్ లో ఆరుగురు ఉన్నారని అందులో ముగ్గురు మగవారు ఒక మహిళ మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న పోలీసు సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని . క్రేన్ల సాయంతో వాహనాలను వేరు చేసి . మృత దేహాలను ప్రభుత్వ హాస్పిటల్ కు చేరవేయడం జరిగింది...

## శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం - ఫ్లాట్ యజమానుల ఆనందం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




తమ శెట్టిపల్లి ప్రాంతంలోని భూములకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ సమస్య ఎట్టకేలకు పరిష్కారమవడంతో ఫ్లాట్ యజమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించడంతో యజమానులు ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని కొంతమంది యజమానులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మా కలల ఇంటి స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సమస్య తీరడం చాలా సంతోషంగా ఉందని, తమ విజ్ఞప్తిని మన్నించి సామాన్యుల పక్షాన నిలబడి సమస్యను పరిష్కరించడంలో చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని యజమానులు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.



సూళ్లూరుపేట మున్సిపాలిటీ లోని ఇసుక మిట్ట ప్రాంతంలో సోమవారం ఉదయం సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను ఆమె స్వయంగా అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం మరియు పాడైన రహదారులకు త్వరితగతిన మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు, ఇబ్బందులు కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించబోమని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అంకితభావంతో పనిచేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలిగేలా విరిగిన చెట్ల కొమ్మలను తొలగించండి : ఇంచార్జి కమిషనర్ శారదా దేవి


ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి




గాలి, వానతో విరిగిన, ప్రమాధకరంగా ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం నగరంలోని బైరాగిపట్టేడ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులతో పాటు గాలి, వానకు విరిగిన చెట్ల కొమ్మల తొలగింపును అధికారులతో కలసి పరిశీలించారు. విరిగి పోయి వేలాడుతున్న వాటితో పాటు, ప్రమాదకరంగా ఉన్న వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. రుతుపవనాల ప్రభావం వలన వర్షాలు రానున్నాయని ఈ లోపు ప్రధాన కాలువల్లో చెత్త, మట్టి తొలగించి, వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అక్కడక్కడా పడిపోయి ఉన్న డ్రైనేజి కాలువలను గుర్తించి మరమ్మతులు చేయాలని తెలిపారు. నగరంలో పారిశుదధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. ఇంచార్జి కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ.మహేష్, ఏసీపీ పార్వతి ప్రియ, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ. కోటి విరాళం అజ్ఞాత భక్తుడి సేవాభావం

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



శ్రీవారి సేవలో భాగంగా ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన ఓ అజ్ఞాత భక్తుడు రూ. 1, 00,10,116 విరాళం అందజేశారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో విరాళం డిమాండ్ డ్రాఫ్ట్‌ను సోమవారం టిటిడి ఈవో ఎం. రవిచంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా అజ్ఞాత భక్తుడి దాతృత్వాన్ని ఈవో అభినందిస్తూ, అన్నప్రసాద సేవకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

# కార్గిల్ యుద్ధం భారతదేశ శక్తిని చాటింది.. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడింది

- భారత దేశ పౌరుల్లో స్ఫూర్తిని నింపింది
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ల
- తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించి న చిత్తూరు ఎంపీ, తిరుపతి జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




1999వ సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధం భారతదేశ శక్తిని చాటిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. అదే సమయంలో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడిందని, భారతీయ పౌరుల్లో స్ఫూర్తిని నింపిందని గుర్తు చేసుకున్నారు. కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, మరియు దేశంలోని అత్యంత విజయవంతమైన ఆపరేషన్ "సిందూర్" విజయవంతమైన నేపథ్యంలో లెఫ్టినెంట్ జనరల్ వెంకటేశ రెడ్డి ఆధ్వర్యంలో 21 మంది వెటరన్స్ బృందం "విజయ అమృత్ కలశ్" యాత్రను చేపట్టారు. ఈ యాత్ర సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్కు చేరుకుంది. ఈ బృందానికి సాదర స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు..విజయ అమృత్ కలశ్ యాత్రకు శ్రీకారం చుట్టిన లెఫ్టినెంట్ జనరల్ వెంకటేశ రెడ్డి దేశ సేవను అభినందించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు వెటరన్స్ బృందంతో కలిసి కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమర వీరులకు నివాళులు అర్పించారు. అలాగే విజయ అమృత్ కలశాల పై పుష్పాలు సమర్పించి, అమరవీరులకు జోహార్లు అర్పించారు . చిత్తూరు పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ.. "కార్గిల్ యుద్ధం జరిగిన సమయంలో తనకు సుమారు 38 నుంచి 40 ఏళ్లు ఉండేవని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో ప్రతిరోజూ రేడియోలలో ,పత్రికల్లో యుద్ధ విశేషాలను చాలా ఆసక్తిగా వినేవాడిని, చదివేవాడిని. అప్పటి యుద్ధం ఇప్పటిలా క్షిపణులు లేదా వైమానిక దళంతో కాకుండా, ప్రధానంగా భూమి పై సైనికుల మధ్య సాగిందని చెప్పారు. ఆ సమయంలో మన సైన్యం అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొందనీ,. పాకిస్థాన్ సైనికులు ఎత్తైన కొండ ప్రాంతాల్లో ఉండటం వల్ల వారు సులభంగా మన పై బాంబులువేయగలిగేవారనీ. అయితే మన సైనికులు కింద నుండి పైకి వెళ్తూ, పైన ఏం జరుగుతుందో స్పష్టంగా తెలియకపోయినా ప్రాణాలకు తెగించి పోరాడి విజయం సాధించారనీ అలనాటి స్మృతులను గుర్తు చేశారు. ఆ యుద్ధంలో బోఫోర్స్ గన్స్ మనకు గొప్ప విజయాన్ని అందించాయన్నారు. యుద్ధం వల్ల ప్రాణనష్టం , ఆయుధాల నష్టం ఎక్కువగా జరిగినప్పటికీ, మన సైనికుల పట్టుదలతో భారతావనికి విజయం సాధించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారని తెలిపారు. సైన్యంలో ఉన్నవారికైనా లేదా రిటైర్డ్ సైనికులకైనా మనం తగిన గౌరవం ఇవ్వడం మన బాధ్యత అని తెలిపారు. సార్వభౌమత్వాన్ని కాపాడే సైనికులకు ఈ రోజుల్లో దక్కాల్సిన గౌరవం కొంత తగ్గుతోందని తాను భావిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనను మరియు గౌరవాన్ని పెంచుతాయనని అన్నారు.. ఈ యాత్ర జూలై 26, 2026 నాటికి విజయవంతంగా కార్గిల్ చేరుకోవాలని, ఇది దేశంలోని పౌరులందరిలో స్ఫూర్తిని నింపాలని తాను కోరుకుంటున్నానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. విజయ్ అమృత్ కలష్ యాత్రలో భాగమైనందుకు తనకు చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉందన్నారు. కార్గిల్ యుద్ధం జరిగినప్పుడు తాను నాలుగో తరగతి చదువుతున్నానని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో దేశం మొత్తం ఏకతాటిపైకి రావడం తనకు ఇప్పటికీ గుర్తుందని, కేవలం సాయుధ దళాలే కాకుండా, భారతదేశంలోని ప్రతి పౌరుడు అమరవీరులకు అండగా నిలిచి దేశభక్తిని చాటుకున్నారని చెప్పారు. కార్గిల్ యుద్ధం భారత సైన్యం పరాక్రమానికి, శక్తికి నిదర్శనంగా నిలిచిందన్నారు. యుద్ధం ప్రారంభంలో కొన్ని సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, ఇది మన దేశానికి, సైన్యానికి లభించిన గొప్ప విజయమని కలెక్టర్ కొనియాడారు. ఆ యుద్ధానికి గుర్తుగా..రిటైర్డ్ ఆర్మీ వెటరన్స్ బృందం ఓ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విజయ అమృత్ కలశ్" యాత్రను శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో కలిసి ప్రారంభించడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిగేడియర్ శివ శంకర్ , కల్నల్ బి.యు. హరి, మేజర్ రఘురామ్ రెడ్డి., కెప్టెన్ ఎస్.సి. భండారి మరియు యుద్ధంలో పాల్గొన్న ఇతర సభ్యులు, రిటైర్డ్ ఆర్మీ వెటరన్స్ బృందం ఉన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతిలోని ముత్యాలరెడ్డిపల్లి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. ముత్యాల రెడ్డి పల్లి శాఖ గ్రంథాలయం నందు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల కార్యక్రమానికి చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు ముఖ్య అతిథులు గా పాల్గొని ప్రసంగించారు . చైర్మన్ గురువారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులుకూట మీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. సారథ్యంలో మంత్రి లోకేష్.ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నాం అన్నారు ఈ శిబిరాల ద్వారావిద్యార్థులకు పుస్తక పఠనం నాయకత్వ లక్షణాలు మంచి ఉపన్యాసకులుగా తీర్చిదిద్దడం కథలు చెప్పడం, యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ డ్రాయింగ్ పరిసరాలను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలో విధానాన్ని తదితర అంశాలను నేర్పిస్తామని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శిబిరం కూటమి ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసింది అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని వారి సృజనాత్మకతను వెలికి తీయాలని లక్ష్యముతో మీ మేధాశక్తిని పెంచే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు ఈ యొక్క శిబిరాలను విద్యార్థులు 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్నవారు వినియోగించుకొని తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు గ్రంథాలయాల అనేటివి సరస్వతి దేవి నిలయాలు మీకు విజ్ఞానాన్ని పెంపొందించే జ్ఞానబండాగారాలు అన్నారు గత ప్రభుత్వాలు రాజకీయ నాయకులను విదేశాలకు పంపింది చూసాం మరి ఈరోజు గౌరవ విద్యా మంత్రివర్యులు నారా లోకేష్ గారు విదేశాల్లో విద్యా వ్యవస్థ పై అధ్యయనం చేయడం కోసం ఉపాధ్యాయులను ఒక బృందం గా ఏర్పాటు చేసి విదేశాలకు పంపి అక్కడ ఉన్నటువంటి విద్యా వ్యవస్థను వారు అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి ఆలోచనలను తీసుకొచ్చి మీకు నేర్పించే విధంగా నిర్ణయం తీసుకొని వారు ఉపాధ్యాయుని పంపడం వారికి విద్య లయాలపై ఉన్నటువంటి ఆలోచన అదే విధంగా మెరుగైనటువంటి విద్యను ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నేర్పించాలని లక్ష్యంతో పనిచేస్తున్న మంత్రివర్యులు నారా లోకేష్ గారి అనే విషయాన్ని మీకు తెలియపరుస్తున్నామన్నారు గ్రంథాలయాల ద్వారా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయి ఎందరో ఐఏఎస్ నుండి టీచర్ వరకు ఉద్యోగ అవకాశాలు పొందారు అటువంటి గ్రంథాలయాలని మీరు కూడా విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం వైపు మొగ్గుచూపి క్రమశిక్షణతో సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాల అనే ఆశయంతో ఈ వేసవిజ్ఞాన శిబిరాలను కూటమిప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది అని గురువారెడ్డి అన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రెడ్డి పల్లి కో క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే హేమంత్ మాట్లాడుతూ ఈ యొక్క వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రభుత్వం మంచి ఆలోచనతో ఏర్పాటు చేయడం జరిగింది అటువంటి శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకుని మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాలని ఆశిస్తున్నామన్నారు రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ డైరెక్టర్ ధరణి జయరాం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సదుద్దేశంతో ఈ యొక్క వేసవిలో పిల్లలకు ఈ కార్యక్రమం తీసుకురావడానికి స్వాగతిస్తున్నాం ఆ విధంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు సమావేశం అనంతరం చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డిని గ్రంథాలయ ఉమ్మడి జిల్లా చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డిని టిఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్టే హేమంత్ డివిజన్ పార్టీ నాయకులు మధు శేఖర్ తదితరులు పెద్ద ఎత్తున శాలువాల తో సత్కరించారు సమావేశంలో గ్రంథాలయ సిబ్బంది ఈ యొక్క వేసవి విజ్ఞాన శిబిరాలు లో భాగంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి పాల్గొని వారికి కేక్ తినిపించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మరియు కో క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే హేమంత్ కనీస వేతనాల బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ మరియు జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు ధరణి జయరామిరెడ్డి ముత్యాల రెడ్డి పల్లి పార్టీ నాయకులు మధు ప్రవీణ్ రమేష్ నాయుడు శేఖర్ కోదండమ్ స్థానిక గ్రంథాలయ అధికారి ధనుంజయులు ప్రసాద్ శిబిరానికి శిక్షకులుగా వ్యవహరిస్తున్న రామకృష్ణ ప్రధానోపాధ్యాయులు ఎమ్ ఎమ్ రెడ్డి రిటైర్డ్ రైల్వే ఇంజనీర్ శ్రీలత లెక్చరర్ మురళి టీచర్ గజేంద్ర మ్యూజిక్ తదితరులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



## గంగ జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం - శాఖల సమగ్ర చర్యలపై దృష్టి

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.



రాబోయే గంగ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు చిత్తూరులో ముందస్తు ఏర్పాట్లపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పోలీస్ గెస్ట్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డిఎస్పీ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. జాతర సందర్భంగా భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసు, రెవెన్యూ, ఫైర్, ఎక్సైజ్, ఆర్టీసీ, మెడికల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, మహిళలు–పిల్లల భద్రత, నిఘా చర్యలు, మద్యం నిషేధం, హెల్త్ క్యాంపులు, అత్యవసర సేవల సిద్ధతపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సమావేశంలో జాతర కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై పాండురంగ స్వామి అలంకారంలో శ్రీ వేదనారాయణ స్వామి అనుగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి నాగలాపురం



నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై పాండురంగ స్వామి అలంకారంలో స్వామివారు భక్తులను అనుగ్రహించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కల్పవృక్షం కోరుకున్న వరాలను ప్రసాదించే దివ్య వృక్షంగా పరిగణించబడుతుంది. దాని నీడలో ఆశ్రయించిన వారికి శాంతి, సంతృప్తి కలుగుతాయని ఆధ్యాత్మిక భావన. ఈ వాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, చెంగల్రాయులు, ఆలయ అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు ముందడుగు

## - రాష్ట్ర మానవ హక్కుల మండలి పరిచయం, సహకారం కోరుతూ వినతి





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్న రాష్ట్ర మానవ హక్కుల మండలి తన కార్యకలాపాలను విస్తృతం చేసేందుకు ముందడుగు వేస్తోందని మండలి ఛైర్మన్ డా॥ అంబూరు సింధూజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వద్ద రిజిస్టర్ అయిన చారిటబుల్ ట్రస్ట్‌గా రాష్ట్ర మానవ హక్కుల మండలి పని చేస్తోందని, ప్రజల మౌలిక హక్కుల పరిరక్షణ, బాధితులకు న్యాయం అందించడం, సామాజిక న్యాయం సాధనలో భాగస్వామ్యం కావడం మండలి ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతాయన్నారు. మానవ హక్కులకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు, ఎవరైనా వాటిని మండలి దృష్టికి తీసుకురావాలని, తగు చర్యలు తీసుకునే దిశగా త్వరితగతిన పరిష్కారం సాధించేందుకు సంబంధిత వర్గాల సహకారం అవసరమని విజ్ఞప్తి చేసారు.. ప్రజల సేవలో భాగంగా మరింత సమర్థంగా పని చేయడానికి అన్ని వర్గాల అండదండలు కావాలని కోరారు..ప్రజాసేవలో భాగస్వాములుగా నిలుస్తూ, మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా మండలి సభ్యులందరూ కలిసి తిరుపతి జిల్లా కలెక్టర్, మరియు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారికి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండలి సభ్యులు డా"ఎ.మల్లికార్జునరావు,కోలా లక్ష్మీపతి, ఇవి మురళి,డా" పుష్పలత చౌదరి,సుమన్,సుబ్రమణ్యం,మధుసూదన్, మునిరత్నం,చందన,తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు 36 వినతులు-ఇంచార్జి కమిషనర్ శారదా దేవి





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 26మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా ఎస్. టి. వి. నగర్ తదితర ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేయాలని, యూడీఎస్, రోడ్లు మరమ్మతులు చేయాలని, రవీంద్ర నగర్ నందు ఆగిపోయిన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని, పి ఎస్ 4 హోటల్ వెనుక జరుగుతున్న అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని, నెహ్రూ నగర్ లోని మా ఇంటి ముందు చెత్త వేయడం వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, ఉపాధ్యాయ నగర్ వద్ద గాలి వానకు పడిపోయిన చెట్లు తొలగించాలని, నరసింహ తీర్థం రోడ్డులోని కర్మక్రియల భవనం మరమ్మతులు చేయించాలని, ఎమ్మార్ పల్లి తేజస్వి స్కూల్ వద్ద కాలువలు శుభ్రం చేయాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# జడ్పీ హైస్కూల్ గుండెలిగుంట విద్యార్థుల విజయకేతనం

### ముఖ్య అతిథిగా : గాలి మురళి నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండేలి గుంట పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన విద్యార్థుల అభినందన సభ ఘనంగా నిర్వహించబడింది. 2025 26 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాల నుండి హరీష్ 547, ధనుష్ కుమార్ 543, మంజుల 529, ప్రేమ చంద్ర 509, భువనేశ్వరి 487 మార్కులతో విజయకేతనం ఎగరవేశారు. తొట్టంబేడు ప్రభుత్వ పాఠశాలల్లో మండలం నందు మా విద్యార్థులు గణితం నందు వందకి వంద మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల అభినందన సభ కార్యక్రమంలో విద్యార్థులను దుస్సాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను , అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాలి మురళి నాయుడు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. పాఠశాల ఇంత ఘన విజయం సాధించడానికి కారకులైన పాఠశాల ఉపాధ్యాయులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చెంచయ్య మాట్లాడుతూ పేదరికం నిర్మూలించడానికి ఏకైక మార్గం విద్య అని ఆ విద్యను క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఉన్నత విలువలతో ఎదగాలని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విధితో పాటు క్రమశిక్షణ నైతిక విలువలు సమాజానికి మంచి పౌరులు అందించే నిలయాలని కొనినడిరి. గణిత ఉపాధ్యాయులు మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మార్కులు సాధన కొరకే విద్యను అభ్యసించ కూడదని, జ్ఞానం అనేది విద్యలో ఒక భాగము మాత్రమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చెంచయ్య భాస్కరయ్య మునీశ్వర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఢిల్లీ బాబు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# చంద్రబాబు పతనం తమిళనాడులో ప్రారంభమై.. ఏపీలో ముగుస్తుంది..!

- రాజకీయాల్లో విజయ్, జగన్‌లది ఒకే రకమైన మనస్తత్వం..
- పార్టీలన్నీ ఒకవైపు.. వారు ఒక్కరే ఒకవైపు నిలబడ్డారు..
- పోరాటంతోనే విజయాలను సొంతం చేసుకున్న ఘనత వారిది..
- చంద్రగిరిలో పెద్ద ఎత్తున టీవీకే
- విజయోత్సవ సంబరాల్లో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వెల్లడి..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పతనం తమిళనాడు ఎన్నికల్లో మొదలై ఏపీలో జరగబోయే ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌తో ముగుస్తుందని రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆరోపించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద సోమవారం టీవీకే అభిమానులు నిర్వహించిన విజయోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి విజయోత్సవాల్లో పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తమిళనాడు ఎన్నికల్లో టీవీకే అధినేత, సినీనటుడు విజయ్ అఖండ విజయాన్ని సొంతం చేసుకోవడం అబినందనీయమన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచార ర్యాలీల్లో పలు చోట్ల ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో తను తీసుకున్న ఫొటోను విజయ్ ఓటర్లకు చూపుతూ "ఒంటరిగానే పోటీ చేస్తా.. ఒంటరిగానే పోరాడుతా.. ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తా" అన్న జగనన్న మాటలనే తమిళ ఓటర్లకు చెప్పడం, ఆ తరువాత అఖండ విజయం సాధించడం ప్రశంసనీయమన్నారు. టీవీకే పార్టీ అధినేత విజయ్, వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇద్దరు ఒకే మనస్తత్వం కలిగిన వ్యక్తులని, రాజకీయాల్లో పోరాడటం ఒక్కటే తెలుసునన్నారు.



జగనన్నలాగే ఒంటరి పోరాటం..: ఏపీలో పార్టీలన్నీ ఒక వైపు.. జగనన్న మాత్రమే ఒక వైపు వున్నారు.. అలాగే తమిళనాడులో పార్టీలన్నీ ఒకవైపు.. విజయ్ పార్టీ ఒకవైపు నిలిచింది. జగనన్నలాగే ఆయన కూడా ఒంటరి పోరాటం చేశారు.. ఒంటరిగానే ప్రచారం చేశారు.. ఒంటి చేత్తో తన పార్టీని గెలిపించారన్నారు.. తమ నాయకుడు జగనన్న ఎప్పుడూ చెబుతున్నట్టు సింహం సింగిల్‌గా వస్తుందని, ఆ ఇద్దరు ఒకే నినాదంతో ముందుకు వెళుతున్నారన్నారు. సింగిల్‌గా పోటీచేసి అద్భుతమైన విజయాన్ని విజయ్ సొంతం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. జగనన్న కటౌట్ పట్టుకుని ఎన్నికల్లో ప్రచారం చేయడం సంతోషించ దగ్గ విషయమన్నారు.



తమిళనాడులో ప్రారంభమై.. ఏపీలో ముగుస్తుంది..:ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తమిళనాడు ఎన్నికల్లో స్వయంగా పాల్గొని కోయంబత్తూరు, చెన్నై ప్రాంతాల్లో జోరుగా ప్రచారం చేశారని, ఆయన ఏ అభ్యర్థులకు ప్రచారం చేశారో వారంతా ఓటమి పాలయ్యారన్నారు. తమిళనాడు ఎన్నికల్లో ప్రారంభమైన చంద్రబాబు పతనం ఏపీలో జరగబోయే ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌తో ముగుస్తుందన్నారు. టీడీపీ పతనానికి ఇదే నాంది అవుతుందన్నారు. చంద్రగిరి నియోజక వర్గంలో సుమారు పదివేల మందికి పైగా తమిళ ఓటర్లు ఉన్నారని, వారంతా విజయ్ విజయాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నారన్నారు. ఒక్క తమిళనాడు మాత్రమే కాకుండా ఏపీలో కూడా విజయ్‌కు అభిమానులు వున్నందున వారందరి తరపున అభినందనలు తెలుపుతున్నట్టు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు.

టీవీకే అభిమానుల సంబరాలు..: చంద్రగిరి నియోజకవర్గ కేంద్రమైన టవర్‌క్లాక్ వద్ద టీవీకే అభిమానులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో టీవీకే అధినేత విజయ్ తీసుకున్న ఫొటోను ఫ్లెక్సీలుగా, ప్లకార్డులుగా ముద్రించి ప్రదర్శనగా టవర్ క్లాక్ వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి విజయ్ విజయోత్సవంకు ఆనందాన్ని తెలుపుతూ భారీ కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్‌సీపీ, టీవీకే పార్టీ జెండాలతో ఆకర్షణీయంగా తయారు చేయించిన భారీ కేక్‌ను చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కట్ చేసి విజయ్ అభిమానులు అందరికీ పంచిపెట్టారు. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ పట్టుకున్న జగనన్న కటౌట్ అదిరిపోయింది.. ఆ కటౌట్ చూసిన తమిళ ఓటర్లు కూడా అదరహో అనిపించేలా టీవీకే పార్టీని పట్టం కట్టారని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ సంతోషాన్ని విజయ్ అభిమానులు వ్యక్తం చేశారు.

# గంగలపూడి గ్రామంలో నిర్మించిన రచ్చబండ..



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీ కాళహస్తి రూరల్..

శ్రీ కాళహస్తి మండలం గంగలపూడి గ్రామ ప్రజల సౌకర్యార్థం, ఎండాకాలంలో చల్లగా కూర్చునేందుకు మరియు విశ్రాంతి తీసుకునేందుకు నిర్మించిన రచ్చబండ ప్రారంభోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించాము. రచ్చబండ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన వి.శ్రీహరి బాబు మరియు వంకాయల సిద్దులయ్య కృతజ్ఞతలు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలందరూ ఆనందంగా పాల్గొన్నారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు మరియు ప్రయాణికుల దాహం తీర్చుకునేందుకు చెట్ల నీడలో చల్లని నీటి కోసం కుండలు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఇటీవల పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది. కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చేమూరు సురేష్. మధు రాజాజీ. గోపి. అనిల్. గురవయ్య రోసయ్య. చంద్రమోహన్. వెంకటేష్. వినోద్. వెంకట కృష్ణయ్య. గురు స్వామి. చిన్న కృష్ణయ్య. రమణయ్య. చంద్రయ్య. మునయ్య. చక్రపాణి దేవి. రాజయ్య. రఘు. చందు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి కూరగాయలతో ఆరోగ్యం పదిలం -- మండలంలో సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం



ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని మండల అభివృద్ధి అధికారిణి కార్యాలయంలో సోమవారం మండల అభివృద్ధి అధికారిణి వెంకట రత్నమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సామూహిక నిర్వహిత సహజ వ్యవసాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రకృతి కూరగాయలు ఆకుకూరలను ప్రత్యేక విధానంలో స్పందన కేంద్రాల ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. సహజ వ్యవసాయం ద్వారా పండించే పంటలకు రసాయన ఎరువులు ఉపయోగించకుండా, స్వచ్ఛమైన నీరు మరియు సహజ ఎరువులతో సాగు చేస్తారని చెప్పారు. ఇలాంటి పద్ధతుల్లో పండించిన కూరగాయలను వినియోగించడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు అనారోగ్య సమస్యలు దూరమవుతాయని వివరించారు. మండలంలోని ప్రతి పంచాయతీలో సహజ వ్యవసాయాన్ని విస్తరించి ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని పిలుపునిచ్చారు. కేవలం కూరగాయలే కాకుండా నెయ్యి, ఆవు నూనె, తేనె, వరి, కొర్రలు, పెసర్లు వంటి ఉత్పత్తులను కూడా సహజ వ్యవసాయ పద్ధతుల్లోనే ఉత్పత్తి చేసి ప్రజలకు అందించాలని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ప్రకృతి కూరగాయలు, ఆకుకూరలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఆశా, రేవతి, ప్రభావతి, గీత తదితరులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యే భవిష్యత్తుకు పునాది : పవార్



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని ద స్కూల్ నందు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సోమవారం కరస్పాం డెంట్ జనార్ధన్ రావు జె. పవార్ ఘనంగా సన్మానించారు. ఎం.రితిక (594), ఎ. భవిత (589), ఎం.అగస్త్య సాయి (588), కె.చరణ్ (581) మార్కులు సాధించారని, విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రులను సన్మానించడం జరిగిందన్నారు. భవిష్యత్తుకు హైస్కూలు విద్య ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, ఈ స్థాయిలో లోనే విద్యా పునాదులు బలంగా వేయాలన్నారు. మార్కులు తో పాటుగా, క్రమశిక్షణ కూడా అంతే అవసరం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ పి. విశాల, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పి.వి.పురం ఎస్టీ కాలనీ సర్వే చేయాలి -రామచంద్రాపురం తహసిల్దార్ కార్యాలయం నందు గిరిజనులు నిరసన



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం.

రామచంద్రాపురం మండలం పి.వి.పురం ఎస్టీ కాలనీ సర్వే చేయాలని ఉదయం 11 గంటలకు రామచంద్రాపురం తహసిల్దార్ కార్యాలయం ముందర నిరసన తెలియజేయడమైనది. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ, పి.వి.పురం ఎస్టీ కాలనీ వాసులు అరవై సంవత్సరాలుగా నివసిస్తున్నారు.వాళ్ళకి హౌసింగ్ మంజూరు అయి నివాసం ఉంటున్నారు.కాలానికి పక్కన భూములు కలిగిన వాళ్ళు జెసీబీ లతో కబ్జా చేస్తున్నారు.గ్రామ వాటర్ ట్యాంక్ కూడా ఆక్రమించుకున్నారు.గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయమై 30/04/2026 వ తేదీన తిరుపతి ఆర్డిఓ ఏవో కి వినతిపత్రం ఇవ్వడమైనది. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న గిరిజనులకు ఇంటి స్థలాలు,భూములు రక్షణ లేకుండా పోతున్నది.పి.వి.పురం ఎస్టీ కాలనీను సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని,లేని పక్షంలో దళిత సంఘాలు,వామ పక్ష పార్టీలతో ధర్నా చేస్తాం అని ఆవేదన వ్యక్తం చేశారు.తర్వాత రామచంద్రాపురం తహసిల్దార్ యు.మధుసుదన్ రావు కి వినతిపత్రం ఇవ్వడమైనది.స్పందించిన తహసిల్దార్. కబ్జా దారులకు నోటీసులు ఇచ్చి తక్షణమే సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేసి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన మండలనాయకులు పి.శ్రీకాంత్,కిరణ్ మరియు గిరిజనులు బి.కస్తూరమ్మ,యన్.గంగాదేవి, ఇ.కాంతమ్మ,పి.నందిని,పి.లావణ్య,యన్.సరోజమ్మ,పి.శంకరయ్య తది తరులు పాల్గొన్నారు.




# పీజీఆర్ఎస్‌కు ఆలస్యంగా అధికారులు - చంద్రగిరిలో సమయపాలనపై తీవ్ర విమర్శలు



ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం చంద్రగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించాల్సిన పీజీఆర్ ఎస్ కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభం కావడంతో అధికారులపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉండగా, 11 గంటలు కావస్తున్నప్పటికీ మండల స్థాయి అధికారులు హాజరుకాకపోవడం ప్రజల్లో అసంతృప్తికి దారితీసింది. ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు సమయపాలన పాటించకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నించారు. ముఖ్యంగా తమ సమస్యలు వినిపించేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్లక్ష్యంగా తీసుకోవడం సరైన పద్ధతి కాదని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ తరహా నిర్లక్ష్య ధోరణి కొనసాగితే ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, సమయపాలనపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏపీజెఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎంపిక

### జిల్లా అధ్యక్షునిగా అరవ జయపాల్, ప్రధాన కార్యదర్శిగా నత్తం హరిబాబు

### 24 మందితో జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

### ప్రకటించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరమ్ (ఏపీజెఎఫ్) తిరుపతి జిల్లా నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ మీటింగ్ హాల్ లో జరిగిన ఫోరం సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా అరవ జయపాల్, ప్రధాన కార్యదర్శిగా నత్తం హరిబాబు లను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా, కమిటీ సమన్వయకర్తగా పీటర్ ప్రసాద్ ను నియమించారు. అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ప్రసాద్, ట్రెజరర్ గా బి. శ్రీనివాస ప్రసాద్, సెక్రెటరీగా గళ్ళా మహేష్ లను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా జి. దామోదరం, సోమశేఖర్, జి. రాజేష్, భాస్కర్, ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ లుగా వెంకటేష్, శ్రీనివాసులు, వెంకయ్య, వి. అశోక్ సాయి, హరి బాబు లను ప్రకటించారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా బి. ప్రకాష్, వెంకటాద్రి, కుశాల్, హరిబాబు, జి. చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దినేని హరిబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు.



ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మీడియా అందిపుచ్చుకోవాలన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్లు, ఇంటి స్థలాలు ఇప్పించడానికి, గృహ నిర్మాణం కోసం కృషి సాగిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ఫోరమ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా, జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం నూతన కమిటీ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎక్కడ అవసరమైనా జర్నలిస్టులకు అండగా నిలుస్తామని వెల్లడించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా సమాజ అభివృద్ధి కోసం తమ వంతు సేవ చేయాలన్నారు. అవసరమైతే మరింత మందికి కమిటీలో చోటు కల్పిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రత్యేకంగా అభినందించారు.

# వివాదాల నీడలో కల్కి ఆశ్రమం...
# అక్కడే బీజేపీ శిక్షణ శిబిరం - రాజకీయంగా దుమారం

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం ఇప్పటికే పలు ఆరోపణలు, వివాదాలతో ప్రజల దృష్టిలో నిలిచిన వరదయ్యపాలెం కల్కి భగవాన్ ఆశ్రమం మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈసారి కారణం భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం. గతంలో అనేక ఆర్థిక, చట్టపరమైన అనుమానాలు ఎదుర్కొన్న ఈ ఆశ్రమాన్ని వేదికగా ఎంచుకోవడం ఇప్పుడు రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది. ఈ ఆశ్రమంపై గతంలో ఆదాయపు పన్ను శాఖ దాడులు, లెక్కల్లో చూపని నగదు ఉన్నట్లు ఆరోపణలు, విదేశీ నిధుల వినియోగంపై విచారణలు, భూముల కొనుగోళ్లలో పారదర్శకతలేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అలాగే ఆశ్రమానికి సంబంధించిన కొంతమంది వ్యక్తుల అనుమానాస్పద మరణాలు కూడా అప్పట్లో తీవ్ర కలకలం రేపాయి. ఈ ఘటనలపై పూర్తిస్థాయి స్పష్టత ఇప్పటికీ ప్రజలకు అందలేదు అనే విమర్శలు






ఉన్నాయి. ఇలాంటి వివాదాస్పద చరిత్ర ఉన్న ప్రదేశాన్ని బీజేపీ వంటి జాతీయ పార్టీ శిక్షణ శిబిరానికి వేదికగా ఎంచుకోవడం వెనుక ఉద్దేశ్యం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా, పార్టీ రాష్ట్ర స్థాయి కీలక నేతలు, బాధ్యులు పాల్గొనే శిబిరం నిర్వహణలో ప్రదేశం ఎంపికపై సరైన పరిశీలన జరిగిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ విశ్లేషకులు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. "పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే అవకాశం ఉన్న ప్రదేశాల్లో కార్యక్రమాలు నిర్వహించడం సరైన నిర్ణయం కాదు" అని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రజల్లో ఇప్పటికే అనుమానాలున్న ఆశ్రమంలో శిక్షణ శిబిరం నిర్వహించడం వల్ల పార్టీపై ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇంకొంతమంది మాత్రం ఇది కేవలం సౌకర్యాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయం కావచ్చని చెప్పినా, ఆ వాదనను ప్రతిపక్షాలు ఖండిస్తున్నాయి. "సౌకర్యాల పేరుతో వివాదాస్పద ప్రదేశాలను సమర్థించడం కుదరదు" అని విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు, ఈ అంశంపై బీజేపీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ రాకపోవడం అనుమానాలను మరింత పెంచుతోంది. పార్టీ నాయకత్వం ఈ నిర్ణయంపై స్పష్టత ఇవ్వాలని రాజకీయ వర్గాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వివాదాల చరిత్ర ఉన్న ఆశ్రమాన్ని ఎందుకు ఎంపిక చేశారు? పార్టీ ఉన్నత స్థాయి నాయకత్వం పూర్తి వివరాలు తెలుసుకుందా? ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకున్నారా? లేక ఇది కావాలనే తీసుకున్న రాజకీయ నిర్ణయమా మొత్తంగా, కల్కి ఆశ్రమంలో బీజేపీ శిక్షణ శిబిరం నిర్వహణ అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రదేశం ఎంపికపై స్పష్టత రాకపోతే ఈ వివాదం మరింత ముదిరే అవకాశముంది.

## శ్రీనివాసమంగాపురంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వసంతోత్సవాల వైభవం..!
## మే 07 నుండి 09 వరకు ఉత్సవాలు..
## మే 08న స్వర్ణ రథోత్సవం..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక వసంతోత్సవాలు మే 07 నుండి 09వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మే 08న సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు స్వర్ణ రథంపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ, భక్తులకు దివ్య దర్శనమిస్తారు. ఈ మహోత్సవం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని ప్రసాదించనుంది. ప్రతి రోజు ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపు చేసి మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం, అనంతరం సాయంత్రం ఊంజల్ సేవ, వీధి ఉత్సవాలు నిర్వహిస్తారు. తొలి రెండు రోజుల పాటు శ్రీవారు ఉభయనాంచారులతో కలిసి వసంతోత్సవాలలో పాల్గొనడం విశేషం. చివరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారితో పాటు శ్రీరామచంద్ర మూర్తి, సీత, లక్ష్మణ, ఆంజనేయస్వామి, అలాగే శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను వేంచేపుగా తీసుకువచ్చి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు. వసంత ఋతువులో లభించే పుష్పాలు, ఫలాలతో స్వామివారిని ఆరాధించడం ద్వారా భక్తులు దివ్యానుగ్రహాన్ని పొందడమే ఈ వసంతోత్సవాల అంతరార్థమని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా మే 07 నుండి 09వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణోత్సవం ఆర్జిత సేవను, అలాగే మే 07న తిరుప్పావడ సేవను టీటీడీ రద్దు చేసింది.

## మిట్టపాళెం లో నితిన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
గ్రామస్థులకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో మండలంలోని మిట్టపాళెంలో , వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మావిళిరెడ్డి నితిన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతికి చెందిన ప్రముఖ సహస్ర ఆసుపత్రి సౌజన్యంతో గ్రామంలోనిప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శారద, డాక్టర్ జగదీష్ గుండె సంబంధిత సమస్యలు, బీపీ, షుగర్, థైరాయిడ్, మోకాళ్ల నొప్పులు, డెంగీ, మలేరియా, టైఫాయిడ్, కీళ్ల నొప్పులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక చికిత్సలను అందజేశారు. సుమారు 130 మంది ఈ వైద్య సేవలను ఉపయోగించుకున్నట్లు నిర్వాకులు తెలిపారు. వారికి విలువైన మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఇందులో కొంత మంది రోగులను తిరుపతి ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగిందని, వారికి మరింత మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ యువ నేత నితిన్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామస్తుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా యువతతో కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. తరచూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో యువత ముందు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హేమేంద్ర కుమార్ రెడ్డి,సీనీయర్ మేనేజర్ మురళీకృష్ణ, ఇంఛార్జ్ సురేష్, పీఆర్‌ఓ చంద్రశేఖర్, వంశీ, వినయ్, హేమేంద్ర, జగదీష్, యశ్వంత్, కమల్, సంపత్, దేవ, రవికిషోర్‌తదితరులుపాల్గొన్నారు.

## స్వర్ణముఖి నదిలో అక్రమ కట్టడాలు - అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీలో ప్రవహిస్తున్న స్వర్ణముఖి నదిలో అక్రమ కట్టడాలు వెలసుతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నది బఫర్ జోన్‌ను కూడా పట్టించుకోకుండా, నది ప్రవాహ మార్గంలో మట్టి పోసి భూమిని సదరం చేసి దానిపై ఐదు అంతస్తుల భవనం నిర్మించడం గమనార్హంగా మారింది. ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత పంచాయతీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల నది సహజ ప్రవాహానికి అంతరాయం కలిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వర్ణముఖి నదిని పూడ్చివేస్తూ జరుగుతున్న ఆక్రమణలను వెంటనే అడ్డుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నది పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ అంశంపై స్పందించి, అక్రమ కట్టడాలను తొలగించి నదిని కాపాడేందుకు చొరవ చూపాలని కోరుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

మే రెండవ తేదీ న సత్తి వేడు పట్టణంలోని బేరసిటి కళ్యాణ మండపం వద్ద జరిగిన జిల్లా 10వ మహాసభలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా తలారి బాలకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి జనార్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే వాళ్ళ సమస్యలు పరిష్కారం కొరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు జిల్లాఅధ్యక్షులుగా తలారి బాలకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి జనార్ధన్ జిల్లా ఉపాధ్యక్షులుగా వందవాసి నాగరాజు నలుగురి రమణయ్య ,కలపాటి గురవమ్మ జిల్లా సహాయ కార్యదర్శులుగా రాజగోపాల్ ,అముదా, వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులుగా కే కృష్ణయ్య, ఎల్లయ్య (సత్యవేడు). సుబ్బయ్య (వరదయ్యపాలెం), బాల గురవయ్య (బుచ్చినాయుడు కండ్రిగ), ఆర్ మురుగేష్ (నాగలాపురం), శంకరయ్య (కెవిబిపురం), రామచంద్రారెడ్డి (పిచ్చాటూరు), టి గురవయ్య ( శ్రీకాళహస్తి) బజ్జ శివయ్య (కోడూరు). లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు మరొక ముగ్గురు సభ్యులనుగా కోఆప్షన్ చేసుకోవాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి బాలకృష్ణ ,దాసరి జనార్ధన్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పటిష్ట అమలుకొరకు, మరియు పేదలకు ఇంటి స్థలాలు పక్కా ఏళ్ల కొరకు సాగు భూమి పట్టాల కొరకు సాగు భూమి కొరకు సత్య వచనం లేకుండా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు సహకారం అందించిన పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.





# గోవర్ధనపురంలో బీజేపీ జెండా ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం







గోవర్ధనపురంలో బీజేపీ జెండా ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ్రాఎచీ మాధవ్ ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమం కేవలం ఒక రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదు---గ్రామీణ స్థాయిలో మార్పు, అభివృద్ధి, మరియు ప్రజల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరగడం ద్వారా పార్టీ శక్తి, క్రమశిక్షణ, మరియు భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన సంకేతం ఇచ్చింది. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు విజయం పట్ల సంబరాలు జరుపుకోవడం, స్వీట్లు పంపిణీ చేయడం ద్వారా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. "మన ఊరు -- మన జెండా" కార్యక్రమం ద్వారా కేంద్రంలోని చీణూా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని పార్టీ సంకల్పం స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం నినాదం కాదు, గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేసే ఉద్యమంగా మారుతోంది. మండల అధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్ (దిలీప్ రాయల్) ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా నిర్వహించబడింది. ముఖ్య అతిథులను డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ఘనంగా సత్కరించారు. దీని ద్వారా స్థానిక నాయకత్వం యొక్క ఆతిథ్యభావం, సమన్వయం ప్రతిఫలించింది. మన ఊరు - మనజెండా కు రాష్ట్ర అధ్యక్షులను గజమాలతో సత్కరించిన ఓ బి సి మోర్చా కార్యదర్శి మురళి సంహరించిన ఓబీసీ మోర్చా మోర్చా కార్యదర్శి మురళిని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మునిసుబ్రహ్మణ్యం, బీసీ నాయకుడు జల్లి మధుసూదన్ లు అభినందించారు. అలాగే స్థానిక టీడీపీ మండల అధ్యక్షుడు పి. యుగంధర్ రెడ్డి పాల్గొనడం రాజకీయ వైవిధ్యాన్ని, సమన్వయాన్ని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ చేసిన ప్రసంగం కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచింది. ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ భారతమే దేశ అభివృద్ధికి పునాది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామాలకు చేరినప్పుడే నిజమైన మార్పు కనిపిస్తుంది. ప్రతి కార్యకర్త ఒక సేవకుడిగా పనిచేసి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి" అని పిలుపునిచ్చారు. ఆయన మాటల్లో బాధ్యత, దృక్పథం, మరియు సేవా భావం స్పష్టంగా కనిపించింది. మొత్తానికి, ఈ కార్యక్రమం బీజేపీకి గ్రామీణ స్థాయిలో బలం చేకూర్చడమే కాకుండా, ప్రజల్లో అభివృద్ధి పట్ల నమ్మకాన్ని పెంచే దిశగా ముందడుగు వేసింది. రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా, గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తేనే ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది అనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా తెలియజేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసివఙ మోర్చా కార్యదర్శిటి సిద్దులయ్య,భాస్కర్ రెడ్డి, శుభరత్నమ్మ, మాజీ మండల అధ్యక్షులుపురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ , బి ప్రసాద్, బుగ్గల ఏసు, మండల ఉపాధ్యక్షులు బుగ్గల సుబ్రమణ్యం, బిగువు నాగేశ్వరావు, మాజీ ఎస్సీ మోర్చా కార్యదర్శి వై అన్వేష్, అంకయ్య, గోపి, జ పురుషోత్తం, జిల్లా కౌన్సిల్ మెంబర్ మునిశేఖర్, ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఆనంద నాయుడు బుచ్చినాయుడు కండ్రిక మండల అధ్యక్షులు దాసరి గురుస్వామి, కేవీపీ పురం మండల అధ్యక్షులు బాబు,బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని గూడూరు ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ అన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధముగా చేనేతలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చిన చేనేతలను తన ఇంటిదగ్గర కలసిన.... గూడూరు ఎమ్మెల్యే రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ...ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తున్న కూటమి ప్రభుత్వంకు కృతజ్ఞతలు. మీ అందరి అభిమానం వలెనే కూటమి ప్రభుత్వం





అధికారంలోకి వచ్చాం అన్నారు. గత ప్రభుత్వం లాగ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు సమయంలో మీకు ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు 200 యూనిట్లు ఉచిత కరెంట్ అందిస్తున్నాం అందరి తరపున మోదీ కి, నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప లోకేష్ కి కృతజ్ఞతలు తెలుతున్నాం అని అన్నారు. చేనేతకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ప్రభుత్వం. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ధన్యవాదాలు తెలిపిన నేతన్నలు.గూడూరు నియోజకవర్గం నందు 332 చేనేత కుటుంబాలకు నేతన్నలు. తన నియోజకవర్గం లోని చెన్నూరు విందూరు కోట మండలాల్లో నేత కుటుంబాలకు

కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల అని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న చేనేతలు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, యువదళపతి నారా అందించి మరో హామీ నిలబెట్టుకున్న కూటమి గూడూరు. ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ ని కలిసి లబ్ధి.కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఉచిత 2008 లను ప్రభుత్వం అందిస్తోందని

ఎందుకుగాను నేతనులు తనను కలిసి అభినందించడం సంతోషకరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రభుత్వం కట్టుబడి చేనేతలకు అండగా వారికి 200 యూనిట్లు ఉచితంగా కరెంటు అందిస్తూ ఉందని అన్నారు గత ఎన్నికల్లో చేనేత కుటుంబాలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ ఆఫీసర్ ప్రసాద్ ,మాజీ చేనేత సొసైటీ అధ్యక్షుడు కటికాల శ్రీనివాసులు,రాజనాల,మధిర.రవి,చలపతి,ఆర్ శ్రీనివాసులు, వెంకటప్పయ్య,చేనేతలు,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## హెచ్ డి ఎఫ్ సి ఆధ్వర్యంలో, స్మైల్ ఫౌండేషన్ వారి సహకారంతో మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ నూతన వాహనం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు అందని ప్రజలకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడం జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



తిరుపతి గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు అందని ప్రజలకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడం ఈ మొబైల్ కేర్ యూనిట్ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో డిఎంహెచ్వో డా. బాలకృష్ణ నాయక్ తో కలిసి మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్. .జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు అందని ప్రజలకు సమగ్ర ప్రాథమిక



ఆరోగ్య సేవలు అందించడం ఈ మొబైల్ కేర్ యూనిట్ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలను ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి, అవసరమైన మందులు మరియు వైద్య సేవలు డాక్టర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆనందంగా ప్రారంభిస్తూ, ఇది గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ రోజు నుండి హెచ్ డి ఫ్ సి బ్యాంక్ సహకారంతో, స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఒక పల్లెటూరుకు వెళ్లి వైద్య సేవలు అందించబడతాయి అని అన్నారు. పట్టణాలకు వెళ్లి చికిత్స పొందలేని పేద ప్రజలకు ఈ మొబైల్ మెడికల్ యూనిట్ ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ జోనల్ హెడ్ నరేష్ బైడిమరి హెచ్ డి ఫ్ సి , నల్లమాటి శ్రీనివాసులు హెచ్ డి ఫ్ సి బ్యాంక్ తిరుపతి ప్లస్ హెడ్, బ్రాంచ్ మేనేజర్ బి. భానుచందర్, మరియు స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేక ఆహ్వానం



ప్రజా భూమి ప్రతినిధి
పెళ్లకూరు
తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు గ్రామం నందు శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీ వేణుగోపాల స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మరియు కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం మూడు రోజులు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు, తాల్వాయిపాడు గ్రామం 18 వ శతాబ్దంలో అప్పటి రాజులు రాజ్య విస్తరణలో భాగంగా, రాజ్య విస్తరణతో పాటు ప్రజలు సుఖసంతోషాలతో రాజ్యము సిరిసంపదలతో తిరుగులేని సామ్రాజ్యాధిపత్యం ఉండేలా ఈ ప్రాంతంలో వేద పండితులచే హోమాలు, క్రతువులు నిర్వహించారని, దానికి ప్రతిఫలంగా అప్పటి రాజులు ఇక్కడ ఉన్న బ్రాహ్మణులకు ఈ ప్రాంతాన్ని అగ్రహారం గా ఇవ్వడం జరిగిందని అందువలన ఈ ప్రాంతంలో వెలసియున్న దైవములను దర్శించుకుని,భక్తులు కోరుకున్న కోర్కెలు తీరతాయన్న నిదర్శనాలు కోకొల్లలు అలాంటి వేద భూమిగా, అగ్రహారం గా పేరు పొందిన తాల్వాయిపాడు గ్రామం నందు నూతనంగా నిర్మితమైన ఈ దేవాలయాన్ని దర్శించుకుని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కోరుచున్నారు మే నెల 6 తారీకు బుధవారం సాయంకాలం 4గంటల నుండి శ్రీ మహాగణపతి పూజతో ప్రారంభమై ఎనిమిదవ తేదీ శుక్రవారం సాయంకాలం స్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, గ్రామోత్సవముతో ముగియును,కార్యక్రమాలు జరుగు మూడు రోజులు అన్న ప్రసాదాలు ఉంటాయని భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించవలసిందిగా గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు కోరుచున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 307 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి -: జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి.ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు రోజ్ మాండ్, అనురాధ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -172, సెర్ప్ -20, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -17, హోం శాఖ- 25, పంచాయతీరాజ్ -22, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ -1, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు -3, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1, సర్వే శాఖ- 11, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -1, కుటుంబ సంక్షేమ శాఖ -1, ఎస్సీ కార్పొరేషన్ -1, విద్యుత్ శాఖ -3, ఆర్టీసీ -1, సివిల్ సప్లైస్- 7, చేనేత మరియు జౌళి శాఖ- 1, కార్మిక శాఖ -1, పాఠశాల విద్యాశాఖ -3, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ -4, జల వనరుల శాఖ -3, ట్రైబల్ వెల్ఫేర్ -1, మైనారిటీ కార్పొరేషన్- 1, ఆర్ అండ్ బి- 1 , టిడ్కో -2, కో-ఆపరేటివ్ సొసైటీస్ -2, గనులు భూగర్భ జలాల శాఖ- 1, టిటిడి -1 మొత్తం 307 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.



## గొల్లపల్లిలో వైభవంగా శ్రీ కావమ్మ దేవత 53వ అగ్నిగుండ మహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి మండలం, గొల్లపల్లి గ్రామం (బి.వి. పురం)లో వెలసిన శ్రీ కావమ్మ దేవత 53వ అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అంజూరు శ్రీనివాసులుకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కావమ్మ దేవతకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. 53 ఏళ్లుగా నిర్విఘ్నంగా జరుగుతున్న. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారు అంజూరు శ్రీనివాసులును అమ్మవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి ఉత్సవాలు నిర్వహించడం వల్ల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో ఉంటారు. నిర్విఘ్నంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసినందుకు ఆలయ కమిటీని మరియు ముఖ్యంగా మునిబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కావమ్మదేవి ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు అక్కుపల్లి వెంకట మహేష్, బాసిరెడ్డి రెడ్డి శేఖర్, ట్రస్ట్ అధ్యక్షులు ఉడమలపాటి మునిబాబు, సెక్రటరీ ఉడమలపాటి మునిమారయ్య, ట్రస్ట్ సభ్యులు ఉడమలపాటి మునికామయ్య పాల్గొన్నారు. వీరితో పాటు పట్టణ ప్రముఖులు శ్రీవారి సురేష్, కంటా ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, ఇతర ట్రస్ట్ సభ్యులు మరియు గొల్లపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక- తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు, మండలంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రేణిగుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఇకపై తమ సమస్యల కోసం కలెక్టరేట్ వరకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి అర్జీలు ఇస్తున్నారని, దీనిని నివారించేందుకు మండల స్థాయిలోనే పరిష్కార వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మెడికల్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ తదితర అన్ని శాఖల అధికారులు ఉదయం నుంచే పాల్గొంటున్నారు. సోమవారం ఉదయం నాటికి మొత్తం 9 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఇందులో 7 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 2 పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. అర్జీలు ఇచ్చిన వారందరికీ తక్షణమే రసీదులను అందజేశామని, నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించకపోతే ఎండార్స్‌మెంట్ ద్వారా కారణాలు తెలియజేస్తామని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారు కాబట్టి, ప్రభుత్వ సెలవులు మినహా మిగతా పని దినాలలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు. సమస్యలు ఉన్నవారు నేరుగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

## మే 6న శ్రీసిటీలో క్యారియర్ ఏసీ తయారీ యూనిట్ శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

మే 6వ తేదీన ప్రముఖ క్యారియర్ ఏసీ తయారీ యూనిట్‌కు రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భూమి పూజ చేయనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శ్రీ సిటీలో శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు హెలిప్యాడ్, భూమి పూజ స్థలం తదితర అవసరమైన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, శ్రీ సిటీ ఎండీ రవి సన్నారెడ్డి లతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమెరికాకు చెందిన ప్రముఖ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సిటీలో భారీ పరిశ్రమ స్థాపనకు సిద్ధమైందన్నారు. గృహేతర అవసరాలకు అనువైన ఆధునిక ఏసీ ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం మే 6న ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, అలాగే సంస్థ సీఎండీ డేవిడ్ గిట్‌లిన్ కూడా పాల్గొననున్నారని పేర్కొన్నారు.. శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. హెలిప్యాడ్, భూమి పూజ స్థలం తదితర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మరియు శ్రీ సిటీ ఎండీతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ విక్రమ్ తహసీల్దార్, పరిశ్రమల శాఖ, శ్రీసిటీ, క్యారియర్ సిబ్బంది , పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ పనిచేస్తుంది,బిబిరేణిగుంట తాసిల్దార్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి జిల్లా రేణిగుంట మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాసిల్దార్ శ్యాం ప్రసాద్, ఎంపీడీవో రవిచంద్ర, పిఓపిఆర్డి ప్రభువు రావు, ప్రభుత్వ శాఖల అధికారుల సమక్షంలో నిర్వహించారు. వివిధ సమస్యలపై మండలంలోని 19 పంచాయతీల నుంచి ప్రజలు అర్జీలను అధికారులకు అందజేశారు. అనంతరం తాసిల్దార్ శ్యాం ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనే మంచి కార్యక్రమం ఎప్పటి నుంచో ఉందని కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి సమస్యల పరిష్కార అర్జీలను అక్కడికి వెళ్లి ఇవ్వడం జరుగుతుందని, కానీ ఇప్పుడు మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించవలసిందిగా ఆదేశాలను జారీ చేశారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రజల నుంచి 9 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 7 అర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినదని 2 పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినదని తెలిపారు. అర్జీదారులకు రసీదు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం నిర్ణయించిన నిర్దేశ సమయంలోపు వారి సమస్యలనుపరిష్కరించ లేకపోతే ఎండోర్స్మెంట్ ద్వారా వారికి తెలియజేస్తామని తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం జరుగుతుందని, రేణిగుంట మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తుడా చైర్మన్‌ను కలిసిన శ్రీ బాలాజీ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్: కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణపై వినతి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని బాలాజీ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్‌కు సంబంధించిన పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి, వినతి పత్రం సమర్పించారు.

అసోసియేషన్ పరిధిలోని సుమారు 320 మంది సభ్యుల సంక్షేమం, సమావేశాల నిర్వహణ కోసం ఒక కమ్యూనిటీ హాల్‌ను మంజూరు చేయాలని కోరారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా, కొత్తగా వస్తున్న బిఎస్ -6 వాహనాల రిపేర్ మరియు మెకానిజంపై మెకానిక్కులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక 'స్కిల్ డెవలప్‌మెంట్' శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. మాట్లాడుతూ:టూ వీలర్ మెకానిక్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. సాంకేతిక మార్పుల వల్ల మెకానిక్ లు ఇబ్బంది పడకుండా ప్రభుత్వ పరంగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలపై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్, సెక్రటరీ హరి ప్రసాద్, ట్రెజరర్ సాహెత్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రేణిగుంట రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన బిబిఎమ్మార్వో శ్యాం ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను తాసిల్దార్ శ్యాం ప్రసాద్,ఎంపీడీవో రవిచంద్ర టీడీపీ పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. పనులను వేగవంతం చేసి సమయానికి పూర్తిచేయాలని తాసిల్దార్ శ్యాం ప్రసాద్ సూచించారు.

## వైభవంగా శ్రీ కావమ్మ దేవత 53వ అగ్నిగుండ మహోత్సవం

### పాల్గొన్న శ్రీ ప్రతాప్ స్వామీజీ

ప్రజా భూమి ప్రతినిధి, శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి మండలం, గొల్లపల్లి గ్రామం (బి.వి. పురం)లో వెలసిన శ్రీ కావమ్మ దేవత 53వ అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీలిపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన స్వామీజీకి ఆలయ ఆలయ అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ స్వామీజీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు



## గిరిజనులకు ఇంటిపట్టాలు ఇప్పించండయ్యా

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.



కంచరపాలెం మాజీ సర్పంచ్ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దశరథన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు గిరిజనులు వినతి ఇంటిపట్టాల కోసం పదేళ్లుగా పోరాడుతున్నాం.. కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నాం. అధికారులకు మొర పెట్టుకుంటూనే ఉన్నాం.. అధికారులు మారుతున్నారు తప్ప మాకు ఇంటిస్థలాలు మాత్రం మంజూరు చేయడం లేదు. ఇప్పటికైనా కరుణించి ఇంటిస్థలాలు ఇప్పించండయ్యా అంటూ కంచరపాలెం గిరిజనులు మాజీ సర్పంచ్ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దశరథన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సుధీర్ రెడ్డికి వినతి పత్రం అందించారు.. సోమవారం వరదయ్యపాలెం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో గిరిజనులు ఈ మేరకు తహశీల్దార్ సుధీర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఇంటిపట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా పక్కాఇళ్లు మంజూరు కాకపోవడంతో పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ సుధీర్ రెడ్డి స్పందిస్తూ గిరిజనుల ఆధార్ కార్డులు ఇంటిపన్ను, కరెంట్ బిల్లు రసీదులతో సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఇంటిపట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ ప్రశంసలు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు. సోమవారం మదనపల్లె కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారి కృషి, పట్టుదల, క్రమశిక్షణనే ఈ విజయానికి కారణమని ప్రశంసించారు. జిల్లాలో ఈసారి సాధించిన 10వ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని అన్నారు. ఇంటర్‌మీడియట్‌లో తమ ఆసక్తి, లక్ష్యాలకు అనుగుణంగా సబ్జెక్టులను ఎంపిక చేసుకుని, స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అభినందించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు: ఆర్.డి. వైష్ణవి -- 595/600, జెడ్పీ ఉన్నత పాఠశాల, కోటపల్లి బాలికలు (పీలేరు మండలం) జి. ఆది విష్ణు -- 592/600, వివేకానంద మునిసిపల్ హైస్కూల్, మదనపల్లె జి. కీర్తన -- 591/600, ఏపీ మోడల్ స్కూల్, చిన్నమండెం డి. అఖిల -- 591/600, ఏపీ మోడల్ స్కూల్, పెనగలూరు, ఎన్. సుష్మా తాజ్ -- 590/600, జెడ్పీ ఉన్నత పాఠశాల, మాసాపేట (రాయచోటి మండలం) జిల్లా యంత్రాంగం తరపున విజేతలందరికీ కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనురాధ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి పాడావు మృతి - నష్టపరిహారం కోరుతున్న పాడి రైతు

ప్రజా భూమి ప్రతినిధి -- బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో ని కారణమెట్ట పంచాయతీకి చెందిన చేరివి చిన్న గంగయ్యకు చెందిన పాడావు సోమవారం మధ్యాహ్నం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. వివరాల ప్రకారం, పశువులు మేతకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వినాయక స్వామి దేవాలయం సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద తీగలు క్రిందకు వేలాడుతూ ఉండగా, అవి పాడావుకు తగలడంతో అది అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో తనకు కనీసం రూ. 40 వేల నుంచి రూ. 60 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు చిన్న గంగయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. పాడావు మృతి చెందిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు మృత పశువుకు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేస్తామని తెలిపారు. అనంతరం బాధిత రైతు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే తన పాడావు మృతికి కారణమని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్‌ను కోరారు. ఇదిలా ఉండగా, నష్టం పొందిన దళిత రైతు కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తున్న కుమారుడు నారాయణరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



ఆకలితో ఉన్నవారికి పట్టేడు అన్నం పెట్టడం మించిన పుణ్యం లేదు అని పెద్దలు చెబుతుంటారు. సరిగా ఇదే సూత్రని పాటిస్తూ, తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ్ వీరబాద్ర స్వామి దేవాలయంలో గత 37 ఏళ్ళ నుండి అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సేవ ఏజ్ఞానికి సుమారు 37 ఏళ్ళ క్రితం బీవీ రాఘవరెడ్డి అనే వేక్తి అన్న సంతర్పణ చేసారు. ప్రారంభం లో కేవలం 6 మందికి అన్నదానం చేయడం ప్రారంభించిన అయన తన శక్తి మేరకు ప్రతీ వారం దీనిని నిర్వహించారు. కాలక్రమేణా రాఘవ రెడ్డి మరణానించడంతో ఆహ్ భాద్యతను అయన కుమారుడు నారాయణరెడ్డి తన బుజాలపై వేసుకున్నారు. ప్రస్తుతం ప్రతీ సోమవారం సుమారు 250 మందికి పైగా ఇక్కడ అన్నదానం జరుగుతోంది. దాత నారాయణరెడ్డి తన తండ్రి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని దశాబ్దాలుగా ఎక్కడ ఆటంకం కలకుండా నిర్వాహిస్తూ అందరి మనన్లు పొందుతున్నారు. ఈ పుణ్య కార్యక్రమం లో వినోద్ మోక్షన్ శివ తదితరులు సేవ దృక్పధంతో సహకరిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.

# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, మే 05, 2026

12


# నీటి సరఫరాకు జిల్లాకు రూ.1 కోటి

**సులభతరంగా వాహన రిజిస్ట్రేషన్లు**

**అదనపు వాహన రిజిస్ట్రేషన్ అథారిటీగా వాహన డీలర్లు**

**ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై సలహా మండలి**

**వివిధ శాఖలపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సరఫరా సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నీటి సరఫరా కోసం జిల్లా కలెక్టర్లకు రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. కొరత ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. బోర్లు కూడా మరమ్మతులు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేలా వాహన డీలర్లను అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తించేందుకు సీఎం ఆమోదాన్ని తెలియచేశారు. వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందించే పౌరసేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం మరింత పెంచేందుకు, సమర్థంగా వినియోగించేందుకు వీలుగా నిపుణులతో కూడిన సలహా మండలి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో డ్రోన్ల వినియోగం పెంచేలా ఓ వర్క్‌షాప్ నిర్వహించాలని సీఎం సూచనలు చేశారు. మైనింగ్ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించేందుకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను వినియోగిస్తున్న తీరును అధ్యయనం చేసి ఏపీలోనూ అమలు చేసేలా చూడాలన్నారు. అవేర్ సాంకేతికతను వినియోగించుకుని వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు ఉపశమనం కలిగేలా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్‌ను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. స్వచ్ఛంధ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు.

**అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్ లైన్లోనే**

ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందించే వివిధ పౌర సేవలు మెరుగ్గా అందించేందుకు ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవల్లో మెరుగైన ప్రజాభిప్రాయం కోసం పబ్లిక్ కనెక్ట్ అనేది కీలకమని సీఎం స్పష్టం చేశారు. ప్రజల్లో విశ్వాసాన్ని, క్రెడిబిలిటీని పెంచేలా ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రతీ ప్రభుత్వ శాఖ నిర్దేశిత ప్రమాణాలకు తగినట్టుగా పనిచేయాల్సిందేనని ముఖ్య మంత్రి సూచించారు. పంటలకు ధర విషయంలోనూ రైతులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు మార్కెట్‌ను విశ్లేషించి తగిన చర్యలు చేపట్టాల్సిందిగా ఆర్టీజీఎస్ అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షించేలా సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజుల పాటు, హెచ్ ఓడీలు 6 రోజుల పాటు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు 7 క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని నిర్దేశించారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కాల్ సెంటర్ ద్వారా వివరాలను సేకరించాలని సీఎం సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఉత్తమ విధానాలు అనుసరించాలన్నారు. అధికారులు ఏ అంశంలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారో అక్కడ మంచి ఫలితాలు వస్తున్నాయని.. మిగిలిన చోట్ల కూడా ఇదే చొరవ చూపాలన్నారు. అత్యవసర సేవలు మినహా ప్రభుత్వ శాఖలు అందించే మిగతా అన్ని సేవల్ని ఆన్ లైన్ లో అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిసిన తర్వాత అవేర్ ద్వారా వచ్చే డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాలను మత్స్యకారులకు అందజేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఈ సమీక్షకు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# సుల్తానగరం చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కుంచే నాని



**అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. సిబ్బందికి మార్కెట్ కమిటీ చైర్మన్ హెచ్చరిక**

**రైతులకు నష్టం కలిగిస్తే సహించేది లేదు: కుంచే దుర్గాప్రసాద్**

ప్రజాభూమి రూరల్ మచిలీపట్నం
మార్కెట్ కమిటీ పరిధిలోని సుల్తానగరం చెక్ పోస్ట్‌ను చైర్మన్ కుంచే నాని (దుర్గాప్రసాద్) సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద జరుగుతున్న కార్యకలాపాలను, రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తుల నుంచి వసూలు చేస్తున్న సెస్, రవాణా అనుమతులపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అప్రమత్తంగా ఉండాలి.. అక్రమాలను అడ్డుకోవాలిచెక్ పోస్ట్ పరిశీలన అనంతరం చైర్మన్ కుంచే నాని మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ ఆదాయానికి గండి కొట్టేలా ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగానిరంతర నిఘా చెక్ పోస్ట్ దాటి వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు.సిబ్బంది జవాబుదారీతనం విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు.ఆదాయ వృద్ధిపై దృష్టిప్రభుత్వ నిబంధనల ప్రకారం వసూలు చేయాల్సిన ఫీజుల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని ఆయన సూచించారు. మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంచడం ద్వారా రైతులకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కుంచే నాని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా రైతుల పక్షపాతిగా పనిచేస్తాం. మార్కెట్ కమిటీ నిధులను దుర్వినియోగం కాకుండా కాపాడటమే మా లక్ష్యం. కుంచే నాని (దుర్గాప్రసాద్), మార్కెట్ కమిటీ చైర్మన్ఈ పర్యటనలో మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# షుగర్ పేషెంట్లకు ఉదయాన్నే బ్లడ్ శాంపిల్స్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

జనసేన నాయకులు..



ప్రజాభూమి కృత్తివెన్ను
లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో షుగర్ పేషెంట్లకు ఏమీ తినకుండా( ఫాస్టింగ్) ఇచ్చే బ్లడ్ శాంపిల్ లను తీసుకునే విధంగా ప్రాథమిక వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఇదే సమస్యపై గతంలో 03/06/2023న అధికారులకు విన్నవించు కున్నప్పటికిని ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని జనసేన నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఉన్నతాధికారులు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్య సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన క్రియాశీల సభ్యుడు పులగం యుగంధర్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు పులగం శ్రీనివాస్, జనసేన కృత్తివెన్ను మండల ప్రధాన కార్యదర్శి మరియు లక్ష్మీపురం పిఏసిఎస్ డైరెక్టర్ కాజా మణికంఠ, కార్యదర్శి కొప్పినేటి ఆదిశేషు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ ల దోపిడి.. సామాన్యుడు వైద్యం చేయించుకోలేని దుస్థితి

ప్రైవేట్ హాస్పటల యాజమాన్యం వైద్యాన్ని వ్యాపారంగా మారుస్తూ ఒక సామాన్యుడు వైద్యం చేపించుకోలేని పరిస్థితి




ప్రజాభూమి నందిగామ:
నందిగామ ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ వైద్యశాలలో వాటిపై అధికారుల నియంత్రణ కొరవడింది కారణం...ప్రతి వైద్యశాలని తనిఖీ చేయాల్సింది ఉండగా చాటుమాటుగా తనిఖీ చేసినట్టు గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారం సాగిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు బహిరంగంగానే గుసగుస లాడుకుంటున్నారు. ఒక రోగికి రోగం ఒకటి పది రక్త పరీక్షలు... అదేమిటని అడగగా అన్ని టెస్టు చేస్తేనే రోగనిర్ధారణ తెలుస్తుందని వైద్యులు అంటున్నట్టు రోగులు వాపోతున్నారు.రోగి రోగం వచ్చి హాస్పిటల్ కి వెళితే రోగాన్ని తగ్గించకుండా రోగాన్ని మొదట పెంచి తరువాత తగ్గించి సొమ్ము చేసుకుంటున్నా హాస్పటల్ యజమాన్యం.ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం రక్త పరీక్షా కేంద్రాల యాజమాన్యం, స్కానింగ్ సెంటర్ల యాజమాన్యం, కుమ్మక్కై రోగుల రక్తాన్ని పీల్చుకు తాగుతున్న వైనంరక్త పరీక్ష కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రేటు కాకుండా ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని రోగులు వాపోతున్నారు.ప్రైవేట్ హాస్పిటల్స్ లో రక్తపరీక్ష కేంద్రాలలో, స్కానింగ్ సెంటర్లలో సౌకర్యాలు నిల్లు దోపిడీ ఫుల్లుఇంత జరుగుతున్న నందిగామ ప్రాంతంలో 'డి ఎం హెచ్ ఓ' అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. నందిగామ ప్రాంతంలో ఇంతవరకు హాస్పిటల్స్ ను వైద్య జిల్లా అధికారి తనిఖీ చేసిన దాఖలు లేవు..ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి నందిగామ ప్రాంతంలో విస్తృత తనిఖీ నిర్వహించి రోగులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# స్టార్టప్‌లకు ప్రోత్సాహం.. ఆవిష్కరణలకు వేదిక

**- ఇగ్నైట్ సెల్‌లో ఆర్‌టీఐహెచ్ స్టార్టప్ ప్రదర్శన**

**- యువ ఆవిష్కర్తలకు కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) ద్వారా యువ ఆవిష్కర్తలను ప్రోత్సహిస్తూ స్టార్టప్‌ల ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు చే యూతనందిస్తున్నామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో ఇగ్నైట్ సెల్ లో సోమవారం ఆర్‌టీఐహెచ్ ఆధ్వర్యంలో స్టార్టప్ ఉత్పత్తుల ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి, స్టార్టప్‌లు రూపొం దించిన వినూత్న ఉత్పత్తులను పరిశీలించారు. క్యామార్టెస్, సాయిల్ స్మార్ట్, అయోధ్య ఆర్గానిక్ ఫార్మ్స్, హ్యాండ్‌మేడ్ గ్యాలరీ, కైవల్య జూట్ క్రియేషన్స్ వంటి స్టార్టప్‌లు తమ ఉత్పత్తులను ప్రదర్శిం చాయి.

ఈ ప్రదర్శన ద్వారా ప్రాంతీయ స్థాయిలో ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, స్టార్టప్‌ల ను ప్రోత్సహించడంలో ఆర్‌టీఐహెచ్ చేస్తున్న కృషి వెల్లడైంది. యువ పారిశ్రామికవేత్తలు తీసుకొ స్తున్న ఆవిష్కరణలను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు స్టార్టప్‌ల అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఒక కుటుంబం-ఒక పారిశ్రా మికవేత్త లక్ష్యాలకు అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐహెచ్ విజయవాడ సీఈవో జి.కృష్ణన్, ఆర్‌టీఐహెచ్ ప్రోగ్రామ్ అసోసియేట్స్ అనిల్ కుమార్ మున్నంగి, ఇమ్మానుయేల్, సురేఖ పాల్గొన్నారు.



# యూరియా పంపిణీలో పారదర్శకత.. యాప్ ద్వారానే ఎరువుల సరఫరా

**సాగులో మార్పు రావాలి.. నేలతల్లిని కాపాడుకోవాలి**

**మచిలీపట్నం మార్కెట్ యార్డ్ వేదికగా ప్యాక్స్ బాధ్యులకు అవగాహన సదస్సు**

మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోని వ్యవసాయ కార్యాలయం మరియు భూసార పరీక్షా కేంద్రంలో సోమవారం కీలక సమావేశం జరిగింది. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పర పతి సంఘాల (ప్యాక్స్) కార్యదర్శులు, ముగ్గురు సభ్యుల కమిటీ అధ్యక్షులకు యూరియా వినియోగం - పంపిణీ అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.కొత్త యాప్ ద్వారానే యూరియా కోటా వచ్చే ఖరీఫ్ సీజన్‌లో మచిలీపట్నం మండల వ్యాప్తంగా సాగయ్యే దాదాపు 20 వేల ఎకరాల వరి సాగుకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మండల వ్యవసాయ అధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ఎరువుల పంపిణీలో అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం ఈ సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.సిఫార్సు మేరకే సరఫరా రైతులు సాగు చేసే వరి, వేరుశనగ పంటల విస్తీర్ణాన్ని బట్టి, మండల పరిశోధనా విస్తరణ మండలి సూచించిన పరిమాణంలోనే యూరియా పంపిణీ జరుగుతుంది. రైతులు ఎంత మేర పంట వేస్తున్నారో దానికి అనుగుణంగానే యాప్ ద్వారా ఎరువులు కేటాయిస్తారు.ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడి కోసం ఎకరాకు పరిమితికి మించి యూరియా బస్తాలు వాడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. కేవలం వ్యవసాయ శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు మాత్రమే ఎరువులు వాడాలని ఆయన స్పష్టం చేశారు.ప్రకృతి సేద్యమే మార్గం కుంచే నానిమార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని మాట్లాడుతూ, రసాయన ఎరువుల అతి వినియోగం వల్ల నేల సారం పూర్తిగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూమిని కాపాడుకోవడానికి రైతులు క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, నాయకులు బసవయ్య, నెలకురు, ప్యాక్స్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మరియు వివిధ గ్రామాల సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో సోమవారం ప్రధాన మంత్రి టీ బి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఘంటసాల తిలక్ అనే వ్యక్తి టీబీ మందులు వాడుతున్న పేషంట్లకు పౌష్టికాహారం అందజేయడం జరిగినది. టీబీ మందులు వాడుతున్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. మరియు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ , జిల్లా టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ ,పి పి ఎమ్ లీలా కుమార్, మరియు కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి పెట్టండి



**- సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలి**

**- కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు 98 అర్జీలు: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ లక్ష్మీశ.. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 98 అర్జీలు రాగా.. వీటిలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 29 అర్జీలు, రెవెన్యూకు సంబంధించి 21 అర్జీలు, పోలీసు శాఖకు 12, పంచాయతీరాజ్‌కు 9 అర్జీలు వచ్చాయి. డీఆర్‌డీఏకు 8, పౌర సరఫరాలు, ఏపీ ఎస్ ఆర్టీసీలకు మూడు చొప్పున, విద్య, విద్యుత్ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, రవాణా, బీసీ సంక్షేమం, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ, కార్మిక, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఆర్ అండ్ బీ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా స్థాయి అధికారులు నిర్దేశ గడువులోగా అర్జీల పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారులకు సకాలంలో సమాచారం అందిస్తూ పారదర్శకత పాటించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశా రు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సీట్లు కేటాయింపు**

**దేవస్థాన పాలక మండళ్లలో సభ్యులుగా అవకాశం**

**త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు**

**విద్యతోనే కురుబలు శాసించే స్థాయికి... : మంత్రి సవిత**

**కుప్పం కోడెల్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత**

**ఆలయంలో ప్రత్యేక పూజలు**



ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం/చిత్తూరు :
టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు దేవస్థాన బోర్డు సభ్యులగానూ కురుబలకు అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం కేంద్రంలో జరుగుతున్న కోడెల్ల రాయస్వామి ఉత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కోడెల్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. గతేడాది జరిగిన ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేసి, ఆలయ అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయల కల్పించారన్నారు. కురుబల తరఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రాధాన్యం.. .టీడీపీ ఆవిర్భావం నుంచి కురుబలకు రాజకీయ ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. 2014 సాధారణ ఎన్నికల్లోనూ కురుబలకు రెండు ఎంపీలు, ఒక ఎమ్మెల్యేగా సీట్లు ఇచ్చి గెలిపించుకున్నారన్నారు.

కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అవకాశమిచ్చి ప్రోత్సాహిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కురుబల అధికంగా ఉన్నచోట్ల టీడీపీ తరఫున ఎన్నికల బరిలో దింపనున్నట్లు తెలిపారు. పలు దేవస్థాన బోర్డుల్లోనూ కురుబలకు సభ్యులుగా అవకాశమివ్వనున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇలా అన్నింటా కురుబలకు టీడీపీ ప్రోత్సాహంతో రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందన్నారు. గుడికట్ల పూజా రులకు త్వరలోనే గౌరవ వేతనాలు అందించనున్నామన్నారు. గుడి కట్ల దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు. విద్యతోనే శాసించే స్థాయికి... విద్యతోనే అన్ని రంగాల్లోనూ ముందంజ వేయొచ్చునని, శాసించే స్థాయికి చేరుకోవొచ్చునని మంత్రి సవిత తెలిపారు. కురబలు తమ బిడ్డలకు ఉన్నత విద్య చదివించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థల్లో ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. పేదలు, బీసీల విద్య కోసం అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యలో కురుబల రాణించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట ఎమ్మెల్సీ శ్రీకాంత్, కురబ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున. ఇతర కురుబ సామాజిక ప్రతినిధులు, వర్గీయులు అదిక సంఖ్యలో ఉన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లు,నిధుల అంచనాలపై ఎమ్మెల్యే లు,అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

- హాజరైన మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు,మున్సిపల్ కమిషనర్లు,అధికారులు
- ఆయా మున్సిపాలిటీల వారీగా చేపట్టాల్సిన పనులు,అవసరమయ్యే నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించిన అధికారులు
- ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు
- పుష్కరాలకు తరలి వచ్చే భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు



ప్రజా భూమి ప్రతినిధి – అమరావతి

గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.వచ్చే ఏడాది జరిగే పుష్కరాల కోసం సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేస్తామని చెప్పారు.పుష్కరాల్లో మున్సిపల్ శాఖ తరపున చేపట్టాల్సిన పనులు,నిధుల అంచనాలపై మంత్రి నారాయణ సమీక్ష చేశారు.తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో ఈ సమావేశం జరిగింది.2015 లో జరిగిన గోదావరి పుష్కరాలకు కేవలం 3 నెలల ముందే పనులు చేపట్టామని...ఈసారి సుమారు ఏడాది ముందుగా పనులు ప్రారంభించి పక్కగా పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. రాజహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు కొవ్వూరు,నిడదవోలు,మండపేట మున్సిపాలిటీల పరిధిలో చేపట్టాల్సిన పనులు, వాటికి అవసరమయ్యే నిధుల వివరాలతో అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు...ఆయా పట్టణాల్లో ప్రయారిటీ ప్రకారం పనులు చేపట్టాలని మంత్రి సూచించారు..ముందుగా రోడ్లు,డ్రైన్ల తో పాటు తాగు నీరు,పార్కుల పనులు చేపట్టాలని చెప్పారు..నిధుల అంచనాలపై పూర్తి స్పష్టత వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు అనుమతితో పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.మరోవైపు ఇరిగేషన్,దేవదాయ శాఖ కూడా ఇప్పటికే పనులు ప్రారంభించినట్లు మంత్రి చెప్పారు..త్వరలో పుష్కరాలకు సంబంధం ఉన్న అన్ని శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.

ఈ సమావేశానికి టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి,జోగేశ్వర రావు,బత్తుల బాలరామకృష్ణ, ముప్పిడి వెంకటే శ్వర రావు,మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్,డైరెక్టర్ సంపత్ కుమార్,పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్, రాజమహేంద్రవరం,కొవ్వూరు,నిడదవోలు,మండపేట, మున్సిపల్ కమిషనర్లు,అధికారులు హాజరయ్యారు.

## వెలేరుపాడులో గాలివాన బీభత్సం

రహదారులు పైన పడిన వృక్షాలు

నిలిచిపోయిన వాహనాలు



ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలో సోమవారం రాత్రి సంభవించిన గాలి వాన కారణంగా రహదారుల వెంట వృక్షాలు విరిగిపడి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ అకాల వర్షం కారణంగా రుద్రం కోట వేలేరుపాడు మధ్య వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీనితో సుదూర ప్రాంతాల నుంచి అటువైపుగా వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

## ఎరువులు,విత్తనాలు మరియు పురుగు మందులు డీలర్స్ తో సమీక్ష సమావేశం

- రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచండి.
- వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి – పులివెందుల

సోమవారం నాడు మినీ సచివాలయంలోని వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో పులివెందుల మండలంలోని ఎరువులు ,విత్తనాలు మరియు పురుగుమందుల దుకాణదారులతో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువు లు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులకు కొరత లేకుండా సరఫరా చేయాలని డీలర్లను ఉద్దేశించి తెలిపారు అదే విధంగా ఎరువుల దుకాణదారులు రైతులకు సరఫరా చేసే ఎరువులను బయోమెట్రిక్ విధానం ద్వారా ఈ పాస్ మిషన్ ద్వారా సరఫరా చేయాలని సంబంధిత రిజిస్టర్లు ,రికార్డులు ఎప్పటికప్పుడు సంబంధిత వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వం కేటాయించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆయన తెలిపారు పులివెందుల వ్యవసాయ డివిజన్ వ్యాప్తంగా సుమారు 500 మెట్రిక్ టన్నులు యూరియా,600 మెట్రిక్ టన్నులు ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు అవసరమైన సమయంలో సరఫరా చేయాలని ఆయన డీలర్లను ఉద్దేశించి తెలిపారు. అదేవిధంగా రూల్స్ అతిక్రమించిన దుకాణదారుల పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, పులివెందుల మండలంలోని ఎరువుల ,విత్తనాలు మరియు పురుగు మందుల దుకాణదారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సమక్షంలో బీజేపీ శ్రేణుల సంబరాలు

- బెంగాల్‌లో బీజేపీ గెలుపు...దేశానికి మలుపు
- బీజేపీ గెలుపు...శ్రీకాళహస్తిలో విజయోత్సవ వేడుకలు
- శ్రీకాళహస్తి బీజేపీ విజయోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు
- కోలా ఆనంద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, అసెంబ్లీ పార్టీ కన్వీనర్

ప్రజా భూమి ప్రతినిధి–శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని బెరివారి మండపం కూడలి వద్ద కోలా ఆనంద్ నేతృత్వంలో భారీ స్థాయిలో విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సంబరాలకు రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి విజయోత్సవాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, భారత్ మాతా కీ జై, జై బీజేపీ జై జై బీజేపీ, జై శ్రీరామ్, నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి, పీవీఎన్ మాధవ్ నాయకత్వం వర్ధిల్లాలి, కోలా ఆనంద్ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు నింగిని అంటే విధంగా స్లొగన్స్ చేస్తూ, స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కారు వలన వెస్ట్ బెంగాల్ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేస్తే.. మమత బెనర్జీ వెస్ట్ బెంగాల్ ని భ్రష్టుపట్టించారు. బంగ్లాదేశ్ నుంచి రోంగ్యోహాలను రప్పించిన మమత బెనర్జీ రాజకీయ కాలుష్యంతో రాష్ట్రాన్నే కాదు.. దేశానికే భద్రత లేకుండా కలుషితం జరిగిందన్నారు. ఈ గెలుపు బెంగాల్ అభివృద్ధికీ మలుపు అని హితవు పలికారు. కోలా ఆనంద్ ఎల్లప్పుడూ ప్రజల్లో ఉన్న బీజేపీ నేతని, పార్టీ అభివృద్ధిలోనూ, ప్రజాసేవలోనూ కి పుచ్చుకున్న ప్రజానేతని కోలా ఆనంద్ ని రాష్ట్ర అధ్యక్షులు కితాబిచ్చారు. దానికి ముందు స్థానిక మధు హోటల్ నుంచి మాధవ్ ని ఘనంగా స్వాగతం పలికి ర్యాలీగా బెరివారి మండపం వద్దకు చేరుకుని సంబరాలు చేసుకున్నారు. తదుపరి శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి దర్శనం చేసుకుని, వేదపండితుల చేత ఆశీర్వాదం పొందడం జరిగింది. అనంతరం నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ చేతులు మీదుగా ప్రారంభించి, పార్టీ జెండాను ఎగురవేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు



సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, నాగోతు రమేష్ నాయుడు, అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా ఉపాధ్యక్షులు అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడి బాలాజీ, శివా రాయల్, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, జీపాలెం తేజోవతి, దీపక్ యాదవ్, హరి, చాగానం శైలజ, కండ్రిగ ఉమా, ఉమా సింగ్, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, వేదం కృష్ణయ్య, చిలకా రంగయ్య, సొట్ట సుకుమార్, బగ్గిర్తి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, కుప్ప ప్రసాద్, లోకేష్ యాదవ్, జీవి అమర్నాథ్, ధర్మయ్య, కోనేటి అయ్యప్ప, భరత్ నాయుడు, మంచినీళ్ళ గుంట రాజా, ఇమ్మిడిశెట్టి మోహన్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, గదిపాకుల యతీష్, మద్దు వాసు యాదవ్, కన్నా వెంకటేశ్వర్లు, అముదల మునిరాజ, కటికం చెందు, లింగబతిన గోపాల్, దక్కిలి శివ, బొక్కసం యుగంధర్, రాజా రాయల్, కుర్రకాలవ వేణు, నరేష్, కనపర్తి రవి తేజ, చొక్కాని రవిచంద్ర, గోవర్ధన్, హరి, చోటు, జనం కోసం వేణు, డిల్లీ, రాజనాల, బిందు కుమార్, గిరిధర్ సాయి, ధనుష్ , చైతన్య, సిద్ధూ, ప్రదీప్, తులసి, పవన్, నాని, గాలి రమేష్ నాయుడు, అబ్దుల్లా, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విఆర్ పురం

## టిడిపి సమావేశానికి హాజరు కానున్న ఎమ్మెల్యే శిరీషదేవి

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి నేడు మంగళవారం ఉదయం11 గంటలకు వర రామ చంద్రపురం మండలం రేఖపల్లి గ్రామంలో నిర్వహించే తెలుగుదేశం పార్టీ సమావేశంనకు బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జ్, గ్రామ కమిటీలు, మండల కమిటీలు, అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశంలో పాల్గొం టారనీ, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ సవరం ఒక ప్రకటనలో తెలిపారు. కావున టీడీపీ పార్టీ మండల నామినేటెడ్ పదవులు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు తప్పక హాజరు కావలని కోరారు. అలాగే పాత్రికేయ మిత్రులు కూడా అందరూ నిర్వహించు ప్రెస్ మీట్ కు హాజరు కావాలని ఆయన కోరారు.




# బీజేపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న, రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు

### గోవర్ధనపురంలో బీజేపీ జెండా ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ ఆవిష్కరించారు.

ప్రజా భూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కేవలం ఒక రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదు గ్రామీణ స్థాయిలో మార్పు, అభివృద్ధి, మరియు ప్రజల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది.తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం గోవర్ధన పురం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరగడం ద్వారా పార్టీ శక్తి, క్రమశిక్షణ, మరియు భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన సంకేతం ఇచ్చింది.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు విజయం పట్ల సంబరాలు జరుపుకోవడం, స్వీట్లు పంపిణీ చేయడం ద్వారా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. "మన ఊరు – మన జెండా" కార్యక్రమం ద్వారా కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని పార్టీ సంకల్పం స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం నినాదం కాదు, గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేసే



ఉద్యమంగా మారుతోంది.మండల అధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్ (దిలీప్ రాయల్) ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా నిర్వహించబడింది. ముఖ్య అతిథులను డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ఘనంగా సత్కరించారు. దీని ద్వారా స్థానిక నాయకత్వం యొక్క ఆతిథ్యభావం, సమన్వయం ప్రతిఫలించింది. మన ఊరు – మనజెండా కు రాష్ట్ర అధ్యక్షులను గజమాలతో సత్కరించిన ఓ బి సి మోర్చా కార్యదర్శి మురళి మన ఊరు మన జెండా కార్యక్రమానికి సంహరించిన ఓబీసీ మోర్చా కార్యదర్శి తీమురళి ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు మునిసుబ్రహ్మణ్యం, బీసీ నాయకుడు జల్లి మధుసూదన్ లు అభినందించారు. అలాగే స్థానిక టీడీపీ మండల అధ్యక్షుడు పి. యుగంధర్ రెడ్డి పాల్గొనడం రాజకీయ వైవిధ్యాన్ని, సమన్వయాన్ని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ చేసిన ప్రసంగం కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచింది. ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ భారతమే దేశ అభివృద్ధికి పునాది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామాలకు చేరినప్పుడే నిజమైన మార్పు కనిపిస్తుంది. ప్రతి కార్యకర్త ఒక సేవకుడిగా పనిచేసి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి" అని పిలుపునిచ్చారు. ఆయన మాటల్లో బాధ్యత, దృక్పథం, మరియు సేవా భావం స్పష్టంగా కనిపించింది.మొత్తానికి, ఈ కార్యక్రమం బీజేపీకి గ్రామీణ స్థాయిలో బలం చేకూర్చడమే కాకుండా, ప్రజల్లో అభివృద్ధి పట్ల నమ్మకాన్ని పెంచే దిశగా ముందడుగు వేసింది. రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా, గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తేనే ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది అనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా తెలియజేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసిమాజీ మోర్చా కార్యదర్శిటి సిద్దులయ్య,భాస్కర్ రెడ్డి, శుభరత్నమ్మ, మాజీ మండల అధ్యక్షులుపురుషోత్తం, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎం జె కుమార్,మండల ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ , బి ప్రసాద్, బుగ్గల ఏసు, మండల ఉపాధ్యక్షులు బుగ్గల సుబ్రమణ్యం, బిగువు నాగేశ్వరావు, మాజీ ఎస్సీ మోర్చా కార్యదర్శి వై అన్వేష్, అంకయ్య, గోపి, పురుషోత్తం, జిల్లా కౌన్సిల్ మెంబర్ మునిశేఖర్, ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఆనంద నాయుడు బుచ్చినాయుడు కండ్రిక మండల అధ్యక్షులు దాసరి గురుస్వామి, కేవీపీ పురం మండల అధ్యక్షులు బాబు,బీజేపీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి

## నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలి

–జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, జిల్లా సర్వే సహాయ సంచాలకులు అన్సారీలు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు నుండి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని, సమస్యలు పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులకు శాఖా పరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి.నాంచారయ్య, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## తేనెలొలికే పదాలతో అలమేల్మంగను అలరించిన అన్నమయ్య నాగపద్మిని.

ప్రజాభూమి ప్రతినిధి–తిరుపతి



శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వర్ణనా వైచిత్రి నిరుపమానమని, ఆయన సంకీర్తనల్లో శృంగార నాయికల భావాలను మధురభక్తితో అద్భుతంగా ఆవిష్కరించారని హైదరాబాద్‌కు చెందిన నాగపద్మిని తెలిపారు. అన్నమయ్య 618వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సోమవారం రెండవ రోజు సాహితీ సదస్సు ఘనంగా జరిగింది.సదస్సుకు అధ్యక్షత వహించిన ఆమె "అన్నమయ్య తీర్చిన అలమేల్మంగా" అనే అంశంపై ఉపన్యసిస్తూ, అన్నమయ్య శృంగార సంకీర్తనల భావ వైశాల్యం అపారమని పేర్కొన్నారు. ఆయన కీర్తనల్లో మధురభక్తి, సాహిత్య సౌందర్యం సమన్వయంగా ప్రతిఫలిస్తుందని వివరించారు."పలుకు తేనెల తల్లి...", "ఏమని పొగడుదమే...", "అలరులు కురియగా..." వంటి సంకీర్తనల్లో అలమేల్మంగా అమ్మవారిని మాధుర్యభరితంగా వర్ణించిన తీరు విశిష్టమని తెలిపారు.డా. ఆముదాల మురళి "అన్నమయ్య అద్వైత తత్వం"పై మాట్లాడుతూ, శరణాగతి, లోకనీతి, వేదసారాన్ని సమన్వయపరిచి అన్నమయ్య సాహిత్యం నిర్మించారని చెప్పారు. భక్తి సాహిత్యంలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.డా. షేక్ షావలి "అన్నమయ్య, సూరదాసుల సంకీర్తనల్లో నవవిధ భక్తి" అంశంపై మాట్లాడుతూ, భగవత్ సంకీర్తన ద్వారా మోక్షం సిద్ధిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా. మేడసాని మోహన్, సంచాలకులు లత, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం గాత్ర సంగీతం, నృత్య కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మహతి కళాక్షేత్రంలో కూడా సాయంత్రం 6 గం.లకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సుశీల బృందం భక్తి సంగీత కార్యక్రమం, రాత్రి 7 గం.లకు శ్రీ పద్మ కళాక్షేత్ర డ్యాన్స్ అకాడమీ వారి నృత్య కార్యక్రమం జరుగనుంది.

## బిజెపి విజయంతో సంబరాలు జరుపుకున్న ఆ పార్టీ శ్రేణులు



ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు

మూడు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ చరిత్ర సృష్టించడం ఒక శుభపరిణామం బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు.సోమవారం వచ్చిన 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో ఒరిస్సా, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ లలో బీజేపీ విజయ దుందుభి మోగించి సరికొత్త చరిత్రని సృష్టించిందన్నారు, ఈ సందర్భన్ని పురస్కరించుకుని ముందుగా టపాసులు కాల్చి కేక్ కట్ చేసి బీజేపీ కార్యకర్తలకు, కూటమి నాయకులకు మిఠాయిలు పంచారు, ఈ సందర్భంగా వేలేరుపాడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఓలేటి నాగ దుర్గ అనిల్ (బాలకృష్ణ ) మాట్లాడుతూ, రెండు రాష్ట్రాలలో విజయం సాధించడం తో పాటు కేంద్రపాలిత ప్రాంతంలో కూడా బీజేపీ జశీడా పాతిందని, మోదీ, అమిత్ షా నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాదించిందని, దానిని చూసే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు, మరీ ముఖ్యంగా బెంగాల్ లో సామాన్య ప్రజల మీద టీ ఎమ్ సి రౌడీల గుండాగిరి, బశీగ్లాదేశ్ నుండి వలస వచ్చిన వారు బెంగాల్ ప్రజల ప్రాణ, మానాలను దోచుకుంటుంటే కాపాడాల్సిన దీదీ సర్కార్ అరికట్టాల్సింది పోయి వారికే వత్తాసు పలికి స్థితికి దిగజారీ పోయారన్నారు, విటన్నింటి మీద విసిగి పోయిన బెంగాల్ ప్రజలు బీజేపీ పార్టీ కి 200 సీట్లకు పైగా గెలిపించి, పశ్చిమ బెంగాల్ కు పట్టిన ధీ ధీ అనే దరిద్రాన్ని పారతోలారన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, టీడీపి నాయకులు చాపర్ల, శ్రీనివాస్, ఎండీ, సలీం,కృష్ణారెడ్డి, జనసేన నాయకులు బద్దుల, శివరామ్ ప్రసాద్, చంటి, భాను, సవలం వంశీ, బీజేపీ నాయకులు సుబ్రమణ్యం, జ్యోతి, రత్నాజీ, విమలరాణి, వెంకటేశ్వర్లు, లక్ష్మి రాణి,లక్ష్మి, పావని, రాము, నాగేంద్ర, రాముతదితరులు పాల్గొన్నారు.

## ఎ.కొండూరు ప్రత్యేక గ్రీవెన్స్‌కు 192 అర్జీలు

- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ
- నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు



ప్రజాభూమిప్రతినిధి-విజయవాడ

ఎ.కొండూరులో సోమవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. జిల్లాస్థాయి అధికారులతో కలిసి పాల్గొని స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ప్రత్యేక గ్రీవెన్స్‌లో మొత్తం 192 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 110 అర్జీలు ఉన్నాయి. అదేవిధంగా ఎంపీడీవోకు 34, డీఆర్‌డీఏకు 18, స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డుకు 8, డీఎస్‌వోకు 7, పౌర సరఫరాల డీఎంకు 5 అర్జీలు అందాయి. పోలీసు, డీసీహెచ్ఎస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలకు రెండు చొప్పున అర్జీలు రాగా, డ్వామా, వ్యవసాయ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలకు అనుగుణంగా ఎ.కొండూరులో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా ప్రజలకు సేవలను మరింత చేరువ చేసేందుకు వీలవుతుందన్నారు. అధికారులు నిర్దేశిత గడువులోగా అర్జీలను పరిష్కరించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జేసీ ఇలక్కియ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజన్ విశాఖపట్నం

- రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే మంచి తరుణం
- పరిశ్రమల ఏర్పాటుచేసి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి
- ప్రవాసాంధ్రులకు విశాఖ ఎంపీ శ్రీభరత్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం

మిల్పిటాస్ (కాలిఫోర్నియా): శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్న విశాఖ రీజియన్ లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విశాఖ ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్ ప్రవాసాంధ్రులకు పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనకు వెళ్లిన శ్రీభరత్ కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ లో ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం ఆధ్వర్యాన నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ కు గ్రోత్ ఇంజన్ విశాఖపట్నం, సీఎం చంద్రబాబు సారథ్యంలో ట్రిలియన్ డాలర్ ఎకానమీ దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్



విధానాలతో పాటు ప్రస్తుతం ఏపీలో పరిశ్రమదారులకు దేశంలోనే అత్యుత్తమ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. మంత్రి లోకేష్ చొరవతో టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రధాన సంస్థలు తమ కార్యకలాపాలు ప్రారంభించాయి, గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రధాన సంస్థలు ఇప్పటికే పనులు ప్రారంభించాయి, జులై మొదటివారంలో భోగాపురం ఎయిర్పోర్టు ప్రారంభం కాబోతోంది, ప్రవాసాంధ్ర పెట్టుబడిదారులకు ఇదే మంచి తరుణమని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25శాతానికి పైగా ఏపీకి వస్తున్నాయని చెప్పారు. పరిశ్రమలకు అన్నివిధాలా అనుకూలతలు కలిగిన విశాఖలో పెట్టుబడులు పెట్టి, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం వహించాల్సిందిగా ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు. ప్రవాసాంధ్రులకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఏ ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు వెంకట్ కోగంటి, శ్రీకాంత్ దొడ్డపనేని, భక్త భల్లా, సుధీర్ ఉన్నం, హరి సన్నిధి, విజయ్ ఆసూరి, శశి దొప్పలపూడి తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఫలితాలు - మార్పునకు నాంది..!

**తమిళనాడులో టీవీకే గెలుపు కూటమికి రెడ్ సిగ్నల్**

**విజేతలకు బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ అభినందనలు**

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

దేశంలోని నాలుగు రాష్ట్రాల, పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల ఫలితాలు రాజకీయ మార్పునకు నాంది అని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. ప్రజలు విజ్ఞతతో ఓటేస్తారని, అధికారంలో ఉన్న పార్టీలు సక్రమంగా పని చేయకపోతే ప్రజలు తిరస్కరిస్తారనడానికి బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఫలితాలే నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు."తమిళనాడులో విజయ్ పార్టీ గెలవడం ఆంధ్రప్రదేశ్ లో కూడా మూడో ప్రత్యామ్నాయం దిశగా బీసీవై అడుగులకు స్ఫూర్తినిచ్చింది. దశాబ్దాల తరబడి రెండు పార్టీలే అధికారాన్ని పంచుకుంటాం.. దోచుకుంటాం.. దొంగచాటు రాజకీయాలు చేస్తామంటే ప్రజలు హర్షించరు..

## వాస్తవికతను ప్రతిబింబించేలా ప్రగతి నివేదికలు

- జిల్లా, నియోజకవర్గాలకు సంబంధించి రూపొందించండి
- స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికత లక్ష్యాల పురోగతినీ పొందుపరచాలి
- గౌరవ సీఎం పర్యటన సన్నద్ధతా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

ఈ నెల 9వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎ.కొండూరు మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాతో పాటు నియోజకవర్గ ప్రగతి నివేదికలను పూర్తిస్థాయిలో వాస్తవికతను ప్రతిబింబించేలా రూపొందించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లో ప్లానింగ్, రెవెన్యూ, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సన్నద్ధతా సమావేశం నిర్వహించారు. స్పష్టమైన ప్రణాళిక ప్రకారం చేయాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక పత్రానికి అనుగుణంగా జిల్లాలో లక్ష్యాల సాధనకు తీసుకున్న చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రగతి అంచనాలతో సమగ్ర నివేదికలను రూపొందించాలని సూచించారు. 15 శాతం వార్షిక అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న చర్యలు, సత్ఫలితాల గణాంకాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలతో పాటు పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి, జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ), తలసరి ఆదాయం (పీసీఐ) వృద్ధి గణాంకాలతో ఇన్ఫో గ్రాఫిక్స్‌ను రూపొందించాలని సూచించారు. అదేవిధంగా తిరువూరు నియోజకవర్గానికి సంబంధించి నియోజకవర్గ దార్శనిక ప్రణాళికల లక్ష్యాలు, ప్రగతితో పాటు నియోజకవర్గ అభివృద్ధికి చోదక శక్తులైన జీరో బడ్జెట్ ఆర్గానిక్ ఫార్మింగ్ వంటివాటిపైనా దృష్టిసారించాలని సూచించారు. ఎ.కొండూరుకు కృష్ణా జలాల సరఫరా ప్రాజెక్టుతో పాటు



జల్ జీవన్ మిషన్ కార్యక్రమం అమలుతీరును వివరించేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రీసర్వేతోపాటు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రయోజనాలను వివరించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గౌరవ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.సమావేశంలో స్టాటిస్టికల్ అధికారి డీవీఎస్ఆర్ ప్రసాద్, డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి ఆనంద్, ఆర్‌డబ్ల్యూఎస్, సర్వే, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీపీ, మాజీ మంత్రి అమర్నాథ్ అనుచరుల భూదందాపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

- డీ-పట్టా భూమిపై వైసీపీ నేతల కన్ను.. న్యాయం చేయాలంటూ వినతి
- వైసీపీ నాయకుడు నాగేశ్వరరావు భూదాహం.. అక్రమంగా చొరబడి వారసత్వ భూమి ఆక్రమణ
- హై-టెన్షన్ వైర్ల కింద ప్లాటు ఇచ్చి వంచన.. అడిగితే చంపుతామని బెదిరింపులు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
- ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం నీలకంఠపురం గ్రామానికి చెందిన రామకృష్ణంరాజు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. 1983 నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా కొనసాగుతున్నాను. ఈ రాజకీయ కక్షతో, గత ప్రభుత్వ రీ-సర్వే సమయంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, కనీస రికార్డులు లేకుండా తనకు చెందిన 15.80 సెంట్ల భూమిని అనకాపల్లి ఎంపీపీ గొర్రెల సూరిబాబు, మాజీ మంత్రి అమర్నాథ్ అనుచరులు ఆక్రమించుకున్నారు. ఎంపీపీ గొర్రెల సూరిబాబు తన బంధువైన సర్వేయర్ మోహన్ రావును, సచివాలయ సర్వేయర్లను, వి.ఆర్.ఓ ను భయపెట్టి, అధికార బలంతో రికార్డులను తారుమారు చేయించి, ఆ భూమిని తమ పేర్లపై నమోదు చేయించుకున్నారు. భూమిని లాక్కోవడమే కాకుండా, తన కుమార్తె వికలాంగురాలు అని కూడా చూడకుండా, ఆమెకు వచ్చే ప్రభుత్వ పింఛన్‌ను కూడా నిలిపివేయించి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ లకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.విజయనగరం జిల్లా గుర్ల మండలం కెల్లి గ్రామానికి చెందిన రాజారావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..సర్వే నంబర్ 140.3లో ప్రభుత్వం 1.24 ఎకరాల (డి-పట్టా) భూమిని తనకు కేటాయించింది. ఈ భూమిని సాగు చేసుకుంటున్న తరుణంలో అదే గ్రామానికి చెందిన రామకృష్ణ, బంగారి అనే వ్యక్తులు అక్రమంగా ఆ భూమిలోకి చొరబడి ఆక్రమించుకున్నారు. సదరు వ్యక్తులు స్థానిక వైకాపా నేత శ్రీను, రేకపేట సర్పంచ్ మద్దతుతో తన పట్టా భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారు. పట్టా కలిగిన భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకుని తమను వ్యవసాయం చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారు. తన భూమి గురించి నిలదీసినందుకు సదరు వ్యక్తులు తనను కులం పేరుతో దూషిస్తూ అసభ్య పదజాలంతో అవమానిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.తిరుపతి జిల్లా వాకాడు మండలం రాజ్యలక్ష్మీపురం గ్రామానికి చెందిన రామయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ తండ్రి దివంగత పాతయ్య గారికి సర్వే నంబర్లు 1442-2, 838-1, 834-3 లో ప్లాట్ నంబర్ 11 (27 అంకణములు) లో ఇల్లు, స్థలం ఉంది. తన తండ్రి జీవించి ఉన్న కాలంలోనే అక్కడ ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారం. ఆయన 28-12-2014న మరణించిన తర్వాత ఆ స్థలం తమ ఆధీనంలో ఉంది. అయితే గత కొంతకాలంగా స్థానిక వైసీపీ నాయకుడు యర్రమత్తి నాగేశ్వరరావు, అతని కుమారులు కలిసి ఆ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. తమ స్థలాన్ని శుభ్రం చేసుకుంటున్న సమయంలో నాగేశ్వరరావు తన అనుచరులతో వచ్చి గొడవ చేసి, దౌర్జన్యంగా ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. పెద్దల మాట ప్రకారం కొద్దిరోజులు స్థలాన్ని వదిలేసిన నాగేశ్వరరావు, ఆ తర్వాత తన రాజకీయ బలాన్ని ఉపయోగించి మళ్ళీ ఆ స్థలాన్ని కబ్జా చేశారు. తమ స్థలం గురించి అడిగితే బెదిరింపులకు పాల్పడుతూ, మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.మార్కాపురం జిల్లా గిద్దలూరుకు చెందిన లక్ష్మీదేవి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాను ఒక మాజీ సైనికోద్యోగి భార్యను.15-05-2024న కోమరోలు మండలం, శింగరపల్లె గ్రామానికి చెందిన వర్రా భారతి ప్రస్తుతం గుంటూరు నివాసి అనే ఆవిడతో ఒక భూ ఒప్పందం చేసుకున్నాను. గుంటూరు జిల్లా తాడికొండ పరిధిలోని సర్వే నెం. 59-1 లో ఉన్న రెండు ప్లాట్లు (330 చ.గజాలు, 370 చ.గజాలు) గజం రూ. 12,900/- చొప్పున మొత్తం రూ. 90,30,000/- లకు తనకు అమ్మేందుకు భారతి గారు అంగీకరించారు. దీనికి ప్రతిగా గిద్దలూరులోని సర్వే నెం. 641, 642 లో ఉన్న తన 10 సెంట్ల స్థలాన్ని (విలువ రూ. 85,00,000/-) అదనంగా రూ. 5,30,000/- నగదును ఆమెకు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం, నేను నా 10 సెంట్లలోని 5 సెంట్ల ప్లాటును ఆమె పేరున రిజిస్ట్రేషన్ చేశాను. ఆమె కూడా నాకు గుంటూరులో 330 చ.గజాల ప్లాటును రిజిస్ట్రేషన్ చేశారు. అయితే వర్రా భారతి తనకు రిజిస్ట్రేషన్ చేసిన



330 చ.గజాల ప్లాటు హై-వోల్టేజ్ కరెంట్ లైన్ కింద ఉంది. అక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలుపడదు. ఈ విషయం దాచిపెట్టి తనను మోసం చేశారు. ఇది కాకుండా, తన నుండి అదనంగా మరో రూ. 7,50,000/- కూడా తీసుకున్నారు. రెండవ ప్లాటు విషయంలో తనకు జరిగిన అన్యాయం గురించి అడగగా, ఆమె భర్త వర్రా రమణయ్య నన్ను అసభ్య పదజాలంతో దూషించి, "ఏం చేసుకుంటావో చేసుకో" అని ప్రాణహాని తలపెట్టేలా బెదిరిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.తిరుపతి జిల్లా వాకాడు మండలం రాజ్యలక్ష్మీపురం గ్రామానికి చెందిన రమణయ్య, శోభన్ బాబు,పొలమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సుమారు 130 దళిత కుటుంబాలు గత 30 ఏళ్లుగా (1993 నుండి) నివసిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం తమ గ్రామ విస్తీర్ణంలోని సర్వే నంబర్ 1 లో ఉన్న 10.15 ఎకరాల భూమిని తమ నివాసాల కోసం కేటాయించడం జరిగింది. అప్పటి నుండి ఈ భూమిని తామంతా పంచుకుని, ఇళ్లు నిర్మించుకుని ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నాము. తమకు, అసలు పట్టాదారులకు కూడా తెలియకుండా.. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి వాకాటి మురళీ రెడ్డి, వాకాటి లక్ష్మమ్మ అనే వ్యక్తులు అక్రమంగా ఈ భూమికి దొంగ పాస్ పుస్తకాలు సృష్టించుకున్నారు. 23.06.2018న ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు/పాస్ పుస్తకాల ప్రక్రియ జరిగింది. ఈ అక్రమ పట్టాల గురించి తాము గతంలో జిల్లా కలెక్టర్ గారికి, సబ్ కలెక్టర్ గారికి, స్థానిక తహసీల్దార్ గారికి అర్జీలు ఇచ్చాము. కానీ దురదృష్టవశాత్తూ ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడా తమ భూమి వద్దకు వచ్చి విచారణ చేయలేదు. తమకు న్యాయం చేయలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కర్నూలుకు చెందిన ఫాతిమా బి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమతో పాటు మరికొంత మందికి సర్వే నంబర్లు 174, 175, 176 లో ప్లాట్ నంబర్లు 573 నుండి 579 వరకు కేటాయించబడ్డాయి. బజారన్న, దాసు, సుంకన్న వారి అనుచరులు తమ ప్లాట్లను అక్రమంగా ఆక్రమించి, అక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారు. స్థానిక జోహారపురం వీఆర్వో ఖజాన్న కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారు. ఈయనపై ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కర్నూలు అర్బన్ సర్వేయర్ జయరాం గారు కావాలనే వీఆర్వోతో కుమ్మక్కై, ప్లాట్ల సర్వే చేయడంలో జాప్యం చేస్తూ తమను తిప్పుకుంటున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దగదర్తి మండలం మనుబోలుపాడు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 217, 260లలో 2 ఎకరాల భూమి, సర్వే నంబర్ 200లో 6.32 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి విషయంలో అదే గ్రామానికి చెందిన రామామల అనే వ్యక్తి తనను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తన భూమిని సర్వే చేయించమని ఎన్నిసార్లు కోరినా, మండల సర్వేయర్, వి.ఆర్.ఓ లు నిందితుడికి కుమ్మక్కై సర్వే చేయడానికి నిరాకరిస్తున్నారు. భూమిని సర్వే చేయిస్తే చంపేస్తామని తనను బెదిరిస్తున్నారు. భౌతిక దాడులకు కూడా వెనకాడటం లేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం వడలి గ్రామానికి చెందిన లీలాలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..మునమర్రు గ్రామంలో సర్వే నెం: 30-1దీలో గల 1.00 ఎకరం జిరాయితీ పల్లం. ఈ భూమిని తన తండ్రి, నాయనమ్మ కలిసి 2007లో సెటిల్మెంట్ దస్తావేజు (నం: 193/2007) ద్వారా తనకు ఇచ్చారు. రెవెన్యూ రికార్డుల్లో ఖాతా నెం: 709 ద్వారా తన పేరున పట్టా కూడా ఉంది. తన భర్త రోడ్డు ప్రమాదంలో మరణించగా, తన ఇద్దరు పిల్లల చదువుల కోసం ఈ భూమిపై లోన్ తీసుకోవాలని ప్రయత్నించారు. అయితే, రిజిస్ట్రేషన్ శాఖలో ఈ భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు తేలింది. పెనుగొండ రామాలయం స్వామి వారి దేవస్థానం భూమిగా దీనిని పొరపాటున నమోదు చేశారు. అసలు దేవస్థానం భూమి సర్వే నెం: 30/1జ లో ఉండగా, అధికారుల రికార్డుల లోపం వల్ల తన భూమి (30-1దీ) నిషేధిత జాబితాలోకి వెళ్ళింది. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం ఎమ్మజిగూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లలో 157/3ఈ,157/50,157/51-1 మొత్తం 14 ఎకరాల భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన తమ్మిశెట్టి అంకారావు, తమ్మిశెట్టి గోపిరాజు అనే వ్యక్తులు తన భూమికి సంబంధించి ఫోర్జరీ పత్రాలతో దొంగ పాస్ పుస్తకాలు సృష్టించారు. ఈ దొంగ పాస్ పుస్తకాలను ఉపయోగించి నిందితులు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులను సైతం బురిడీ కొట్టించారు. బెల్లంకొండ మండలంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ నుంచి కొంత మొత్తం..గుంటూరు సమీపంలోని గోరంట్ల గ్రామంలో ఉన్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ శాఖ నుంచి మరికొంత మొత్తం..మొత్తం కలిపి సుమారు 65 లక్షల రూపాయలు లోన్ పొందారు. ప్రస్తుతం ఆ భూమిలో తానే స్వయంగా పత్తి, మిర్చి, ఆముదం పంటలు సాగు చేస్తున్నాను. క్షేత్రస్థాయిలో భూమి తన సాగులో ఉన్నప్పటికీ, కాగితాల్లో దొంగ పుస్తకాలు సృష్టించి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఏలూరి కవిత గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను సామాన్య మహిళను. ముగ్గురు ఆడపిల్లల తల్లిని. తన భర్త వేధింపుల వల్ల పుట్టింటికి వచ్చి, కుటుంబాన్ని పోషించుకోవడానికి ఒక బట్టల షాపులో పని చేస్తున్న సమయంలో అప్పటి కావలి వన్ టౌన్ ఎస్.ఐ. వెంకట్రావు గారితో తనకు పరిచయం ఏర్పడింది. భార్యతో గొడవలు ఉన్నాయని మాయమాటలు చెప్పి, పిల్లలకు తండ్రిగా ఉంటానని నమ్మించి 8 ఏళ్ల పాటు తనతో కలిసి సంసారం చేశారు. మే 10, 2025న కారులో తుమ్మలపెంట సముద్రం వద్దకు తీసుకెళ్లి, మరో నలుగురితో కలిసి తనని వివస్త్రను చేసి ఫోటోలు తీశారు. స్వయంగా ఎస్.ఐ. తనను కొట్టి, హింసించి, చంపుతానని బెదిరించారు. కేసు నమోదైన తర్వాత (11-05-2025), ఉద్యోగం పోతుందని ప్రాధేయపడి, అత్తమామలతో కలిసి తనని నమ్మించి కోర్టులో రాజీ పడేలా చేశారు. తనతో మళ్ళీ కలిసి ఉంటానని అబద్ధపు హామీ ఇచ్చారు. కోర్టులో కేసు కొట్టివేసిన వెంటనే ఎస్.ఐ. అసలు స్వరూపం బయటపెట్టారు. ఆయనను కలవడానికి వెళ్తే దాడి చేయడమే కాకుండా, పక్కా పథకం ప్రకారం తనపైనే తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించి ప్రాణహాని తలపెడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామానికి చెందిన నాగరాజు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ తాతల కాలం నుండి తమకు వారసత్వంగా సంక్రమించిన 94.00 ఎకరాల భూమి ఉంది. సర్వే నంబర్లు 30.9, 10, 11, 12, 13, 14, 15, 16, 25, 26, 27, 28, 29, 30, 31, 35, 44, 45, 115, 127, 150, 222, 223, 232, 366, 333, 367, 288, 287, 369, 370, 868, 888, 886లో భూమి కలదు. తమ గ్రామానికి చెందిన వెంకటేసు, కిరణ్, నరసింహమూర్తి, శేఖర్, కుళ్ళాయప్ప, సత్యం, సల్లప్ప, నాగరాజు, గోపాలు, నరసింహులు, రాజ, సూరి, పోతులయ్య, చిన్న నరసింహులు, తలారి అక్కమ్మ అనే వ్యక్తులు.. పెద్దమొగలాయిపల్లి, న్యామద్దల, చిన్న మొగలాయిపల్లి ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తుల అండదండలతో దౌర్జన్యంగా తన భూమిని ఆక్రమించుకున్నారు. భూమి నుండి తనను గెంటివేశారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.అనంతపురం జిల్లా రాప్తాడు మండలం గాండ్లపల్లి గ్రామానికి చెందిన పోమేలయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 169-9 లో తమకు 2.85 ఎకరాల వారసత్వ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి మొత్తం 5 మంది వారసులం (హక్కుదారులు) ఉన్నాము. తమ నాయనమ్మ గారి బాగోగులు, ఆమె జీవితాంతం తమ నాన్నగారే చూసుకున్నారు. న్యాయంగా తమ నాన్నగారి భాగానికి 0.50 ఎకరాల (50 సెంట్లు) భూమి రావాల్సి ఉంది. గత 15 ఏళ్లుగా తాము ఈ భూమి విషయంలో ఇబ్బందులు పడుతున్నాము. ఈ క్రమంలో తమ పెదనాన్న అయిన పెద్దన్న గారు, మిగిలిన వారసులెవరికీ తెలియకుండా, తమ సంతకాలు ఫోర్జరీ చేసి ఆ భూమిని తన భార్య పెద్దక్క పేరు మీద ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నారు. ఇప్పటి వరకు ఈ భూమికి సంబంధించి ఎటువంటి సబ్‌డివిజన్ జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.